MN 1 VJA_06-10Pg1fB.qxd 10/5/2025 11:20 PM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-10-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 245 పేజీలు: 12 వెల: 6.50

## శ్రద్ధాంజలి



## కీ.శే. శ్రీమతి పురిటిపాటి విజయలక్ష్మి

(1951 – 05/10/2025)

ప్రేమకు ప్రతిరూపంగా.. ధైర్యానికి నిలువుటద్దంగా..
మా వెన్ను తట్టి నడిపించిన మీరు భౌతికంగా దూరమైనా..
మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచే వుంటారు.

భర్త
**పి. వీరా రెడ్డి**

సోదరుడు
**పి.పి. రెడ్డి - పి. రమ**

కుమారులు
**పి.వి. కృష్ణా రెడ్డి – పి. సుధారాణి**
**పి.వి. సుబ్బా రెడ్డి – పి. సుమలత**

కుమార్తె
**పి. ప్రసన్న కుమారి – పి. నాగి రెడ్డి**

### పెద్దకర్మ

2025 అక్టోబరు 15వ తేదీ
బుధవారం

**స్థలం:**
**హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్.**

**meil family**

06-10pg2exHMNWJQE 2_06-10pg2exHMNWJQE.qxd 10/6/2025 12:40 AM Page 1






ఆదివారం కోక్రాఝర్‌లో బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ సభ్యుల ప్రమాణం దృశ్యం

# నిందితులపై కొరడా

>> చేస్తున్న 14 మందిని గుర్తించి 10 మందిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. అలాగే, ఫేక్ లేబుల్స్, వివిధ బ్రాండ్ల నకిలీ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎ1గా అద్దేపల్లి జనార్ధన్ రావు అనే వ్యక్తిని గుర్తించామని అతనికి విజయవాడలో ఒక బార్ లైసెన్సు ఉందని ముఖ్యమంత్రికి తెలిపారు. నకిలీ మద్యం దందాకు ములకలచెరువుకు వచ్చాడని తెలిపారు. ఇక్కడ తయారైన మద్యాన్ని పెద్దతిప్పసముద్రంలోని ఆంధ్రా వైన్స్, ములకలచెరువులోని రాక్ స్టార్ వైన్స్‌లో విక్రయించినట్టు తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారీలో ఇతనే ప్రధాన నిందితుడని, తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, ఒడిశాకు చెందిన వారిని కూడా నియమించుకున్నాడని తెలిపారు. నకిలీ మద్యం సరఫరాకు ఓ డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్టు వివరించారు.

అద్దేపల్లి జనార్ధన్ రావు సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేస్తున్న అంశాన్ని మిగతా నిందితులు అంగీకరించారని సిఎంకు తెలియజేశారు. నకిలీ మద్యాన్ని విక్రయిం చిన రాక్ స్టార్ లైసెన్స్ టి రాజేష్ అనే వ్యక్తి పేరిట ఉందని, రాజేష్‌కు సంబంధించిన వాహనంలోనే నకిలీ మద్యం రవాణా చేస్తుంటే తాము పట్టుకున్నట్టు తెలిపారు. రెండు వైన్ షాపులపైన సోదాలు నిర్వహించి, సీజ్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు జనార్ధన్ రావు ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు సిఎంకు తెలిపారు. స్థానిక నాయకుడు జయచంద్రారెడ్డి పాత్రపై కూడా సమగ్ర విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక ప్రణాళికతో అద్దేపల్లి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఈ లిక్కర్ తయారీ కేంద్రానికి కొందరు స్థానికుల సహకారం కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఏ1 జనార్ధన్ రావు, ఏ2 కొట్టారాజు, ఏ5 పి రాజేష్, ఏ12 కె శ్రీనివాసరావులును అరెస్టు చేయాల్సి ఉందని అధికారులు వివరిం చారు. ఆర్థిక లావాదేవీలతో పాటు నకిలీ మద్యాన్ని ఎక్కడెక్కడకు సరఫరా చేశారన్న అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దీనిపై అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా వదలొద్దని సిఎం స్పష్టం చేశారు.

# బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే

>> వచ్చే ఏడాది చివరి నాటికి హైవేను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారిపై వాహనాలు గంటకు 120 కి.మీ. వేగంతో ప్రయాణించవచ్చు. బెంగళూరుచెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే కర్ణాటక పరిధిలో హుస్కోట నుంచి సుందరపాళ్య వరకు 91 కి.మీ. మేర నాలుగు వరుసల రహదారి ఇప్పటికే పూర్తి అయింది. ఈ విభాగంలో వాహన రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సుందరపాళ్య నుంచి తమిళనాడు సరిహద్దు గుడిపాల వరకు పనులు చురుకుగా సాగుతున్నాయి. చిత్తూరు జిల్లా పరిధిలోని బైరెడ్డిపల్లె, చీలాపల్లె, బలిజపల్లె వద్ద లింకు రహదారులు నిర్మాణంలో ఉన్నాయి. ఈ లింకు రోడ్లతో సమీప గ్రామాలు, పట్టణాలు ప్రధాన రహదారితో నేరుగా అనుసంధానం కానున్నాయి. ప్రస్తుతం హైవే నాలుగు వరుసలుగా నిర్మాణం జరుగుతున్నా, రాబోయే సంవత్సరాల్లో ట్రాఫిక్ పెరుగుదల దృష్ట్యా ఎనిమిది వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు మొత్తం దశలవారీగా అభివృద్ధి చెందుతోంది. ఇందులో చిత్తూరు జిల్లాలోని లింకు రహదారులను విస్తరించడమే కాకుండా, ఇంటర్‌చేంజ్‌లు, ఓవర్‌పాసులు, సర్వీస్ రోడ్లు కూడా నిర్మిస్తున్నారు. బెంగళూరు- చెన్నై హైస్పీడ్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే (ఎన్‌హెచ్7) కుప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా 2022లో శంకుస్థాపన చేసారు. నిర్మాణానికి అంచనా వ్యయం: రూ.17,980 కోట్లుగా గుర్తించారు.

# దివ్యక్షేత్రంగా శ్రీశైలం

>> చేయాలని సిఎం సూచించారు. డోర్నాల, సుండిపెంట, ఈగలపెంట తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న జాతీయ రహదారులను దేవాలయానికి కనెక్ట చేసేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంగా పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని సిఎం పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సిఎం ప్రతిపాదించారు.

**రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలం అభివృద్ధి**

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలన్నీ అటవీ, గిరులపైనే ఉన్నాయని వారసత్వంగా వచ్చిన ఈ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా భక్తులకు విస్తృతమైన సౌకర్యాలను కల్పించాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో సరైన పార్కింగ్ సదుపాయాలు కూడా లేవని అన్నారు. భూమి అందుబాటులో లేకపోతే పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేమని.. ఈ నేపథ్యంలో అధికారుల బృందం ఢిల్లీ వెళ్లి అటవీ మంత్రిత్వశాఖకు ఈ అంశాలను వివరించాలని సూచించారు. ఆయా ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను కూడా రాష్ట్రప్రభుత్వం సంరక్షిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పచ్చదనం పెంపు, అటవీ ప్రాంతాల అభివృద్ధిపై ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాన స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీశైలం పులుల అభయారణ్యంలో పులుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సిఎం అటవీశాఖ అధికారులను ఆదేశించారు. శ్రీశైల మహాక్షేత్రం అభివృద్ధికి నూతన ప్రతిపాదనలను దేవస్థానం అధికారులు సిద్ధం చేశారు. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోడీ శ్రీశైలం దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైల మల్లన్న ఆలయానికి దాదాపు రూ.1,657 కోట్ల ఆర్థిక సహాయం చేయాలని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో ప్రధానిని కోరనున్నారు. కాశీ క్షేత్రంలో కాశీ విశ్వనాథ్ కారిడార్, ఉజ్జయిని మహాకాళ్ కారిడార్ తరహాలో శ్రీశైల క్షేత్ర కారిడార్‌ను అభివృద్ధి చేయడానికి సదరు నిధులు వినియోగించాలని దేవాదాయశాఖ, దేవస్థానం అధికారులు యోచిస్తున్నారు. అందుకుగాను రూ.90 కోట్లతో నూతన క్యూకాంప్లెక్స్, రూ.65 కోట్లతో గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు సాలుమండపాల నిర్మాణం, రూ.25 కోట్లతో కైలాస మానస సరోవరం ఏనుగుల చెరువు కట్ట అభివృద్ధి, రూ.25 కోట్లతో కైలాస కళాక్షేత్రం, రూ.13 కోట్లతో నూతన ప్రసాదాల తయారీ పోటు నిర్మాణం, రూ.10 కోట్లతో సామూహిక అభిషేక మండప నిర్మాణం, రూ.5 కోట్లతో దేవస్థానం వర్క్‌షాప్ నుంచి రుద్రపార్కు వరకు బ్రిడ్జి నిర్మాణం, రూ.95 కోట్లతో సిద్ధరామప్ప కొలను అభివృద్ధి పనులు చేయాలని ఇఒ ఎం. శ్రీనివాసరావు ఇప్పటికే దేవాదాయశాఖ అనుమతి కోరారు. శ్రీశైలం దేవస్థానం నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వు పరిధిలోనే ఉండడంతో అభివృద్ధి పనులను చేయాలంటే తరచూ అటవీశాఖ నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. దాంతో శ్రీశైల దేవస్థానం భూమి సమస్యను సైతం ప్రధాని దృష్టికి తీసుకెళ్లేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. అటవీశాఖ ఎటువంటి అభ్యంతరాలను లేవనెత్తకుండా 5,362 ఎకరాల భూమిని దేవస్థానానికి చెందే విధంగా సమస్య పరిష్కరించాలని ఈ సందర్భంగా విన్నవించనున్నారు తెలంగాణ పరిధిలో అమ్రాబాద్ నుంచి బ్రహ్మగిరి(దోమపెంట)వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని తెలంగాణ సర్కారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. అదే విధంగా కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల నుంచి వచ్చేటటువంటి భక్తులు ఆత్మకూరు -దోర్నాల మధ్యనున్న ఇరుకైన రహదారి వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆత్మకూరుదోర్నాల మధ్య నల్లమల అడవులు ఉండడంతో జాతీయ రహదారి నిర్మాణం ఊసే లేకుండా పోయింది. అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉండడంతో ఘాట్ రోడ్డు విస్తరణ పనులు చేయడం సమస్యగా మారింది. తెలంగాణ ప్రాంతం తరహాలో ఇక్కడ కూడా ఎలివేటెట్ కారిడార్‌ను నిర్మిస్తే ప్రయాణాలకు అసౌకర్యాలన్నీ తొలగిపోతాయని ఉమ్మడి కర్నూలు జిల్లా వాసులంతా అభిప్రాయపడుతున్నారు.

# 'కల్తీ' నెయ్యి కేసులో ఇక కీలక వ్యక్తుల విచారణ!

## మళ్లీ రంగంలోకి దిగిన సిబిఐ సిట్

**తిరుపతి,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి పాపానికి పాత్రధారులైన కారకులనుగుర్తించిన సిబిఐ సిట్ అధికారులు తాజాగా కీలక వ్యక్తులైన సూత్రధారులను గుర్తించనుంది. ఇందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో ఆదిశగా మళ్లీ సిట్ బృందం చర్యలకు సిద్ధమవుతోంది. శనివారం తిరుపతికి చేరుకున్న సిట్ అధికారులు టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాజీ పిఎకి మళ్లీ నోటీసులు జారీచేశారు. విచారణ పూర్తిస్థాయిలో ముందుకు కదలనుంది. చాలావరకు ఈ కల్తీ వ్యవహారంలో పెద్దలు బయటకు రానున్నారనేది ఇప్పుడుసంచలనంగా మారింది. గతంలోనే హైకోర్టుఇచ్చిన ఆదేశాలపై సిట్ సుప్రీంకోర్టుకెళ్లడం, ఆదిశగా విచారణ చేసిన ధర్మాసనం న్యాయమూర్తులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కేసులో సమగ్రవిచారణ చేపట్టాలని ఆదేశించడంతో సిట్ అధికారులు మళ్లీ రంగంలోకి దిగారు. ఇప్పటికే అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేశారు. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వు నూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై నివేదికలు ఉన్నాయి. ఈ కేసులోమళ్ళీ దర్యాప్తు పున:ప్రారంభించడంతో క్లైమాక్స్‌లో పెద్దలు తప్పు చేసిన వారికి శిక్ష ఎవరికి పడనుందనేది త్వరలోనే తేలిపోనుంది.



పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాల కారణంగా డార్జిలింగ్ జిల్లాలో ఓ బ్రిడ్జి కూలిపోయిన దృశ్యం

# ఉత్సవ శోభాయాత్ర

>> స్కేటర్స్, పైడితల్లి అమ్మవారి కలశాలు, తప్పెటగుళ్లు, థింసా డాన్స్, పులి వేషాలు, విచిత్ర వేషాలు, ఆగమ పండితుల బృందం, విజయనగరం వైభవం, కేరళ వాయిద్యాలు, కర్ర సాము, అడుగుల బొమ్మలు, కొమ్ము కోయ డాన్స్, బిందెల డాన్స్, గరగల డాన్స్, చెక్క భజన, గంగిరెద్దులు, జముకుల బృందం, కాళీమాత డాన్స్, ఎన్సీసీ కాడేట్స్ మార్చ్, కోలాటం, క్రీడా సంఘాలు మరియు క్రీడాకారులు, అంగన్వాడి సిబ్బంది, ఎన్ఆర్ఇజిఎస్.., ఎస్‌హెచ్‌జి గ్రూప్స్ తదితర బృందాలు ర్యాలీలో అలరించాయి. ఈ సందర్భంగా విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు ఇటువంటి పండుగలు దోహదం చేస్తాయనున్నారు. నేటి తరానికి సంప్రదాయాలు, కళలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. జానపద కళలను, కళాకారులను ఆదుకునేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో అవసరమని అన్నారు. పైడితల్లి అమ్మవారు జిల్లా ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, మార్క్ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగారురాజు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, జెసి ఎస్. సేధు మాధవన్ తదితర ప్రముఖులు, కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**పైడితల్లి అమ్మవారి ఉత్సవాల్లో హోంమంత్రి అనిత దింసా నృత్యం:**

విజయనగరం జిల్లాలో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన దింసా నృత్యంలో హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కళాకారుల పులి వేషాలు, సాంప్రదాయ నృత్యాలు భక్తులను అలరించాయి. తరువాత విజయనగరం కోటలో హోంమంత్రి అనిత, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుని మర్యాద పూర్వకంగా కలసి పైడితల్లి అమ్మవారి జాతర, విజయనగరం ఉత్సవాలపై చర్చించారు. కోట ప్రాంగణంలో విద్యార్థినులు నిర్వహించిన కోలాటంలో హోంమంత్రి, ఎమ్మెల్యే విద్యార్థినీల ఆహ్వానంతో పాల్గొని వారిని ప్రోత్సహించారు.

# రేపు నారావారిపల్లికి సిఎం చంద్రబాబు

## జిల్లా యంత్రాంగం భారీ భద్రతా ఏర్పాట్లు

**తిరుపతి,అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మంగళవారం ఉదయం తిరుపతిజిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం స్వగ్రామమైన నారావారిపల్లికి వస్తున్నారు. ఆయన సోదరుడు దివంగత రామ్మూర్తినాయుడు సంవత్సరీకంలో పాల్గొని పలు కార్యక్రమల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి నారావారిపల్లికి రానుండటంతో జిల్లా యంత్రాంగం భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, సంయుక్త కలెక్టర్ శుభంబన్సల్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, నాగభూషణరావ్, వెంకటరాముడు, డిఎస్పీలు వెంకటనారాయణ (ఎస్‌బి), రవిమనోహరచారి, శ్యామ్‌సుందర్, ప్రసాద్‌రావు,సిఐలుతో కలసి ఆదివారం మధ్యాహ్నం ఏర్పాట్లు పరిశీలించారు. ఒకరోజుసిఎం పర్యటనతో భద్రతను కట్టుదిట్టం చేశారు. పూర్తిగా ఆయన కుటుంబం కార్యక్రమం కావడంతో మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. భద్రత పరంగా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# కామెర్ల కలకలం

>> ఇప్పటికే రక్త పరీక్షలు నిర్వహించి 100 మందికి పైగా విద్యార్థులకు ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. ఇంకా పలువురికి రక్త పరీక్షలు రిపోర్ట్లు రావాల్సి ఉంది. గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేకపోవడం, వాటర్ ప్లాంట్ పని చేయకపోవడంతో కలుషితమైన నీరు త్రాగడం వల్ల పచ్చకామెర్లు సోకినట్లు తెలుస్తోంది. పచ్చకామెర్లతో గత నెల 26న 9వ తరగతి చదువుతున్న కల్పన(14) తన ఇంటి వద్ద మృతి చెందింది. ఈ నెల 1న పదవ తరగతి విద్యార్థిని పువ్వల అంజలి(15) విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, ఆదివాసీ గిరిజన సంఘాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు అలాగే పాఠశాలను పరిశీలించి గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు లోపించాయని, కలుషిత నీరు త్రాగటం వలన విద్యార్థులకు వ్యాధి సోకి మృతి చెందారని అన్నారు. ఆదివాసి సంఘాలు విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆందోళన చేపట్టారు. దీంతో జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. దీంతో విద్యార్థులందరికీ రక్త పరీక్షలు నిర్వహించి వెంటనే వాటి రిపోర్టులను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల్లో ఇప్పటికే 112 మందికి వ్యాధి సోకినట్లు ఇందులో 28 మంది పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. మిగిలిన వారికి జిల్లా ఆసుపత్రి పార్వతీపురం, కురుపాం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం రాష్ట్రస్థాయి వరకు వ్యాపించడంతో గురుకులాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.గౌతమ్ శనివారం రాత్రి పాఠశాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే రక్షిత మంచినీరు అందివ్వాలని ఆమె అధికారులకు ఆదేశించారు. ఇంతమంది విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ఇద్దరు విద్యార్థులు మృతి చెందినా గిరిజన మంత్రిగాని, ఎమ్మెల్యే గాని విద్యార్థులకు పరామర్శించలేదని, కనీసం పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను చూసి చర్యలు తీసుకోలేదని సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు, ఆదివాసి సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి మృతి చెందిన విద్యార్థినిలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ఇద్దరు విద్యార్థినిల మృతి బాధాకరం: పవన్ కల్యాణ్**

కురుపాం గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిల మృతి బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కురుపాం బాలికల గురుకులంలోని విద్యార్థినిలు అనారోగ్యానికి గురైన విషయం తెలిసి బాధపడినట్లు చెప్పారు. అక్కడ నెలకొన్న పరిస్థితిపై జిల్లా అధికారులు, వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. అక్కడి పిల్లలు పచ్చకామెర్ల సంబంధిత లక్షణాలతో అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఇద్దరు విద్యార్థినులు వేర్వేరు రోజుల్లో ఇంటి దగ్గర ఒకరు, మరొకరు ఆసుపత్రిలో మృతి చెందినట్లు పవన్ కల్యాణ్ వివరించారు. మృతి చెందిన విద్యార్థినిలు కుటుంబాలకు పవన్ కల్యాణ్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే.. విశాఖపట్నం కేజీహెచ్‌లో 37 మంది విద్యార్థినులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులకు మెరుగైన చికిత్స అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. అదనపు ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. త్వరలో కురుపాం వెళ్ళి గురుకులంలో పరిస్థితిని పరిశీలిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## వారం - వర్జ్యం

06-10-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.12.24
పూర్వాభాద్ర ఉ.6.16, ఉత్తరాభాద్ర రా.4.01
వర్జ్యం : రా.3.42-6.36
దు.మ.12.20-1.08,
2) మ.2.43-3.31
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక చిక్కుల నుండి తప్పుకోవడానికి గాను ఆర్థిక వనరులను అన్వేషిస్తారు.

**వృషభం:** స్త్రీల వలన చిక్కు సమస్యలు ఏర్పడతాయి. ఫలితాలు మాత్రం వెనువెంటనే రావు.

**మిథునం:** రాజకీయ పరపతి పెరుగుతుంది. కీళ్ళ బాధలు ఇబ్బంది పెడతాయి.

**కర్కాటకం:** శత్రు వర్గంలోని అనైక్యతను గుర్తించి వారితో ముఖాముఖి పోరాడి లాభపడతారు.

**సింహం:** స్పెక్యులేషన్ నామ మాత్ర లాభాలను ఇస్తుంది. ధన లాభం.

**కన్య :** ఎవ్వరిని నమ్మకుండా మీ పనిని మీరే స్వయంగా చేసుకోవడం చెప్పదగిన సూచన.

**తుల :** ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. వస్తు కోనుగోలు.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆభరణాల కొనుగోలు.

**ధనుస్సు:** సంఘములోని పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం తెలుసుకుంటారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయవిక్రయాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. సోదరీసోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విజయవాడ- హైదారాబాద్

# జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ



ఆదివారం విజయవాడ- హైదారాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ దృశ్యం

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ- హైదారాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ నెలకొంది. దసరా సెలవులు ముగియడంతో హైదరాబాద్‌కు తిరిగివెళ్లే వాహనాలతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు బారులు తీరాయి. కీసర, గట్టుభీమవరం, చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతుండటంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. విజయవాడ నగరంలోను పండుగ శెలవులకు వచ్చి వివిధ ప్రదేశాలకు తిరిగి వెళ్తున్న వాహనాల రద్దీ ఎక్కువగానే ఉంది. బస్‌స్టేషన్ నుంచి ప్లైవోవరు చేరుకునే దారిలోను ట్రాఫిక్ అధికంగా ఉంది. గొల్లపూడి వన్ సెంటరులోను ఇదే పరిస్థితి.

# ఎపి కేడర్ ఐఎఎస్ అధికారి రాఘవేంద్ర మీనా బదలీ

## ఎజిఎంయూటి కేడర్‌కు పంపిస్తూ ఉత్తర్వులు

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి రాఘవేంద్ర మీనాను అరుణాచల్‌ప్రదేశ్-గోవా-మిజోరాం-కేంద్రపాలిత ప్రాంతాలు(ఎజిఎంయూటీ)కేడర్‌కు బదిలీ చేస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఏజీఎంయూటీ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారిని సులేఖా జగర్వార్‌ను వివాహం చేసుకున్నారు. మీనా విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతితో బదిలీ చేసినట్లు సిబ్బంది వ్యవహారాల శాఖ ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# పర్యటనకు వెళ్తుండగా కాటేసిన మృత్యువు



ప్రమాదంలో మరణించిన రామ్‌సుధీర్, లావణ్య, గాయపడిన వారి కొడుకు ఉదయ్ అద్విక్ (ఫైల్)

>> మరణించగా వారి కొడుకు ఉదయ్ అద్విక్ తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడి చికిత్స పొందుతున్నాడు. తల్లిదండ్రులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారన్న విషయాన్ని కూడా అర్థం చేసుకోలేని అభం శుభం తెలియని ఆ పసివాడిని చూసి రక్త సంబంధీకులు, బంధువులు భగవంతుడా ఇంత చిన్న వయసులో ఎంత పెద్ద కష్టం ఇచ్చావు తండ్రి అంటూ విలపించడం అందరినీ కంటతడి పెట్టిస్తోంది.

విశాఖపట్టణానికి చెందిన రామ్ సుధీర్, లావణ్యలకు ఆరేళ్ల క్రితం వివాహంకాగా వారికి ఐదేళ్ల కొడుకు ఉదయ్ అద్విక్ ఉన్నాడు. మెకానికల్ ఇంజనీరింగ్ చదివిన రామ్ సుధీర్ పెనుకొండవద్దగల కియా కార్ల పరిశ్రమలో అసెంబుల్డ్ డిపార్టుమెంటులో గత మూడేళ్లుగా సూపర్‌వైజర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగరిత్యా అనంతపురంలోని టివి టవర్ ఎదురుగాగల శివసాయినగర్‌లో ఆ కుటుంబం నివాసముంటోంది. కియా కంపెనీలో రెగ్యూలర్ ఉద్యోగి అయిన రామ్‌సుధీర్‌కు వీకెండ్స్ శని, ఆదివారాలు సెలవు కావడంతో భార్య లావణ్య, కొడుకు ఉదయ్ అద్విక్‌తో కలిసి ప్రముఖ చారిత్రక పర్యాటక ప్రాంతమైన కర్నాటకలోని హంపీకు కారులో బయలు దేరారు. అయితే వారు విడపనకల్లు శివార్లు పెట్రోల్ బంకువద్దకు చేరుకోగానే ఎదురుగా మృత్యువు రూపంలో వచ్చిన మరొక కారు ఢీకొట్టడంతో అప్పటిదాకా ఉన్న సంతోషం కాస్త విషాదంగా మారింది. ప్రమాదంలో ముగ్గురికీ తీవ్రగాయాలు కాగా ఉరవకొండ ఆసుపత్రికి తీసుకొచ్చిన కొద్దిసేపటికే లావణ్య మరణించగా అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి రామ్ సుధీర్ మరణించాడు. కాలు విరిగిపోయి బాలుడు ఉదయ్ అద్విక్ చికిత్స పొందుతున్నాడు.

**మిన్నంటిన రక్తసంబంధీకులు, బంధువుల రోధనలు:**

రోడ్డు ప్రమాదంలో మరణించిన లావణ్య మృతదేహానికి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో, రామ్ సుధీర్ మృతదేహానికి అనంతపురం ఆసుపత్రిలో ఆదివారం శవపరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి వచ్చిన లావణ్య తల్లిదండ్రులు సూర్యనారాయణ, కుమారి, సోదరుడు సుధాకర్, బంధువులు, అనంతపురం ఆసుపత్రిలో రామ్ సుధీర్ తల్లి విజయలక్ష్మి, (తండ్రి లేదు) ఇతర కుటుంబ సభ్యులు బోరున విలపించడం అందరినీ కలిచి వేసింది. ఎక్కడో విశాఖ పట్టణంలో పుట్టి పెరిగి ఉద్యోగ రిత్యా ఇక్కడికి వచ్చి మూడు పదుల వయసులోనే నిండు నూరేళ్లు నిండిపోయాయి అంటూ రోదించడం కంటతడి పెట్టిస్తోంది. ప్రత్యేక అంబులెన్స్‌లో ఇరువురి మృతదేహాలతోపాటు గాయపడిన చికిత్స పొందుతున్న పసివాడు ఉదయ్ అద్విక్‌ను విశాఖపట్టణం తరలించారు.

# నకిలీ మద్యం దందా నడుపుతున్న టిడిపి

>> వ్యూహం ప్రకారం రద్దు చేసి, ఆ స్థానంలో టిడిపి నేతల సిండికేట్లకు అప్పగించారని ఆరోపించారు. "మద్యం దుకాణాలు, బెల్టు షాపులు, అక్రమ పర్మిట్ రూమ్‌లు అన్నీ టిడిపి నేతలవే. వారే నకిలీ మద్యం తయారు చేసి, వారి దుకాణాల ద్వారా అమ్మి, అక్రమ సంపాదనను పంచుకుంటున్నారు" అని జగన్ విమర్శించారు. మద్యం అమ్మకాలపై కాగ్ నివేదికలను ప్రస్తావిస్తూ జగన్ గణాంకాలను వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం అమ్మకాల ద్వారా రూ. 6,782.21 కోట్ల ఎక్సైజ్ ఆదాయం రాగా, 2025- 26లో టిడిపి ప్రభుత్వం వచ్చాక విచ్చలవిడిగా అమ్మకాలు పెంచినా కేవలం రూ. 6,992.77 కోట్లు మాత్రమే వచ్చిందని తెలిపారు. ఇది కేవలం 3.10 శాతం పెరుగుదల మాత్రమేనని, సహజంగా రావాల్సిన 10 శాతం వృద్ధి కూడా లేకపోవడం వెనుక భారీ దోపిడీ దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయమంతా సిండికేట్ల రూపంలో టిడిపి నేతల జేబుల్లోకి వెళుతోందని ఆయన పేర్కొన్నారు. ములకలచెరువు ఘటనలో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని జగన్ ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న జిల్లా స్థాయి టిడిపి ఇన్‌ఛార్జిని కాపాడేందుకు, విదేశాల్లో ఉన్న వ్యక్తిపై నెపం నెట్టి కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాలతోనే రాత్రికి రాత్రే కేసును మార్చేశారని, ఈ దందాకు ప్రభుత్వ పూర్తి సహకారం ఉందని ఆరోపించారు. సొంత ఆదాయం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం న్యాయమేనా అని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

6-10Pg3exHMNWJQE 3VJA_06-10Pg3exHMNWJQE.qxd 10/6/2025 12:49 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-10-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 245 పేజీలు: 12వెల: 6.50


రేపు నారావారిపల్లికి సిఎం చంద్రబాబు

'కల్తీ' నెయ్యి కేసులో ఇక కీలక వ్యక్తుల విచారణ!

2లో

# దివ్యక్షేత్రంగా శ్రీశైలం



ఆదివారం కురుపాం గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

## గురుకులంలో కామెర్ల కలకలం

వారం రోజుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి

112 మందికి ఆసుపత్రిలో చికిత్స

కలుషిత నీరే కారణం: ప్రిన్సిపల్ సెక్రటరీ

**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబర్ 5 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో గల గురుకుల పాఠశాలలో వందల సంఖ్యలో విద్యార్థులకు పచ్చకామెర్లు సోకటంతో జిల్లాలో కలకలం రేగింది. ఇప్పటికే వారం రోజులు వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, విశాఖ, పార్వతీపురం, కురుపాం ఆసుపత్రులలో వందల సంఖ్యలో చికిత్స పొందడంతో తమ పిల్లలకు ఏం అవుతుందోనన్న భయంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కురుపాం మండలం శివన్న పేటలోగల గురుకుల పాఠశాలలో సుమారు 612 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో >>2



ఆదివారం శ్రీశైలం దేవాలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

## మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధికి చర్యలు

తిరుమల తరహాలో భక్తులకు సౌకర్యాలు

2వేల హెక్టార్ల అటవీభూమి కేటాయించాలని కేంద్రానికి విన్నపం: సిఎం చంద్రబాబు

సమీక్షలో సూచనలు చేసి డి.సిఎం పవన్

**విజయవాడ అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆలయాల అభివృద్ధి వలన ఆయా ప్రదేశాలు, పర్యాటకరంగంలోను అద్భుతరీతిలో వృద్ధి సాధించవచ్చునని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అటవీప్రాంతాల సంరక్షణ విషయంలో కీలకంగా వ్యవహరించాలన్నారు.శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని సమగ్రమైన మాస్టర్ ప్లాన్‌తో దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దేవాదాయ, అటవీశాఖ అధికారులకు మార్గదర్శనం చేసారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వర్చువల్‌గానే డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో సిఎం చంద్రబాబు మాట్లాడారు. సిఎంతో పాటు సమావేశంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజర య్యారు. జ్యోతిర్లింగం, శక్తి పీఠం రెండూ కలిగిన దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీశైలం ఆలయ సమగ్రాభివృద్ధిపై సిఎం చర్చించారు.

తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వస్తున్న నేపథ్యంలో రద్దీకి తగ్గట్టు వారికి సౌకర్యాలు కల్పించాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. దేవాలయ అభి వృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమిని దేవా దాయశాఖకు కేటాయించేలా కేంద్రఅటవీ మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ఈ నెల 16 తేదీన ప్రధాని మోడీ శ్రీశైల మల్లిఖా ర్జున స్వామిని దర్శించు కొనేందుకు శ్రీశైలం రానున్న దృష్ట్యా ఆయనతో ఆలయ అభివృద్ధిపై చర్చించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను సైతం అనుసంధానించేలా ప్రణాళికలు >>2



## పశువులకు హాస్టళ్లు

ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వినూత్న ఆలోచనలతో, స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది. ఇక ఎపిలో ప్రజల కోసం మాత్రమే కాకుండా, పశువుల సంరక్షణ కోసం కూడా ఎపి ప్రభుత్వం తాజాగా కొత్త ఆలోచన చేసింది. పశువుల కోసం ప్రత్యేక హాస్టల్స్ నిర్మించేందుకు ఎపి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తోంది. రాష్ట్రంలోని 157 నియోజకవర్గాలలో పశువుల హాస్టల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చంద్రబాబు పేర్కొన్నారు.

పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు ఈ ప్రయత్నాలు చేస్తున్నారు. పశువుల కోసం సామూహిక షెడ్ల నిర్మాణం పైన దృష్టి సారించాలని పేర్కొన్న చంద్రబాబు ఈ షెడ్ల నిర్వహణ పశుపోషణ బాధ్యతలను డ్వాక్రా మహిళలతో నిర్వహించనున్నారు. పట్టణాలలో రోడ్లమీద తిరుగుతూ రోడ్ల మీద ఉండే పశువులకు ఆశ్రయం కల్పించి, వాటికి మేతను, ఇతర సదుపాయాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ హాస్టల్స్ నిర్వహణ బాధ్యతలను డ్వాక్రా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఇటీవల స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు ఈ విషయాన్ని నేరుగా వెల్లడించారు. పశువుల సంఖ్యను పెంచడం, పాల ఉత్పత్తిని వృద్ధి చేయడం, పశువులకు వచ్చే వ్యాధులను తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. పశువుల షెడ్ల ఏర్పాటుతోపాటు, పాల ఉత్పత్తి యూనిట్లు, పాల చిల్లింగ్ యూనిట్లు, దాణా బ్యాంకులు, పశువుల పేడతో బయోగ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు.

## నకిలీ మద్యం నిందితులపై కొరడా



ఆదివారం నకిలీ మద్యం వ్యవహారంపై సమీక్షిస్తున్న చంద్రబాబు

నిష్పాక్షిక దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశం

ఎక్సైజ్ తనిఖీల్లో కొందరు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారన్న మంత్రులు

ఎ-1గా గుర్తించిన జనార్ధన్‌కు విజయవాడలో బార్ లైసెన్స్ ఉంది

నలుగురిని అరెస్టు చేసే అవకాశం

**విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి అధికారులకు స్పష్టంచేశారు. ఈ వ్యవ హారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదే శించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్య దర్శి ముఖేష్ కుమార్ మీనా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో ఆదివారం సాయంత్రంతరువాత క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు తెలిపారు. ములకలచెరువులో జరిపిన ఎక్సైజ్ శాఖ తనిఖీల్లో ముందుగా కొందరు వ్యక్తులు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారన్నారు. వారిని విచా రించి సేకరించిన సమాచారం ఆధారంగా ములకల చెరువు గ్రామంలో సోదాలు నిర్వహించామని అధి కారులు సిఎంకు వివరించారు. ములకలచెరువు సమీపంలోని కదిరినత్తునికోట గ్రామంలో నిర్వహిం చిన తనిఖీల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిందని అధికారులు సిఎంకు తెలియ జేశారు. నకిలీ మద్యం తయారు >>2



## చిత్తూరు మీదుగా బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే

గంటన్నరలోనే చిత్తూరు నుంచి బెంగళూరుకు ప్రయాణం

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ భారతదేశంలోని మూడు ప్రధాన రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడును అనుసంధానం చేస్తూ నిర్మాణం జరుగుతున్న బెంగళూరుచెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే దాదాపు తుది దశకు వచ్చింది.అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న. ఈ హైవే అందుబాటులోకి వస్తే చిత్తూరు జిల్లావాసులు గంటన్నరలోనే బెంగళూరు లేదా చెన్నై చేరుకునే వీలుంటుంది. వి.కోట ప్రాంతం నుంచి అయితే కేవలం గంటలోనే బెంగళూరు చేరుకోవడం సాధ్యమవుతుంది. గరిష్ఠ వేగం గంటకు 120 కి.మీగా నిర్ధారించిన ఈ రహదారి, రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదమవుతుందని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రంలో మొత్తం 65 కి.మీ. మేర ఈ హైవే చిత్తూరు జిల్లా మీదుగా వెళ్తుంది. ఈ మార్గం పూర్తయితే చిత్తూరు, కుప్పం, పుంగనూరు ప్రాంతాలకు పరిశ్రమలు, రవాణా రంగాల్లో పెద్ద అవకాశాలు లభించనున్నాయి. రహదారి నిర్మాణం పూర్తయ్యాక బెంగళూరు నుంచి చెన్నై మధ్య ప్రయాణ సమయం ప్రస్తుతం 6 గంటల నుంచి 1.5 గంటలకు తగ్గనుంది. ఇది దక్షిణ భారత వాణిజ్యానికి కీలకంగా మారనుందనే అంచనాలు ఉన్నాయి. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే పూర్తయితే, బెంగళూరుచెన్నై మధ్య ప్రయాణ సమయం 75 తగ్గుతుంది. చిత్తూరు జిల్లాలో పరిశ్రమల స్థాపన వేగవంతమవుతుంది. రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. బెంగళూరు, చెన్నైకి వాణిజ్యం సులభం అవుతుంది. పర్యా టకం, పెట్టుబడులు పెరగడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఉత్సాహం లభిస్తుంది. ప్రత్యేకించి చిత్తూరు జిల్లా కేంద్రంగా దక్షిణ భారత పరిశ్రమ లకు కొత్తకారిడార్‌గా ఎదగనుందనే అంచ నాలు ఉన్నాయి.ప్రాజెక్టు అధికారులు >>2



ఆదివారం పైడితల్లి అమ్మవారి ర్యాలీలో పాల్గొన్న మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్

## ఘనంగా విజయనగర ఉత్సవ శోభాయాత్ర

కనువిందు చేసిన జానపద కళలు

జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, అక్టోబరు 5 ప్రభాతవార్త:** జానపద కళలతో కనువిందు చేస్తూ, కళా రూపాలతో మైమరిపింపజేస్తూ, విచిత్ర వేషధారణలతో ఆకట్టుకుంటూ విజయనగర ఉత్సవ శోభా యాత్ర శోభాయమానంగా జరిగింది. విజయనగర ఉత్సవాల ప్రారంభానికి సంకేతంగా పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం ఉదయం మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కోట వద్ద ప్రముఖులు ఆశీనులై కళా రూపాలను తిలకించారు. ఈ ర్యాలీలో స్వాగత శకటం, రోలర్ >>2



## నకిలీ మద్యం దందా నడుపుతున్న టిడిపి

-మాజీ సిఎం జగన్ ఆరోపణ

**విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అధికార టిడిపి నేతృత్వంలో వ్యవస్థీకృ తంగా నకిలీమద్యం దందా జరుగుతోందని వైఎ స్సార్సీ అధ్యక్షుడు, మాజీ సిఎం జగన్ తీవ్ర ఆరో పణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యం సిండికేట్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారి, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని, ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు.

అన్నమయ్య జిల్లా ములకలచెరువులో టిడిపి నేతలు నిర్వహిస్తున్న కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీ పట్టుబడటమే రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలకు నిదర్శనమని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలను ఒక >>2

## రాజధానిలో 6 లేన్ల కారిడార్

అమరావతి నుంచి జాతీయ రహదారికి కనెక్టివిటీ

**విజయవాడ,అక్టోబరు5.ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో నిర్మించిన సీడ్ యాక్సెస్ రోడ్డు (ఇ3)ని జాతీయ రహదారి వరకూ విస్తరించేం దుకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎడిసిఎల్) కొత్త ప్రణాళికను రూపొందిస్తోంది. దొండపాడు నుంచి వెంకటపాలెం వరకూ నిర్మించిన ఈ రహదారిని అక్కడ నుండి మణిపాల్ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిలో కలపనున్నారు. 45వ ప్యాకేజీలో భాగంగా రెండోదశలో సీతానగరం నుండి మణిపాల్ ఆస్పత్రి వరకూ సుమారు రూ.613.30 కోట్లతో దీనిలో 6 లైన్ల ఎలివేటెడ్ కారిడార్లు, బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. 2024 చివర్లో ప్రభుత్వం ఈ అంచనాలు రూపొందించింది. అయితే ప్రాజెక్టులో స్వల్ప మార్పులతో గతంలో ఉన్న అంచనాలు సవరించేందుకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి 1089 విడుదల చేసింది. ఎపిసిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ఛైర్మన్‌గానూ, ఎడి సిఎల్ చీఫ్ ఇంజినీరు మెంబర్ కన్వీనర్‌గానూ వ్యవహరించే ఈ కమిటీలో ఆర్అండ్‌బి, పబ్లిక్‌హెల్త్, ఎపిసిఆర్‌డిఎ ఇఎన్‌సిలు, గుంటూరు ఆర్‌డిఒ సభ్యులుగా ఉంటారు. రెండోదశలో నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ పనులకు గతంలో నిర్ణయించిన ధరలు సరిపోవని వాటిని సవరించాలని నిర్ణయించి వెంటనే కమిటీ కూడా ఏర్పాటు చేశారు. ఈ రోడ్డును సీతానగరం నుండి ఎన్‌టిఆర్ కట్ట వరకూ ఆధునిక పద్ధతుల్లో వైర్ బ్రిడ్జి, ఎలివేటెడ్ కారిడార్ రూపంలోనూ, మణిపాల్ ఆస్పత్రి వద్ద జాతీయ రహదారికి అండర్‌పాస్ నిర్మించి జాతీయ రహదారిలో ఇంటర్‌ఛేంజ్ పద్ధతిలో నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. ఈ ప్లానులో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## పర్యటనకు వెళ్తుండగా కాటేసిన మృత్యువు

కారు ప్రమాదంలో మరణించిన దంపతులు

కాలు విరిగి అనాధగా మిగిలిన ఐదేళ్ల బిడ్డ

విడపనకల్లు వద్ద దుర్ఘటన

**ఉరవకొండ, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదం అందమైన కుటుంబాన్ని చిదిమేసింది. వీకెండ్ కావడంతో భార్యాభర్తలు తమ ఐదేళ్ల కొడుకుతో కలిసి చారిత్రాత్మక పర్యాటక ప్రాంతమైన కర్నాటకలోని హంపీకు వెళుతుండగా విడపనకల్లువద్ద అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు రూపంలో మృత్యువు వారిని కబలించింది. ప్రమాదంలో భార్యాభర్తలు రామ్ సుధీర్, లావణ్య >>2

వార్త

ఎవరైనా కోపం తెచ్చుకోగలరు. కాని సరైన వ్యక్తిపై సరైన స్థాయిలో, సరైన సమయంలో, సరైన విధానంలో కోపగించుకోవడం మాత్రం అందరికి సాధ్యం కాదు.

-అరిస్టాటిల్

# మన ఆర్థిక వ్యవస్థపై అమెరికా షట్‌డౌన్ ప్రభావం?

*కొత్త హెచ్1బి వీసా పిటిషన్‌ను దాఖలు చేయడానికి లేదా ఉద్యోగాన్ని మార్చడానికి, ముందుగా లేబర్ కండిషన్ అప్లికేషన్ను డీఓఎల్ ధృవీకరించాలి. ఓఎఫ్ఎల్‌సీ పనిచేయక పోవడంతో కొత్త ఎల్సీ లు దాఖలు చేయడానికి వీలులేకుండా పోయింది. దీని అర్థం హెచ్1బి వ్యవస్థ నుండి అత్యధికంగా లబ్ధిపొందుతున్న నైపుణ్యం గల భారతీయ నిపుణులు వేలాది మంది అనిశ్చితిలో చిక్కుకున్నారు. వారి ఉద్యోగ మార్పిడులు, కొత్త నియామకాలు నిరవధికంగా ఆగిపోయాయి. అదేవిధంగా, శాశ్వత నివాసానికి అవసరం అయిన గ్రీన్ కార్డ్ దరఖాస్తుల ప్రక్రియ కూడా స్తంభించింది. ఈ ప్రక్రియకు కూడా డీఓఎల్ నుండి ధృవీకరణలు లేదా ప్రస్తు త వేతనాల నిర్ధారణలు అవసరం. ఇది ప్రవాస భారతీయులకు ఇప్పటికే కఠినంగా ఉన్న నిరీక్షణ సమయాన్ని మరింత పెంచుతోంది. షట్‌డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే అమెరి కన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకుంటాయి. దీనివల్ల మన దేశ ఐటీ సేవల ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి పెరిగి, భారత స్టాక్‌మార్కెట్లు నష్టపోవడం, రూపాయి విలువ తగ్గడం వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావచ్చు.*

డి జయరాం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన అమెరికాలో ఒక వింత సమస్య తరచుగా తలెత్తుతుంది. అదే ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల లేదా షట్‌డౌన్. ఇది కేవలం తాత్కాలిక పాలనాపరమైన ఇబ్బంది కాదు. రాజకీయ నాయకులు దేశ బడ్జెట్ విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోతే, దేశ కార్యకలాపాలే ఆగిపోయే ప్రమాదకరమైన సంక్షోభం ఇది. అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగాలంటే అక్కడి పార్లమెంటు అయిన కాంగ్రెస్‌ఖర్చు పెట్టడానికి చట్టపరమైన అనుమతి ఇవ్వాలి. ఈ విధానం యాంటీడిఫిషియెన్సీ చట్టం (ఎడిఎ) అనే పాత చట్టంలో ఉంది. ఫెడరల్ ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు అందించేందుకు పార్లమెంట్ తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఒక బడ్జెట్‌ను లేదా తాత్కాలిక ఖర్చు బిల్లును ఆమోదించాలి. ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి కాంగ్రెస్ ఈ నిధుల బిల్లులను ఆమోదించడంలో విఫలమైతే, ప్రభుత్వంలో అత్యవసరం కాని విభాగాల సేవలు తాత్కాలికంగా మూసివేయబడతాయి. దీనినే ప్రభుత్వ షట్‌డౌన్ అంటారు. గత దశాబ్దాలలో ఈ పరిస్థితి తరచుగా సంభవించడం పెరిగింది. ఇది ఒక సాధారణ ప్రక్రియ లోపం కాస్తా, అపారమైననష్టం కలిగించే శక్తివంతమైన రాజకీయ అస్త్రంగా మారింది. కొన్ని నిధులను ఆమోదించి, మరికొన్నింటిని ఆమోదించకపోతే అది పాక్షిక షట్‌డౌన్ అవుతుంది. ఇది అధ్యక్షుడు ఇష్టపూర్వకంగా తీసుకునే నిర్ణయం కాదు. బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ విఫలమైనప్పుడు చట్టంప్రకారం స్వయం చాలకంగా జరిగే ప్రక్రియ ఇది. అందుకే, ఈ వైఫల్యానికి కారణం, పరిష్కారం రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉంటాయి. నిజానికి, ఈ చట్టాన్ని డబ్బు వృథా కాకుండా ఉండాలనే ఉద్దేశంతో తెచ్చారు. కానీ ఇప్పుడు, రాజకీయ పార్టీలు తమ విధానపరమైన డిమాండ్లను నెరవేర్చుకోవడానికి బడ్జెట్ ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా దీనిని ఒక రాజకీయఒత్తిడి సాధనంగా ఉపయోగిస్తున్నాయి. అంటే, డబ్బును నియంత్రించే చట్టం, ప్రభుత్వ కార్యకలాపాలను ఆపేసే సాధనంగా మారిందన్నమాట. షట్‌డౌన్‌కు అసలు అధికారం అమెరికా రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణంలో ఉంది. యుఎస్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 1, సెక్షన్ 9, క్లాజ్ 7 ప్రకారం, 'చట్టం ద్వారా చేసిన కేటాయింపుల పర్యవసానంగా తప్ప, ఖజానా నుండి డబ్బు తీయరాదు.' ప్రభుత్వ ఖజానాపై అంతిమ అధికారం పూర్తిగా కాంగ్రెస్‌కే చెందుతుంది. దీని అర్థం, ప్రభుత్వ కార్యకలాపాలు సాగడానికి కాంగ్రెస్ డబ్బును ఆమోదించాలి. ఒకవేళ ఆమోదించకపోతే, చట్టబద్ధంగా కార్యకలాపాలు ఆగిపోతాయి. కాంగ్రెస్ నిధులను ఆమోదించడంలో విఫలమైతే, చట్టాన్ని గౌరవించి, ఖర్చును ఆపడం తప్పనిసరి. అందుకే, షట్‌డౌన్ అనేది బడ్జెట్ ఆమోదం విఫలమైనప్పుడు ఆటోమేటిక్‌గా సంభవించే ఒక పరిణామం. ఈ షట్‌డౌన్‌కు ప్రధాన కారణం పార్టీల మధ్య ఉన్న తీవ్రమైన విభేదాలు. ఈ సంక్షోభం కేవలం ఆర్థిక సమస్య కాదు, ఇది తీవ్రమైన రాజకీయ విభేదాల ఫలితం.

ఉదాహరణకు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు, డెమొక్రాట్‌పార్టీ మరోవైపు మొండి పట్టుదలకుపోవడం ఈ సంక్షోభానికి దారితీస్తుంది. సాధారణంగా, ఆరోగ్య సంరక్షణ నిధులు అంటే మెడికేయిడ్ కోతలు, వలస విధానాలు వంటి కీలక అంశాలపై రాజకీయ డిమాండ్లను నిధుల బిల్లుకు జతచేయాలని డెమోక్రాట్లు ప్రయత్నించడంవల్ల ప్రతిష్టంభన ఏర్పడుతుంది. డెమొక్రాట్‌లు ఆరోగ్య సంరక్షణ పథకాలకు నిధులు కొనసాగించాలని పట్టుబడుతుంటే, అధ్యక్షుడుట్రంప్ దీన్ని తన రాజకీయ ఆయుధంగా వాడుకుంటారు. డెమొ




క్రాట్ల పాలనలోని రాష్ట్రాలకు కేటాయించిన అభివృద్ధి నిధులను నిలిపివేయడం, అలాగే ప్రభుత్వ ఉద్యోగులలో తనకు వ్యతిరేకంగా ఉన్నవారిని తొలగిస్తానని బహిరంగంగా బెదరించడం వంటి చర్యలు అమెరికా రాజకీయాల స్థాయిని దిగజార్చాయి. 1980 తరువాత పాత ఎడిఎ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం మొదలుపెట్టాక షట్‌డౌన్‌లు తప్పనిసరి అయ్యాయి. ఈ విధంగా, బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ వైఫల్యం చెందితే, ఆ పరిణామాలకు కారణం, పరిష్కారం రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉంటాయి. 1976వ సంవత్సరం నుండి అమెరికా 20 సార్లకు పైగా నిధుల కొరతను ఎదుర్కొంది. ఈ సమస్య ఇప్పుడు మరింత తరచుగా, ఎక్కువ రోజులు కొనసాగుతోంది. ఇది రాజకీయ నాయకులు పార్టీ ప్రయోజనాలను దేశ పాలన కంటే ముఖ్యమని భావిస్తున్నారనడానికి నిదర్శనం. చారిత్రక ఉదాహరణలను పరిశీలిస్తే, 1996లో బిల్ క్లింటన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 21 రోజులు ఈ షట్‌డౌన్ కొనసాగింది. 2013లో బరాక్ ఒబామా ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఆరోగ్య సంరక్షణ చట్టాన్ని రద్దుచేయాలనే డిమాండ్‌పై 16 రోజుల పాటు షట్‌డౌన్ జరిగింది. ఇక, 2018-19లో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సరిహద్దు గోడ నిర్మాణానికి నిధులు ఇవ్వాలనే డిమాండ్‌తో రికార్డు స్థాయిలో 35 రోజులు షట్‌డౌన్ జరిగింది. షట్‌డౌన్ జరిగినా, ప్రాణాలు, ఆస్తులను కాపాడే జాతీయ భద్రత, పోలీసు సేవలు వంటివి కొనసాగుతాయి. సామాజిక భద్రత వంటి తప్పనిసరి కార్యక్రమాల నిధులు కూడా ఆగవు. అయితే, ఈ విభాగంలో పనిచేసే ఉద్యోగులు జీతం లేకుండా పనిచేయాలి. ఫెడరల్ పార్కులు, శాస్త్రీయ పరిశోధన, కొన్ని ప్రభుత్వ అనుమతులు ఇచ్చే కార్యాలయాలు మూసివేయబడతాయి. దాదాపు 7.5 లక్షల మంది ఫెడరల్ ఉద్యోగులు జీతాలు లేకుండా బలవంతంగా సెలవులో ఉండాల్సి వస్తుంది. రోజుకు సుమారు 400 మిలియన్ల డాలర్ల జీతం నష్టం జరుగుతుంది. జీతం తిరిగి వచ్చినప్పటికీ, ఈ మధ్యలో వచ్చే ఆర్థిక కష్టాలు, ఇంటి అద్దెలు కట్టలేని పరిస్థితి ఇబ్బంది పెడుతుంది. కాంట్రాక్టు ఉద్యోగులకు పోయిన జీతం తిరిగిరాదు. అమెరికా ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబట్టి, ఇక్కడి ఆర్థిక అనిశ్చితి వల్ల ప్రపంచ స్టాక్ మార్కెట్లు, విదేశీ మారక మార్కెట్లు, వస్తువుల మార్కెట్లలో అస్థిరత పెరుగుతుంది. అమెరికా ప్రభుత్వం తన బడ్జెట్‌ను నిర్వహించలేకపోవడం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఇది ప్రపంచ పెట్టుబడుల ప్రవాహాన్ని తగ్గిస్తుంది. అంతేకాక, ద్రవ్యోల్బణంవంటి కీలక ఆర్థికసమాచారాన్ని సేకరించే సంస్థలు ఆగిపోతాయి. ఈ సమాచారం లేకపోవడం వల్ల, ప్రపంచ బ్యాంకులతోసహా అంతర్జాతీయ సంస్థలు, ఫెడరల్ రిజర్వ్ వంటివి సరైన నిర్ణయాలు తీసుకోలేవు. షట్‌డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే, అమెరికా వృద్ధి మందగించడం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. తరచుగా షట్‌డౌన్‌లు రావడం వల్ల, అమెరికా ఒక స్థిరమైన, నమ్మదగిన దేశం అనే పేరును కోల్పోతుంది. అంతర్జాతీయ సహాయకార్యక్రమాలు, వీసాప్రక్రియలు వంటివి ఆగిపోవడంవల్ల విదేశీ సంబంధాలు దెబ్బతింటాయి. అత్యంత తక్షణ, బాధాకరమైన ప్రభావం హెచ్1బి వీసా, గ్రీన్ కార్డ్ ప్రక్రియల్లో ఏర్పడిన అంతరాయం. నిధుల కొరత కారణంగా యుఎస్ కార్మిక శాఖలోని ఫారిన్ లేబర్ సర్టిఫికేషన్ కార్యాలయం అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తుంది. కొత్త హెచ్1బి వీసా పిటిషన్‌ను దాఖలు చేయడానికి లేదా ఉద్యోగాన్ని మార్చడానికి, ముందుగా లేబర్ కండిషన్ అప్లికేషన్ను డీఓఎల్ ధృవీకరించాలి. ఓఎఫ్ఎల్‌సీ పనిచేయక పోవడంతో కొత్త ఎల్సీలు దాఖలు చేయడానికి వీలులేకుండా పోయింది. దీని అర్థం హెచ్1బి వ్యవస్థ నుండి అత్యధికంగా లబ్ధి పొందుతున్న నైపుణ్యం గల భారతీయ నిపుణులు వేలాది మంది అనిశ్చితిలో చిక్కుకున్నారు. వారి ఉద్యోగ మార్పిడులు, కొత్త నియామకాలు నిరవధికంగా ఆగిపోయాయి. అదేవిధంగా, శాశ్వత నివాసానికి అవసరం అయిన గ్రీన్ కార్డ్ దరఖాస్తుల ప్రక్రియ కూడా స్తంభించింది. ఈ ప్రక్రియకు కూడా డీఓఎల్ నుండి ధృవీకరణలు లేదా ప్రస్తుత వేతనాల నిర్ధారణలు అవసరం. ఇది ప్రవాస భారతీయులకు ఇప్పటికే కఠినంగా ఉన్న నిరీక్షణ సమయాన్ని మరింత పెంచుతోంది. షట్‌డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే అమెరికన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకుంటాయి. దీనివల్ల మన దేశ ఐటీ సేవల ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి పెరిగి, భారత స్టాక్ మార్కెట్లు నష్టపోవడం, రూపాయి విలువ తగ్గడం వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావచ్చు. ●

# అర్హులకు అందలాలు అందేనా?

ప్రజాస్వామ్య పాలనలో మానవీయ కోణం ఎంతో అవసరం.ఆ నేపథ్యంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు ఉచిత పథకాలు అమలవుతుంటాయి. అవన్నీ నిజమైన అర్హులకు అందితే ఎవరికీ ఏఅభ్యంతరం కలుగదు. ప్రధానంగా బిపిఎల్ వర్గాలకు అందితే స్వాగతించదగినదే. కానీ ప్రస్తుత పాలనల్లో భిన్న విధానాలు అనుసరించడం ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే కొన్ని ఉచిత పథకాలను ప్రకటించడం అసలు సిసలు పథకాలను సక్రమ అమలును పట్టించుకోకపోవడం వల్లనే ప్రభుత్వాలు విమర్శకు గురవుతున్నాయి. నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్న ఎన్నికల ముందు తతంగాలలో మందిని తమకు అనుకూలంగా మార్చుకోవడం ప్రస్తుత రాజకీయ మంత్రాంగం మారింది. ఆనక అమలులోనూ చిత్తశుద్ధి కొరవడుతుందన్నది. ప్రజలను పరాన్నజీవులుగా తయారు చేయొద్దని ఉచితల పంపిణీపై ఈ దేశ అత్యున్నత ధర్మాసనం ఏనాడో అభిప్రాయపడింది. మరికొన్ని సందర్భాలలో ఉచితాలు అనుభవించడానికి అలవాటుపడి జనం తమ సొంత జీవనోపాధులపై శ్రద్ధ పెట్టలేకపోతున్నారనే అనుభవాలను కూడా చూసాము. అయినా ఉచితాల విషయంలో ఏ రాజకీయ పార్టీ నిష్ఠగా ఉండలేకపోతోంది. ఇప్పుడు 2 నెలల్లో బీహారు ఎన్నికలు రాబోతున్నాయి. బీహార్ ఎన్నికల ప్రభ ఏ మాత్రం తగ్గిపోకుండా వివిధ రాజకీయ పార్టీలు టక్కు టమార గోకర్ణ విద్యలు ప్రవేశించడానికి ఏనాడో అంకురార్పణ చేశాయి. దేశంలో పేదలు అణగారిన వర్గాల కోసం ప్రభుత్వ పథకాలకు కొరత లేదు, కానీ వాటి కింద ఆశించిన ప్రయోజనాలు ఉద్దేశించిన లబ్ధిదారులకు అరుదుగా చేరుతాయనే అపప్రథ ఉండనే ఉంది. వాటి అమలును పటిష్ట పరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అది మాని ఎన్నికల సమయంలో కొత్తగా రాజకీయ సంకల్పం చెప్పుకోవడం జరుగుతోంది. ఎన్నికలకు ముందు, పోలింగ్ రోజున ఓటర్లకు డబ్బు పంపిణీ ఎలా జరుగుతుందో తెలియనిది కాదు. వచ్చే ఏడాది తమిళనాడుకు కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఎన్నికలు అనగానే బీహారు మాత్రమే గుర్తొచ్చే విన్యాసాలను ఇప్పటికే ఎన్నో చూసాం. ఎన్నికల కమిషన్ నిర్ణయాలు వివిధ రాజకీయ పార్టీలతో వ్యవహరిస్తున్న తీరును విపక్షాలు తప్పు పట్టే స్థాయికి చేరింది. అక్కడ ఓటర్ల సవరణ కార్యక్రమంలో అనుమానాస్పద అంశాలన్నీ విమర్శలకు గురవుతున్నాయి. వీటికి తోడు ఎన్నికల కమిషన్ అక్కడి విధానాలను ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించడంతో బీహారుప్రయోగాన్ని రాజకీయ పార్టీలెవరూ మరచిపోలేకపోతున్నారు. బీహారులోమళ్లీ అధికారం హస్తగతం చేసుకోవాలని ఆశిస్తున్న ప్రధాన పార్టీకి ఎన్నికల కమిషన్ ద్వారా ఏదో అనుచిత లబ్ధికలుగబోతోందన్న సందేహం ప్రజా బహుళ్యంలోకి బాగా వెళ్లిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ప్రస్తుత పాలనను బేరీజు చేసుకునే పరిస్థితి ఏర్పడింది.అంతేగాక తాజాగా ప్రస్తుతప్రభుత్వాధినేత నితీష్‌కుమార్ తన నేతృత్వంలోని కూటమిప్రభుత్వం తరపున ప్రజా సంక్షేమ పథకాలు ప్రకటించారు.ప్రస్తుతం బీహార్లో ప్రభుత్వ ఉచితాల వర్షంకురుస్తోంది.గత పదేళ్లుగా అక్కడ అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి అకస్మాత్తుగా ప్రజలపై ప్రేమపుట్టుకొచ్చింది.బీహార్లో అనతి కాలం పనిచేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది నితీష్ కుమార్. గత 20సంవత్సరాలుగా 278రోజుల స్వల్పకాలిక పాలనతో రాష్ట్రంలో అధికారంలోఉన్నారు. అకస్మాత్తుగా దూరదృష్టిగల నాయకుడిగా మారారు. దాదాపు అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికసహాయ పథకాలను ప్రకటించారు. ఏ వర్గాన్ని వదిలిపెట్టలేదు. చూస్తుంటే మొన్నటి మహారాష్ట్ర ఎన్నికలలో లడ్కీ బెహన్ యోజన పథకం ఇచ్చిన ఫలితాలనే ఇస్తాయనే నమ్మకం కలిగినా ఆశ్చర్యపడనక్కర్లేదు. వాటిలో గత నెల ఆగస్టు 1నుంచి నెలకు 125 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్,ఎస్సీ,ఎస్టీ వర్గాలలో పనిచేసే 10,000మందికి పైగా 'వికాస్ మిత్ర'లకు ఒక్కొక్కరికి రూ 25 వేలు, టాబ్లెట్ల కొనుగోలు కోసం ప్రజలకు రూ10వేలు,30వేల మందికి పైగా విద్యావేత్తలకు రూ.10 వేలు, వెనుకబడిన తరగతులు, మైనారి టీలలో పనిచేస్తున్నారు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్‌పెంచారు. రెండేళ్లపాటు నెలకు వెయ్యి రూపాయల మేరకు నిరుద్యోగభృతిని అందించబోతున్నారు.ముఖ్యమంత్రి మహిళా రోజ్గార్ యోజన కింద 75లక్షలమంది మహిళా వ్యవస్థాపకులకు ఒక్కొక్కరికి రూ.10వేలు అందిస్తుంది. దీని మొదటి విడత తరువాత 2లక్షలకు పెంచుతారు. వృద్ధులకు,వికలాంగులకు భరోసా ప్యాకేజీలు పెంచారు. కొన్ని వర్గాలకు భత్యాలు పెంచారు.టీచర్ల నియామకం జరుగుతోందని ముఖ్యమంత్రి ప్రకటించారు. అంగన్‌వాడి సేవికల జీతం 7 వేల నుంచి 9వేలకు పెంపు, కూడా ఇందులో భాగమే.దానికి ప్రతిగా ప్రతిపక్ష ఆర్‌జెడి పార్టీ నెలకు 200 విద్యుత్ యూనిట్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు, మహిళలకు ఆర్థిక సహాయం నేరుగా 2500 ఇస్తామన్నారు. ఇలా ఎన్నికల సమయంలో ఒకరికి పోటీగా మరొకరు ఉచితాలు ప్రకటించడం పరోక్షం గా ప్రలోభ పెట్టడమే. దేశంలో స్వేచ్ఛగా న్యాయంగా ఎన్నికలను నిర్ధారించడానికి స్వర్గం భూమిని కదిలించే ఎన్నికల సంఘం వేరేవిధంగా చూడటానికి ప్రతి కారణం ఉంది. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాతే మోడల్ ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చే ముందు ఇలా పరీక్ష ఓట్ల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న ఈఉచిత ప్రచారాన్ని అంతం చేయక పోతే, నిష్పాక్షికమైన ఎన్నికల ప్రచారంపై ఉన్న అంచనాలు అగాధం లోకి పడిపోతాయి. ఇలాంటి వాటిని నిరోధించేందుకు అనుచితంగా ప్రకటించేందుకు ఎన్నికల సంఘం కూడా యోచించాలి.

ఒకే రకం కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.



గురునానక్

ప్రపంచంలో అన్నింటికన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థం చేసుకోవడమే.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

# లైంగిక ఉన్మాదానికి కొరడా చట్టాలవసరం

మహమ్మద్ ఆరిఫ్

సొంత పెదనాన్న లైంగిక వేధింపులు భరించలేక ఇటీవల ఓ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఘటన పరిచయస్తులు, దగ్గరి బంధువుల నుంచి కూడా మహిళలకు రక్షణ లేదనే విషయాన్ని మరోసారి రుజువు చేసింది. బయటి వారి కంటే పరిచయస్తులు, బంధువుల నుంచే బాలికలకు ఎక్కువగా ముప్పు పొంచి ఉన్నట్టు ఈ ఘటన నిరూపిస్తున్నది. పాఠశాలలు,కాలేజీలు, ఆఫీసుల్లోనే కాదు సొంత ఇండ్లలో సైతం బాలికలు, మహిళలు లైంగిక వేధింపులకు గురవుతుండడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నది. లైంగిక వేధింపులపై నమోదవుతున్న కేసుల్లో 80 శాతానికి పైగా కేసులు ఇలాంటివే ఉండడం సమాజంలో పేరుకుపోయిన మానసిక రుగ్మతను తెలియజేస్తున్నది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) నివేదికల ప్రకారం భారతదేశంలో లైంగిక వేధింపుల కేసుల్లో చాలా వరకు నిందితులు బాధితులకు తెలిసినవారే అయి ఉంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రతిఏడాది లైంగిక వేధింపులకు సంబంధించి సుమారు 30వేల కేసులు నమోదవుతుంటే ఇందులో 80శాతానికి పైగా కేసుల్లో పరిచయస్తులు, బంధువులే నిందితులుగా ఉండడం గమనార్హం. బాలికలపై జరిగే లైంగిక వేధింపుల్లోనైతే 90 శాతానికి కంటే ఎక్కువ మంది నిందితులు వారికి తెలిసిన, నమ్మకమున్న వ్యక్తులే. అందులోనూ 30-40 శాతం మంది కుటుంబ సభ్యులే (తండ్రులు, సోదరులు, మామలు, పెదనాన్నలు, కజిన్స్) ఉంటున్నారు. ఈ గణాంకాలు బాలికలకు ఆప్తుల నుంచి పొంచి ఉన్న ప్రమాద తీవ్రతను తెలియజేస్తున్నాయి.లైంగిక వేధింపుల నుంచి పిల్లలను రక్షించడానికి తల్లిదండ్రులుఅనేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరమున్నది. ముందుగా గుడ్ టచ్,బ్యాడ్ టచ్‌గురించి వారికి నేర్పించాలి.ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే భయం లేకుండా తల్లిదండ్రుల వద్ద చెప్పుకునే స్వేచ్ఛావాతావరణం కల్పించాలి. అపరిచితులతోమాట్లాడడం, వారి నుంచి బహుమతులు తీసుకునే విషయాలపై వారికి స్పష్టమైన అవగాహన కల్పించాలి. సోషల్ మీడియా, ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ వేధింపుల గురించి తెలియజేయాలి. లైంగిక వేధింపుల నివారణకు ప్రభుత్వాలు నిర్భయ వంటి అనేక కఠిన చట్టాలు అమలు చేస్తున్నాయి. బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా.. పోక్సో వంటి చట్టాలున్నాయి. అయితే గత కొన్ని సంవత్సరాల డేటా చూస్తే మాత్రం కేసుల నమోదులో ఎలాంటి తగ్గుదల కనిపించడం లేదు. 2020లో 28,046 లైంగిక వేధింపుల కేసులు నమోదైతే, 2021లో ఇది 31,677 కేసులకు పెరిగింది. 2022లో 31,982 కేసులు నమోదయ్యాయి. 2023తో పోల్చుకుంటే 2024లో కేసుల్లో 4.8 శాతం పెరుగుదల కనిపించింది.2025 జనవరి డేటా ఇంకా విడుదల కాకపోయినా ఇప్పటికే 25 వేలకు పైగా కేసులు నమోదైనట్టు ఒక అంచనా. తెలంగాణలోనూ 2023లో 817 లైంగిక వేధింపుల కేసులు నమోదు కాగా, 2024, 2025 ల్లోనూ ఈ కేసుల్లో పెరుగుదల కనిపించింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఇదేస్థాయిలో లైంగిక వేధింపుల ఘటనలు వెలుగుచూడడం లేదనే చర్చ జరుగుతున్నది. వేధింపులకు గురైన బాధితురాలినే తప్పుపట్టే ధోరణిలో సమాజం వ్యవహరిస్తుండడంతో పరువుపోతుందనే భయంతో చాలా మంది ఫిర్యాదు చేయడానికే వెనుకాడుతున్నారు. ముఖ్యంగా దగ్గరి బంధువులే వేధింపులకు పాల్పడినప్పుడు కుటుంబ పరువుపోతుందని, బంధుత్వాలు చెడిపోతాయనే భయంతో చాలా మంది ఫిర్యాదు చేయకుండా మౌనం వహిస్తున్నారు. కేసుల విచారణలో జాప్యం,నేర నిరూపణ తక్కువ స్థాయిలో ఉండడంతో చట్టాలపట్ల నేరస్తుల్లోనూ భయం కనిపించడంలేదు.2024లో లైంగిక దాడుల్లో కేసుల్లో కన్విక్షన్ రేటు 28శాతం మాత్రమే. ఎక్కువ కేసులు పెండింగులో ఉన్నాయి. మరోవైపు పోర్న్ వీడియోలు ఆన్‌లైన్‌లో విచ్చలవిడిగా అందుబాటులో ఉండడం కూడా లైంగిక వేధింపుల ఘటనలు పెరగడానికి పరోక్షంగా దోహదపడుతున్నాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.లైంగిక వేధింపులను కేవలం చట్టపరమైన సమస్యగా మాత్రమేచూడొద్దు. ఇది సమాజంలో పాతుకుపోయిన ఒక మానసిక రుగ్మత. ఈ కేసులను నివారించాలంటే ఒకవైపు కఠినచట్టాలను అమలు చేస్తూనే బాధితులకు సకాలంలో న్యాయంజరిగేలా చూడాలి. ●

## ప్రజావాక్కు



### పెరుగుతున్న నేరాలను అరికట్టాలి

జాతీయ నేరగణాంకాల నివేదికను 2023 సంవత్సరానికి గానూ భారత ప్రభుత్వం విడుదల చేసింది. ఆ అధికారిక గణాంకాలు వివిధ నేరాల పెరుగుదలను సూచిస్తోంది.అందులోముఖ్యంగా గిరిజనులపైజరిగిన నేరాల్లో, అంతకు ముందు ఏడాది కన్నా,28 శాతం పెరుగుదల కనబడడం తీవ్రఆందోళనకరం.మణిపూర్ మొదటి స్థానంలో నిలవగా, మధ్యప్రదేశ్ రెండో స్థానం పొందిన ఈ తరహా నేరాలు మిగతా రాష్ట్రాల్లో కూడా గణనీయంగానే నమోదైనాయి.పిల్లలపట్ల జరిగినవాటిలో తొమ్మిది శాతం పెరుగుదల, మహిళలపట్ల కూడా పెరుగుదలనే చూపిస్తున్నాయి. సైబర్ నేరాలైతే మరింత దూకుడుగా ఉన్నాయి. సాధారణంగా జరిగిన నేరాలన్నీ నమోదు కావు. పోలీసు స్టేషన్ దృష్టికి రానివి,నమోదు కానివి అధికంగానే ఉంటాయి. అధికారిక లెక్కలు పరిస్థితిని పైపైన చూపిస్తాయి. అసలు సమస్య ఇంకా తీవ్రంగానే ఉంటుంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### కాలమే సమాధానం చెప్పాలి

బీహార్ ఎన్నికల ముందట వలసలు సర్ ఒక ప్రధాన అంశంగా నిలుస్తున్నాయి.గంగానది ఒడ్డున ఉన్న సారవంతం అయిన నేలలు కలిగి, బుద్ధుని చారిత్రక ఆనవాళ్లు కలిగిన రాష్ట్రం, ప్రణాళికలు సరిగాలేకపోవడం, ప్రభుత్వ పాలసీలు రూపకల్పన సరిగాలేకపోవడం మూలంగా వలసలు ఇబ్బడి ముబ్బడిగా సాగుతున్నాయి.అధికారమే పరమావధిగా నితీష్ కుప్పిగంతులు వేయడం లాలూ దాణా కేస్‌లోఉండడం అచ్చేదిన్ పేరిట బిజెపి అవకాశవాద రాజకీయాలు చేయడం మూలంగా బీహార్ ప్రజలు వలసల బాట ఎంచుకున్నారు. దాదాపు 77 లక్షల మంది ప్రజలు వలసలబాట పట్టారు.

- భారత అవినాష్, జనగామ

### వికలాంగులకు న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు కబ్జాలుచేస్తున్నారు.అందులో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.పోలీస్‌స్టేషన్‌లో రెవిన్యూ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినాకూడా పట్టించుకోవడం లేదు. వికలాంగులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి.2016వికలాంగుల చట్టం ప్రకారం వికలాంగుల ఇళ్లస్థలాలు అక్రమించినవారిపై కఠినచర్యలు తీసుకోవాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ప్రజల సహకారంతోనే మార్పు సాధ్యం

సెప్టెంబర్ 26న ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం జరుపుకున్నసందర్భంగా ఒక నిజం మనకుస్పష్టమవుతోంది. పర్యావరణం అంటే మనందరి ప్రాణాధారం. అది కేవలం ప్రకృతితో సంబంధం ఉన్న విషయంకాదు,మన ఆరోగ్యం, మన భవిష్యత్తు అంతా దానిపైనే ఆధారపడి ఉన్నాయి. కాలుష్య గాలి, మలిన జలాలు, నాశనమవుతున్న భూమి ఇవన్నీ ప్రకృతిని మాత్రమే కాదు, మనసమాజాన్నీ నిశ్శబ్దంగా దెబ్బతీస్తున్నాయి. అనారోగ్యాలు పెరుగుతున్నాయి. జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయి.మార్గరెట్ మీడ్ చెప్పినట్లుగా పర్యావరణం నాశనం అయితే, సమాజం నిలబడదు అనే మాటలు నేటి పరిస్థితులకు పూర్తిగా సరిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ వంతుబాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వాలు విధానాలు తీసుకువస్తాయి, కానీ నిజమైన మార్పు ప్రజల సహకారంతోనే సాధ్యం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న పబ్లిక్ న్యూసెన్స్‌లు

మన పురాణకాలంలో చెడుపై మంచి సాధించిన విజయంగా ప్రజలంతా భావించి దీపాలను వెలిగించి ఆనందంగా దీపావళి పండుగ చేసుకోవటం, అప్పటి నుండి ప్రతిసంవత్సరం పిల్లలు పెద్దలు దీపావళి రోజు టపాసులు కాలుస్తూ పండుగ జరుపుకోవటం ఆనవాయితీగా మారిందని పెద్దలు చెబుతారు. ఐతే ఈ రోజుల్లోఆ దీపావళి టపాసుల వినియోగం నానాటికి పెరిగిపోతూ ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ముప్పుగా తయారైంది. ఊరేగింపులకూ,శుభకార్యాలకు,అశుభ కార్యాలకు సైతం సాంప్రదాయక వాయిద్యాల స్థానంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో భారీశబ్దాలతో టపాసులు, బాంబులు పేలుస్తుంటే వాటి వలన వ్యాధిగ్రస్తులు, ముఖ్యంగా గుండె జబ్బులున్న వారికి ప్రమాదకరంగా మారుతున్నాయి.

- టి. సాంబశివరావు, గుంటూరు

### సీట్ల కొరత

భారత దేశంలో డిమాండ్ ఉన్న కోర్సులు చదువుకునేందుకు సీట్లకొరత అలాగే చదివిన చదువులకు ఉద్యోగాల కొరత ఉంది.ఎంబీబీఎస్, ఇంజనీరింగ్,ఎంబీఏ, తదితర ఉన్నత చదువులు విదేశాల్లో చదవలసిన పరిస్థితి ఉంది. డిమాండ్ ఉన్న కోర్సుల సీట్‌లను భారత్‌లో పెంచితే విదేశాలకు వెళ్లే అవకాశం ఉండదు. అలాగే ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పించాలి. దానిని వెంటనే అమలులో పెట్టాలి.

-డి చాంద్ బాషా, కర్నూలు

# యాచకులలకు ఏవీ ప్రత్యామ్నాయ పథకాలు?

మేకిరి దామోదర్

భాగ్యవంతులకు నిత్యం పండుగలే.దేశం రాష్ట్రంఎంతో అభివృద్ధి చెందిందని పాలకులు చెప్పుకుంటున్న ఈ సమాజంలో పండుగలకు నోచుకోక, పూట గడవడమే దిన గండంగా, భిక్షాటన చేస్తూ పేదరికంలో జీవితం గడుపుతున్న వారి స్థితిగతులను పరిశీలిద్దాం. దారిద్రంలో మగ్గుతు జీవితపు చరమాంకంలో కన్నవారి ఆదరణ లేని వృద్ధులు, విధి వంచితులైన చిన్నారులు, ఉపాధి లేక కడుపు నింపుకోవడానికి మరికొంతమంది భిక్షాటనను ఎంచుకుంటున్నారు. పట్టెడన్నం కోసం యాచకులు హైదరాబాద్ మహానగరంతో పాటు పెద్దపెద్ద పట్టణాల్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ చలికివణుకుతున్నారు.బస్సు షెల్టర్లు, ప్రధాన కూడళ్లు, మెట్రోస్టేషన్లు,ఫ్లై ఓవర్ బేస్ మెట్లు, పార్కులు, ఫుట్‌పాతులే ఆవాసాలుగా వారు దుర్భర జీవనం సాగిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తూ దినదిన గండంగా బతుకు వెల్లదీస్తున్నారు. వారిని ఆదుకోవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని విమర్శలున్నాయి. వీరుపడరాని పాట్లు పడుతున్నారు. లక్ష జనాభా దాటిన పట్టణాల్లో నిరాశ్రయ కేంద్రాలు ఏర్పాటుచేసి వసతిసౌకర్యం కల్పించాలని 2007లో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా చోట్ల నిరాశ్రయులను గుర్తించి వారి సంఖ్యకు అనుగుణంగా షెల్టర్ జోన్లు ఏర్పాటు చేయాలి.గతంలో 60 నిరాశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతానికి 11 కేంద్రాలున్నాయి. మరికొన్ని చోట్ల స్వచ్ఛంద సంస్థలు నిర్వహణ బాధ్యతలు అప్పగించిన లక్ష్యం నెరవేరలేదు. ఓ స్వచ్ఛంద సంస్థ అంచనా ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు 5వేల మందికి పైగా ఎలాంటి ఆధారాలు లేనివారు, గూడు లేకుండా నివసిస్తున్నారు. రాజధాని ప్రస్తుతానికి పురుషులకు 8, స్త్రీలకు 3 షెల్టర్ జోన్లు ఉన్నాయి. వీటిలో 380 మంది వరకు నివాసం ఉంటున్నారు. మిగతావారు ఉండేందుకు నీడ లేకపోయిందని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వందకుపైగా నిరాశ్రయ కేంద్రం అవసరమని స్వచ్ఛంద సంస్థలఅంచనా!. అలాగే 5000 మందికి పైగా భిక్షాటనే వృత్తిగా జీవిస్తున్నారు. దీనితో నగరంలోని కూడల్లు, ప్రధాన వీధుల్లో రద్దీ సమయాల్లో యాచకులతో నిండిపోతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని గత ప్రభుత్వం అనాధాశ్రయాలను ఏర్పాటు చేసి పునరావాసం కల్పించింది. కొన్నాళ్లకు ఆ కార్యాచరణ అటుకెక్కింది. 2023 అధికారం



చేపట్టిన ప్రభుత్వం తిరిగి వీరందరికీ పునరావాసం కల్పించి, నగరాన్ని బెగ్గర్స్ ఫ్రీ సిటీగా మార్చాలని జిహెచ్ఎంసిలోని అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (యుసిడి)విభాగానికి బాధ్యతలు అప్పగించింది. రెండు నెలల క్రితం హడావుడి చేసిన యుసిడి నగరంలో 102 మంది బిచ్చగాళ్లను వివిధ షెల్టర్ హోమ్లకు తరలించింది. ఆ తర్వాత దీనిపై పెద్దగా దృష్టి సారించడంలేదు. దానితో వారంతా తిరిగి రోడ్లపై కనిపిస్తున్నారు. ఇండియాను బెగ్గర్స్ ఫ్రీగా చేయాలనే లక్ష్యంతో కేంద్రం 'స్మైల్' అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ఉద్దేశం బిచ్చగాళ్లను గుర్తించి వారికి వైద్యరక్షణ, కౌన్సిలింగ్,విద్య,నైపుణ్యం అభివృద్ధి, ఉపాధి కల్పించాల్సి ఉంది. ఇలా చేసి బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చేబాధ్యతలు (జిహెచ్ఎంసి) తీసుకుంది. ఇదిలా ఉంటే బెగ్గింగ్ మైగ్రేషన్ అనే పదం కొత్తగా వినిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరం ఈ తాకిడి గురవుతుంది. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక,ఏపీతోపాటు ఉత్తరాది నుంచి హైదరాబాద్ నగరానికి ఇటీవల బిచ్చగాళ్ల వలసలు భారీగా పెరిగిపోతున్నాయి. సామాజికవేత్తలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా బెగ్గింగ్ వలసలకు భయపడుతుంది. పేదరికం, వృద్ధాప్యం, ఉపాధి లభించకపోవడం భిక్షాటనకు ప్రధాన కారణం అయినప్పటికీ సామాజిక శాస్త్ర అధ్యయనాల ప్రకారం బద్ధకం, శ్రమ పట్ల విరక్తివంటి మానసిక కారణాలతో పాటు తేలిగ్గా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో కూడా కొంతమంది వ్యక్తులు దీన్నివృత్తిగా ఎంచుకుంటున్నారు. మరి కొంతమంది అమానవీయంగా ముఠాగా ఏర్పడి చిన్నారులను,వృద్ధులను, అనాధలతో బలవంతభిక్షాటన చేయిస్తున్నారు. ప్రభుత్వం అధికారికంగా ప్రతి నగరం, పట్టణంలో ఎంతమంది బిచ్చగాళ్లు, నిరాశ్రయులున్నారని గుర్తించడం, వారికి గుర్తింపు కార్డు, ఆధార్‌వంటి సౌకర్యాలు కల్పించడం. వారికి ఎవరూ లేకపోతే షెల్టర్‌జోన్లు ఏర్పాటుకు ఆశ్రయం,ఉపాధి కల్పించడం. కుటుంబ సభ్యులు,బంధువులు ఉంటే వారికి అప్పగించడం వంటి చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న నిరాశ్రయ కేంద్రాలకు షెల్టర్ మేనేజ్మెంట్ కమిటీ, కార్యనిర్వహాకకమిటీ ఉండాలి. షెల్టర్ మేనేజ్మెంట్ కమిటీలో స్థానిక కౌన్సిలర్ లేదా కార్పొరేటర్, షెల్టర్ మేనేజర్, నిరాశ్రయుల నుంచి ముగ్గురికి చోటుకల్పించాలి. కావలసిన భోజన వసతి షెల్టర్లో ఫ్యాన్లు, టీవీ,మంచినీటి సదుపాయం,మరుగు దొడ్లు వంటి వాటిపై దృష్టిపెట్టాలి. కార్య నిర్వాహక కమిటీలో పురపాలికమిషనర్, స్థానిక పోలీస్, ట్రాఫిక్,మెప్మా అధికారులు ఉండాలి. వీరంతా ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై ఆ ప్రాంతాల్లోని నిరాశ్రయుల పరిస్థితులు,భిక్షాటన చేసేవారి అనాధలను పరిస్థితులువారికి సౌకర్యాలు అందుతున్న తీరును చర్చించాలి. అయితే ఈ నిబంధనలు ఎక్కడ అమలు కావడం లేదు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానవీయ కోణంలో పాలన అందించాలి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

విజయవాడ వార్త



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 5,ప్రభాతవార్త: ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో కూడ నిర్వహిస్తున్నామని




మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయంలో సంప్రదించవచ్చని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని, అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని, కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయంలో సంప్రదించవచ్చని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని, అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని, కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## హజరత్ అతావుల్లా బాబా ఉర్స్ గంధ మహోత్సవానికి నేడు జంపని దర్బార్ అతా నిజాంబాబా భక్తులతో పయనం

ఎ కొండూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త : భారతదేశంలో సూఫీ పరంపరకు చెందిన సూఫీ ఆధ్యాత్మిక శిఖరం అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె బాబె ఎ బాగ్దాద్‌కు చెందిన హజరత్ ముహమ్మద్



అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా, బొగ్దాది బాబా గురుదేవుల 4వ ఉర్స్ గంధ మహోత్సవం జరుగుతున్న సందర్భంగా గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం వేమూరు మండలం జంపనిలోని ఎబిఎస్‌టిఎ దర్బార్ నిర్వాహకులు బాబా వారి ప్రియశిష్యుడు అతా మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ బాబా (అతానిజాంబాబా) ఈ నెల 6న సోమవారం ఉదయం 11 గంటలకు జంపని దర్బార్ నుండి విజయవాడ మైలవరం మీదుగా కులమతాలకతీతంగా వేలాది మంది భక్తులతో నాగపూర్‌కు చెందిన బాజా సన్నాయి గుర్రపు బగ్గీ ఢిల్లీకి చెందిన ఖవ్వాలీ మేళాలతో కోలాటాలతో కనక తప్పెట్లతో బాబా చిత్ర పటంతో భారీ ఊరేగింపుగా చాదర్ సందల్ ఈతర్‌తో గుర్రపు బగ్గీపై అత్యంత వైభవంగా బయలుదేరుతున్నట్లు ఎబిఎస్‌టిఎ దర్బార్ నిర్వాహకులు అతా నిజాంబాబా ఆదివారం మీడియాకు తెలిపారు. ఈ ఉర్స్ గంధ మహోత్సవంలో కలియర్ షరీఫ్‌కు చెందిన పీఠాధిపతి పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా వెలుగొందుతున్న దర్బార్‌ల సూఫీ భారతదేశ శాంతి ప్రేమ తత్వం మత సామరస్యం దేవ సమైక్యత సమగ్రత సెక్యులరిజం పరమత సహనం బోధనల ద్వారా జరుగుతుందని అతా నిజాంబాబా పేర్కొన్నారు. భారతదేశం నలుమూలల నుండి పాల్గొనే ఈ భారీ ర్యాలీ ప్రదర్శన శాంతియుత సహజీవనం హిందూ ముస్లిం క్రైస్తవ సిక్కు జైన మతస్తులు బాయి బాయి అంటూ ఎబిఎస్‌టిఎ దర్బార్ నిర్వాహకులు అతా నిజాంబాబా, వారి గురుదేవులు అతావుల్లా బాబా ఆచరణ ద్వారా జంపని దర్బార్‌లో 5,6,7 తేదీల్లో అన్నదానం నిర్విఘ్నంగా వేలాది మంది భక్తులకు నిర్వహించి బాబా వారి సేవలో పరితపిస్తున్నట్లు అతా నిజాంబాబా తెలిపారు.

## రాష్ట్ర టిడిపి బిసిసెల్ నేతను కలిసిన ఎన్టిఆర్ జిల్లా బిసి నేతలు



ఎ కొండూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త : ఎన్టిఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా కార్యాలయంలో తెలుగుదేశం రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కందిమళ్ల శేషగిరిరావును ఎన్టిఆర్ జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షుడు వేములకొండ సాంబశివరావు (ఎ కొండూరు మండలం కోమటికుంట) తిరువూరు నియోజకవర్గ బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి బెజవాడ ఆదిశేషు (ఎ కొండూరు మండలం చీమలపాడు) బిసి నాయకుడు తుళ్లూరు కృష్ణ (చీమలపాడు) లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

## చీమలపాడు షరీఫ్‌లో ఘనంగా ప్రారంభమైన అతావుల్లా బాబా ఉర్సు గంధ మహోత్సవం

ఎ కొండూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి 4వ ఉర్సు గంద మహోత్సవాలు ఈ నెల 5,6,7 తేదీల్లో సూఫీ మహా





వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చీమలపాడు ఎఎంటికె దర్బార్ అండ్ దర్గా పీఠాధిపతి అతావుల్లాబాబా ఆధ్యాత్మక వారసుడు మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ విజయనగరం హజరత్ ఖాదర్‌వలీ బాబా దర్గా ముతవల్లి డాక్టర్ ఎండి ఖలీల్‌బాబుల ఆధ్వర్యంలో సూఫీ మహావేడుకలను ఆదివారం ఘనంగా ప్రారంబించారు. ఆదివారం గుసుల్ షరీఫ్ సోమవారం సందల్ షరీఫ్ మంగళవారం చిరాగా దస్తార్ బందీ నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతులు ఖాజా బాబా డాక్టర్ ఖలీల్ బాబు తెలిపారు. భారతదేశం నలుమూలల నుండి ఉభయతెలుగు రాష్ట్రాల నుండి ఈ దర్బార్‌కు ఉర్స్ గంధ మహోత్సవానికి వచ్చే భక్తులకు 3 రోజులపాటు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిరతాన్నదానం వసతి సౌకర్యాలు కల్పించినట్లు ఖాజాబాబా డాక్టర్ ఖలీల్ బాబు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు, మదని తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ తిరువూరు పర్యటన

తిరువూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త : తిరువూరు పట్టణ, రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌కు టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో తిరువూరు పర్యటన సందర్భంగా బ్రహ్మరథం పట్టిన నాయకులు,



కార్యకర్తలు ఘన స్వాగతం పలికి లక్ష్మీ ్మపురం నుంచి తిరువూరు వరకు ద్విచక్ర వాహనాలు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలాల నుంచి వేలాదిగా టీడీపీ శ్రేణులు తరలిరాగా, తిరువూరు బైపాస్ రోడ్డులోని అయ్యప్పస్వామి సహిత పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌పై పర్యటన ఆద్యంతం పూలవర్షం కురిపించారు. మండల కమిటీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా తిరువూరు పట్టణం పసుపు మయమైంది.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ ....కూటమి ప్రభుత్వ లక్ష్యం

తెనాలిటౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా చూడాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష యమని,రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని తనక్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను(సిఎంఆర్ఎఫ్) పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న 32 మంది లబ్ధిదారులకు రూ.19,24,524 విలువైన చెక్కులను మంత్రి మనోహర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నిరుపేద అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తుందన్నారు.నియోజకవర్గంలో ఇప్పటి వరకు 275 మందికి రూ. 3.26 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారాఅందించామన్నారు. అనంతరం ప్రజల వద్ద నుండి పలు సమస్యలుపై వచ్చిన అర్జీలు స్వీకరించారు



# నకిలీ మద్యాన్ని ఉపేక్షించేది లేదు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 5:** రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు తెలిపారు. ములకలచెరువులో జరిపిన ఎక్సైజ్ శాఖ


**-ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపండి**
**-ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం**



తనిఖీల్లో ముందుగా కొందరు వ్యక్తులు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారని..., వారిని విచారించి సేకరించిన సమాచారం అధారంగా ములకలచెరువు గ్రామంలో సోదాలు నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. ములకలచెరువు సమీపంలోని కదిరినత్తునికోట గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిందని అధికారులు సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న 14 మందిని గుర్తించి 10 మందిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. అలాగే, ఫేక్ లేబుల్స్, వివిధ బ్రాండ్ల నకిలీ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎ1గా అద్దేపల్లి జనార్ధన్ రావు అనే వ్యక్తిని గుర్తించామని అతనికి విజయవాడలో ఒక బార్ లైసెన్సు ఉందని ముఖ్యమంత్రికి తెలిపారు. నకిలీ మద్యం దందాకు ములకలచెరువుకు వచ్చాడని తెలిపారు. ఇక్కడ తయారైన మద్యాన్ని పెద్దతిప్పసముద్రంలోని ఆంధ్రా వైన్స్, ములకలచెరువులోని రాక్ స్టార్ వైన్స్‌లో విక్రయించినట్టు తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారీలో ఇతనే ప్రధాన నిందితుడని, తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, ఒడిశాకు చెందిన వారిని కూడా నియమించుకున్నాడని తెలిపారు. నకిలీ మద్యం సరఫరాకు ఓ డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్టు వివరించారు. అద్దేపల్లి జనార్ధన్ రావు సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేస్తున్న అంశాన్ని మిగతా నిందితులు అంగీకరించారని సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యాన్ని విక్రయించిన రాక్ స్టార్ లైసెన్స్ టి రాజేష్ అనే వ్యక్తి పేరిట ఉందని, రాజేష్‌కు సంబంధించిన వాహనంలోనే నకిలీ మద్యం రవాణా చేస్తుంటే తాము పట్టుకున్నట్టు తెలిపారు. రెండు వైన్ షాపులపైన సోదాలు నిర్వహించి, సీజ్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు జనార్ధన్ రావు ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు సీఎంకు తెలిపారు. స్థానిక నాయకుడు జయచంద్రారెడ్డి పాత్రపై కూడా సమగ్ర విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక ప్రణాళికతో అద్దేపల్లి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఈ లిక్కర్ తయారీ కేంద్రానికి కొందరు స్థానికుల సహకారం కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఏ1 జనార్ధన్ రావు, ఏ2 కొట్టారాజు, ఏ5 పి రాజేష్, ఏ12 కె శ్రీనివాసరావులును అరెస్టు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఆర్థిక లావాదేవీలతో పాటు నకిలీ మద్యాన్ని ఎక్కడెక్కడకు సరఫరా చేశారన్న అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దీనిపై అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా వదలొద్దని సీఎం స్పష్టం చేశారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంత్యుత్సవం

గుంటూరు విద్య,అక్టోబర్ 5,ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా నగర బస్తీల్లో జరుగుతున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలు స్థానిక అశోక్‌నగర్‌లోని వినాయక దేవస్థాన ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ నుండి వక్తగా విచ్చేసిన కాకాణి




పృధ్వీరాజ్ మాట్లాడుతూ డాక్టర్ హేడ్గేవార్ సంకల్పం నుండి రూపు దిద్దుకున్న సంఘ్ దేశ స్వాతంత్ర పోరాటంతోనే ఆగిపోక,ప్రపంచంలో భారతావనిని అగ్రభాగాన నిలిపేందుకు వటవృక్షంలా శాఖోప శాఖలుగా విస్తరిస్తూ వ్యక్తి నిర్మాణం గావిస్తుందన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగుల అఖిల భారత వేదిక సక్షమ్ ప్రాంత కార్యదర్శి విప్పర్ల విజయరామారావు,జిల్లా కార్యదర్శి పెనుగొండ అరవిందల ఆధ్వర్యంలో దివ్యాంగులకు బట్టలు,ఇస్త్రీపెట్టెలు పంపిణీచేశారు.కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ శ్రేణులు,బిజేపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి భజరంగ్ రామకృష్ణ,న్యాయవాది గూడూరి రాంబాబు,యోగ శిక్షకులు మర్రి శంకరరావు,అంకరాజు నరసింహారావు,శశాంక్,స్థానిక శాఖ స్వయం సేవకులు,ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## గోల్డ్ డ్రాప్ తొక్కుడు బిళ్ళ ఆట

విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్త : మహిళల చురుకైన జీవనాన్ని లక్ష యంగా చేసుకుని, మనందరికీ సుపరిచితమైనది ఆట ఒకటి తొక్కుడు బిళ్ళకు పునరుజ్జీవనం కల్పించాలనే లక్ష యంతో ఈ దసరా వేళ వినూత్న ప్రచారం ప్రారంభించిన గోల్డ్ డ్రాప్ యొక్క తొక్కుడు బిళ్ళ ఆట సరళమైన హాప్, స్కిప్ మరియు జంప్‌తో పొరుగు ప్రాంతాలను చురుకైన ప్రదేశాలుగా మార్చడానికితిరిగి వస్తుంది దానికోసం, మహిళలు తమ స్నేహితులు, పొరుగువారితో కలిసి వస్తున్నారు, తొక్కుడు (హాప్‌స్కాచ్) ఆటతో తమ బాల్య ఆనందాన్ని తిరిగి కనుగొంటున్నారు. తరతరాలుగా, కమ్యూనిటీలను ఒకచోట చేర్చే రోజువారీ కథలను గోల్డ్ డ్రాప్



వింటుంది. ప్రతి ఒక్కరూ ఇష్టపడే, పరిచయం అవసరం లేని ఆటను గోల్డ్ డ్రాప్ తిరిగి తీసుకువస్తోంది. గంటల తరబడి పని , సంరక్షణ తర్వాత స్నేహితులు , పొరుగువారితో కొన్ని నిమిషాల ఆనందం గురించి గోల్డ్ డ్రాప్ యొక్క తొక్కుడు ఆటకు పునరుజ్జీవన ప్రచారం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలలో మహిళలు ఇప్పుడు చురుకుగా ఉండటానికి ఈ సరదా మార్గాన్ని తీసుకువచ్చారు.

## బెస్పోక్ ఏఐ ఏసిలపై శాంసంగ్ ప్రచారం

విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్త : భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ పండుగ సీజన్‌లో వినియోగదారులకు ఆదాను అందించే బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్లపై జీఎస్టీ రేటు తగ్గింపులు, మెరుగైన వారంటీ ప్రయోజనాలు, ఇంధన ఆదా అనే మూడు స్తంభాలపై నిర్మించబడిన గో సేవ్ టుడే ప్రచారాన్ని ప్రకటించింది. ఈ ప్రచారంలో భాగంగా, కస్టమర్‌లు ప్రీమియం బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ల కొనుగోలుపై ప్రత్యేకమైన ఆఫర్‌ను పొందుతారు.

## అమెజాన్ గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్

అమరావతి, అక్టోబరు 5, ప్రభాతవార్త : కొనసాగుతున్న అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్లో భాగంగా, గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్ జీఎస్టీ బచావ్ ఉత్సవ్ స్టోర్క్ ఫంట్ ద్వారా అమ్మకందారులు ఉపకరణాలు, ఫ్యాషన్, రోజూవారీ ఇతర వర్తించే శ్రేణుల్లో రూ.100 కోట్లకు పైగా జీఎస్టీ ఆదాలను అందించడానికి వీలు కల్పించింది. భారతదేశంలో మొదటి 24 గంటల్లో ఆర్డర్లలో 40 శాతం అదే రోజు లేదా మరుసటి రోజు అందచేయబడి షాపింగ్ ఉత్సవం డెలివరీ వేగాలను ప్రదర్శించనుంది.

## జీఎస్టీ 2.0 సంస్కరణలతో పన్ను వ్యవస్థ సరళతరం

అమరావతి, అక్టోబరు 5, ప్రభాతవార్త : ఆల్ ఇండియా నోట్‌బుక్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రధానికి మరియు భారత ప్రభుత్వానికి జీఎస్టీ 2.0 సంస్కరణల కింద పన్ను వ్యవస్థను సరళతరం చేయడం మరియు ఆర్థిక వృద్ధికి మద్దతు ఇవ్వడం కోసం తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతోంది. అయితే ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిలో, నోట్‌బుక్స్‌పై జీరో శాతం జీఎస్టీ, ఆసియన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో శాతం కస్టమ్స్ డ్యూటీ ఉండటం భారత నోట్‌బుక్ పరిశ్రమకు విధ్వంసకరంగా మారుతోంది.

## అమెజాన్.ఇన్ గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్ 100 కోట్ల జిఎస్టీ

అమరావతి, అక్టోబరు 5, ప్రభాతవార్త : కొనసాగుతున్న అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్లో భాగంగా, గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్ జీఎస్టీ బచావ్ ఉత్సవ్ స్టోర్క్ ఫంట్ ద్వారా అమ్మకందారులు ఉపకరణాలు, ఫ్యాషన్, రోజూవారీ ఇతర వర్తించే శ్రేణుల్లో రూ.100 కోట్లకు పైగా జీఎస్టీ ఆదాలను అందించడానికి వీలు కల్పించింది.

## కెనరా రోబెకో ఏఎంసి నివేశ్ బస్ యాత్ర

అమరావతి, అక్టోబరు 5, ప్రభాతవార్త : భారతదేశంలోని రెండవ పురాతన ఆస్తి నిర్వహణ సంస్థ కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో దాదాపు నెల రోజుల పాటు నివేశ్ బస్ యాత్రను నిర్వహిస్తోంది. ఈఈ పెట్టుబడిదారుల విద్యా కార్యక్రమం భాగంగా ఈ బస్సు గుంటూరులో తన ప్రయాణాన్ని ఈ నెల 5 నుంచి



7వ తేదీ వరకు ప్రారంభించింది. ఇది ప్రతి నగరంలోని స్థానిక నివాసితులకు పెట్టుబడిదారులకు అవగాహన కల్పిస్తుంది. హైదరాబాద్, కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ నుండి విశాఖపట్నం నివాసితులకు పెట్టుబడులను సరళీకృతం చేయడానికి, అపోహలను తొలగించి అవగాహన కల్పించడానికి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికను స్వీకరించడానికి ఇది సహాయపడుతుందని కెనరా రోబెకో ఏఎంసి మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజనీష్ నరులా అన్నారు.

## సమష్టి కృషితోనే గురుకుల విద్యాసంస్థల అభివృద్ధి

గుంటూరు విద్య,అక్టోబర్ 5,ప్రభాతవార్త : రాష్ట్రంలో గురుకులాల్లో విద్యను అభ్యసించిన ఎందరో రాష్ట్ర ఉన్నతాధికారులుగా ఎదిగారని ఆయా గురుకుల పాఠశాలల,జూనియర్ కళాశాలల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.విఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ




గురుకుల "ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం -2025 స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞానకేంద్రం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిధి జస్టిస్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏదేశాభివృద్ధిలోనైనా పాఠశాల విద్య ద్వారానే ముఖ్యభూమిక పోషిస్తుందన్నారు.తమ సహాధ్యాయి వినుకొండ శ్రీనివాసరావు అకాల మరణం దిగమింగుకొని కుటుంబ సభ్యులు,స్నేహితులు విఎస్ఆర్ ఫౌండేషన్ గా ఏర్పడి 7సంవత్సరాలుగా ఉత్తమ ఉపాద్యాయులను సత్కరించుకోవడంతో పాటు సమాజంలో అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా చేయూత అందించడం అభినందనీయమన్నారు.పూర్వ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా గురుకులాలు అత్యున్నత విద్యా ఫలితాలు అందిస్తున్నా కానీ రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ కనపరుస్తుండడం బాధాకరమన్నారు.రాష్ట్ర గ్రంధాలయాల సంస్థ డైరెక్టర్ ఏ.కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యాభివృద్ధిని సూచించే గ్రంధాలయాల వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.తాడికొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదనరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి గురుకుల పాఠశాలైన తాడికొండ రెసిడెన్షియల్ స్కూల్ రాజధాని పరిధిలోనే ఉండడం ఆనందకరమని దాన్ని పూర్వస్థితికి తీసుకొచే ్రందుకు తమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ వి.మరియ రోజా మాట్లాడుతూ ఉత్తమ గురువులను సత్కరించుకునే సత్కార్యానికి తమ ఫౌండేషన్ నిరంతరం కృషిచేస్తుందని చెప్పారు.ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి ఎంపిక చేసిన 13మంది ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సత్కరిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో విఎస్ఆర్ ఫౌండేషన్ ఆహ్వానకమిటి కన్వీనర్ డాక్టర్ పి.వి.మల్లేశ్వర్,రాపోలు జగన్,డి.గోవిందరెడ్డి,ఏ.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికులకు అమెజాన్ ఉద్యోగావకాశాలు

విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్త : అమెజాన్ ఇండియా, భారత సైన్యానికి చెందిన ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్‌మెంట్ ఆర్గనైజేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా మాజీ సైనికులు, వారి భార్యలు, యుద్ధంలో ప్రాణాలు సైనిక కుటుంబాల భవిష్యత్తుకు అమెజాన్ ఎడబ్ల్యూపీఓ ఒప్పందం కోల్పోయిన సైనికుల భార్యలకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. అమెజాన్ భారతదేశంలోని తన విభిన్న విభాగాల్లో వీరి కోసం ప్రత్యేకంగా ఉద్యోగాలు ప్రకటించనుంది.

## అన్ని చెల్లింపుల మోడ్స్‌ను ప్రారంభించిన అమేజాన్ పే

విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్త : లక్షలాది భారతీయుల కోసం రోజూవారీ ఆర్థిక పనులను సరళం చేయడానికి యూపిఐ, క్రెడిట్ అండ్ డెబిట్ కార్డ్స్, అమేజాన్ పే బ్యాలెన్స్, అమేజాన్ పే లేటర్ వంటి అన్ని చెల్లింపుల మోడ్స్‌ను ఒక ప్రదేశంలో ఏకీకృతం చేసిన పరివర్తనం చెందిన చెల్లింపుల ఇంటర్ ఫేస్‌ను అమేజాన్ పే ప్రారంభించింది. విలువను గరిష్టం చేసిన వ్యక్తిగత రివార్డ్స్, రిమైండర్లు ఆటోపే ఆప్షన్స్‌తో కలిపి అన్ని బిల్లులు సబ్‌స్క్రిప్షన్స్‌ను నిర్వహించడానికి ఏకీకృత డాష్ బోర్డ్ ఉన్నాయి.

## అతిపెద్ద ఆఫర్లతో శాంసంగ్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ ఏఐ మ్యాజిక్

విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతవార్త : భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు స్వాగతం పలుకుతూ అతిపెద్ద షాపింగ్ ఈవెంట్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ సందర్భంగా ఆకర్షణీయమైన ధరలకు కృత్రిమ మేధస్సు (ఏఐ) శక్తిని ఆహ్వానిస్తూ, శాంసంగ్ విస్తృత ఏఐ ఆధారిత టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, స్మార్ట్‌ఫోన్‌లు, మానిటర్లు, సౌండ్ పరికరాలు, ముఖ్యంగా జీఎస్టీ తగ్గింపు తరువాత తగ్గిన కొత్త ధరలు ఇప్పుడు ఏసీలు, టీవీలు, మానిటర్లలో కూడా లభ్యమవుతున్నాయి.

5.10-TERA PAGE 6 GNT_5.10-TERA PAGE 8.qxd 10/6/2025 12:10 AM Page 1



# ఐక్యతను చాటిన నాటి తారల నేటి కలయిక


దక్షిణ భారత సినిమా పరిశ్రమలో ప్రతి సంవత్సరం ఎంతో అద్భుతంగా జరిగే" అక్టోబర్ 4, 2025న చెన్నైలో జరిగింది. మూడు సంవత్సరాల విరామం తర్వాత జరిగిన ఈ సమావేశం, అందరికీ అద్భుతమైన ఎమోషనల్ మూమెంట్‌గా నిలిచింది. గతేడాదే నిర్వహించాలనుకున్నా, చెన్నైలో జరిగిన భారీ వర్షాలు,



వరదల కారణంగా ఆ రీయూనియన్ వాయిదా పడింది. ఈసారి ఆ వేడుక స్నేహం, ఐక్యత, హృదయపూర్వకమైన సమావేశం విజయవంతంగా జరిగింది. రాజ్‌కుమార్ సేతుపతి, శ్రీప్రియ దంపతులు తమ ఇంట్లోనే ఈ రీయూనియన్‌ను ఆతిథ్యం ఇచ్చారు. లిస్సీ లక్ష్మి, పూర్ణిమ భగ్యరాజ్, ఖుష్బూ సుందర్, సుహాసిని మణిరత్నం ఈ కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చేశారు. ఇంటి ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ సమావేశం, ఆ తారల మధ్య ఉన్న నిజమైన అనుబంధాన్ని ప్రతిబింబించింది. మొత్తం 31 మంది నటులు ఈ రీయూనియన్‌లో పాల్గొన్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు హిందీ పరిశ్రమ నుండి కూడా స్టార్స్ వచ్చారు. సాయంత్రం అంతా నవ్వులు, జ్ఞాపకాలు, అనుభవాలు పంచుకుంటూ ఆత్మీయంగా గడిచింది. 80ఎస్ స్టార్స్ రీయూనియన్ గురించి మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు. 80ఎస్ స్టార్స్ రీయూనియన్ స్నేహితులతో ప్రతి రీయూనియన్ మధుర జ్ఞాపకాల వీధిలో ఒక నడకలా ఉంటుంది. నవ్వులు, ఆప్యాయత, పాత జ్ఞాపకాలు తలుచుకుంటూ ఆనందం, ప్రేమతో గడుస్తుంది. ఎన్ని సార్లు కలిసినా, ప్రతి సారి కొత్తగా, మొదటిసారి కలిసినట్టే సంతోషంగా అనిపిస్తుంది' ఈసారి ఇది ఉత్సవం కాదు" అని సుహాసిని మణిరత్నం అన్నారు. ఇది సంవత్సరాలుగా పరిచయమైన స్నేహితుల కలయిక ఒకరికొకరు మద్దతుగా ఉండటానికి, కృతజ్ఞత తెలిపేందుకు," అని లిస్సీ లక్ష్మి తెలిపారు. ఇలా ప్రతి ఏడాది జరిగే ఈ 80ఎస్ రీయూనియన్ స్నేహం, ఐక్యత, భిన్నత్వంలో ఏకత్వం విలువలకు ప్రతీకగా నిలుస్తోంది.

## శ్రేష్ట్ మూవీస్ 'ఆర్యన్ 'గ్రాండ్ రిలీజ్

విష్ణువిశాల్ డార్క్ అండ్ సస్పెన్స్ ఫుల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఆర్యన్ అక్టోబర్ 31న శ్రేష్ట్ మూవీస్



ద్వారా తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన హీరో విష్ణు విశాల్, విష్ణు విశాల్ స్టూడియోస్, శుభ్ర ఆర్యన్ రమేష్ లతో కలిసి నిర్మించిన 'ఆర్యన్' అనే గ్రిప్పింగ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ తో వస్తున్నారు. ఈ చిత్రానికి ప్రవీణ్ కె దర్శకత్వం వహించారు. మేకర్స్ ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఆర్యన్ చిత్రం అక్టోబర్ 31న విడుదల కానుంది. హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శ్రేష్ట్ మూవీస్ ద్వారా విడుదల చేయనున్నారు. అనేక బ్లాక్ బస్టర్లను అందించిన ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ బ్యానర్ మద్దతుతో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. శ్రేష్ట్ మూవీస్ గతంలో విక్రమ్, అమరన్, థగ్ లైఫ్ వంటి చిత్రాలను విడుదల చేశారు. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. విష్ణు విశాల్ ఫైర్ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. హరీష్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, గిబ్రాన్ సంగీతం, శాన్‌లోకేషన్ డిటర్. ట్రైలర్, ఆడియోలాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్‌లు త్వరలో అనౌన్స్ చేస్తారు. తారాగణం: విష్ణు విశాల్, సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానసచౌదరి, నిర్మాణం, విష్ణు విశాల్ (విష్ణు విశాల్ స్టూడియోస్)దర్శకత్వం: ప్రవీణ్ కె, నిర్మాతలు : శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణు విశాల్

## మిరాయ్ టీమ్‌ను అభినందించిన దిల్‌రాజు

సూపర్‌హీరో తేజా సజ్జా బాక్సాఫీస్ వద్ద విజయయాత్ర కొనసాగిస్తున్నారు. ఆయన తాజా చిత్రం మిరాయ్ ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన కలెక్షన్ తో దూసుకెళ్తోంది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ సీజన్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. తాజాగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు మిరాయ్ టీంని అభినందించారు. మిరాయ్ సినిమా విజయాన్ని పురస్కరించుకొని సూపర్‌హీరో తేజసజ్జా కోసం తమ ఇంట్లో ఆత్మీయంగా ఒక వేడుక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తేజసజ్జాతో పాటు డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్నారు. ఇది అభిమానం, అభినందనలతో కూడిన ఒక అద్భుతమైన సందర్భంగా నిలిచింది. మిరాయ్ ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్ లో 150 కోట్లు పైగా వసూలు చేసింది. నార్త్ అమెరికాలో 3 మిలియన్ డాలర్ల మార్క్‌ని దాటింది. రితికా నాయక్ హీరోయిన్‌గా, మనోజ్ మంచు, శ్రీయా శరణ్ ముఖ్యపాత్రల్లో నటించిన ఈ చిత్రం, యాక్షన్ సన్నివేశాలు, విజువల్ ప్రెజెంటేషన్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం మిరాయ్ థియేటర్స్‌లో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది .



## సైకోమైథలాజికల్ థ్రిల్లర్'అరి'




ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (ఆర్‌వీ రెడ్డి) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి ఖిమై నేమ్ ఈజ్ నో బడీఖి అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది.ˇఅర్థి సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. సైకలాజికల్, మైథలాజికల్ ఎలిమెంట్స్ కలిసి ఓ డిఫరెంట్ థ్రిల్లర్ మూవీగా అరిఉండబోతున్నట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఒక లైబ్రరీ, అక్కడ రివీల్ అయ్యే ఏడు జీవితాలను ఆసక్తికరంగా ట్రైలర్ లో చూపించారు. అరి సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే భూలోకంలో జన్మించాలని శ్రీకృష్ణుడు సంకల్పించగానే ఆ విషయం స్వర్గ లోకంలో తెలిసి ఆరుగురు దేవతలు తమనూ భూలోకం తీసుకెళ్లమని శ్రీకృష్ణుడిని వేడుకున్నారు, అవే అరిషడ్వర్గాలు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు..ఖి అనే డైలాగ్ తోˇఅర్థి సినిమా ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇక్కడ అందరి కోర్కెలు తీర్చబడును అని ఓ యూనివర్సిటీ లైబ్రరీ నుంచి వెలువడిన ప్రకటన చూసి సినిమాలోని ప్రధాన పాత్రధారులు వచ్చి తమ కోర్కెలు చెబుతుంటారు. ఈ ప్రపంచంలో మనుషులందరిలో ఉండే అరిషడ్వర్గాలకు వారి కోర్కెలు ప్రతీకలుగా కనిపిస్తాయి. ఈ పాత్రధారుల నేపథ్యం ఏంటి ?, అందరి కోర్కెలు తీర్చే బాధ్యతను తీసుకున్నది ఎవరు ?,ఎందుకు ?, తన దగ్గరకు వచ్చే వారికి ఆయన ఇచ్చే టాస్క్స్ ఏంటి ? అనేది థియేటర్స్ లో చూడాల్సిందే. పరిత్రాణాయ సాధూనాం.. అనే భగవద్గీత శ్లోకంతో ట్రైలర్ ఆసక్తికరంగా పూర్తవుతుంది. నటీనటులు వినోద్ వర్మ , అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర, శుభలేక సుధాకర్, సురభి ప్రభావతి, అక్షయా శెట్టి, రిధిమా పండిట్, పి.అనిల్ కుమార్, నవీనా రెడ్డి, తమిళ బిగ్ బాస్ ఫేమ్ పావని రెడ్డి, జెమినీ సురేష్, ఐ డ్రీమ్ అంజలి, మనిక చిక్కాల, సుమన్, ఆమని, ప్రవల్లిక చుక్కల, సురభి విజయ్, బ్యాంకు శ్రీనివాస్, సమీర్, మాణిక్ రెడ్డి, రాజ్ తిరందాస్, గాయత్రి భార్గవి, మీనా కుమారి, లావణ్య రెడ్డి, ఇంటూరి వాసు, జబర్దస్త్ సద్దాం, నీలా ప్రియ, యోగి ఖత్రి తదితరులు టెక్నికల్ టీమ్ మ్యూజిక్ : అనుప్ రూబెన్స్ ఎడిటర్ : జి. అవినాష్‌లిరిక్స్ : కాసర్ల శ్యాం, వనమాలి, కళ్యాణ్ చక్రవర్తి, కొరియోగ్రఫీ భాను, జీతుప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్‌స్టైలిస్ట్ : శ్రీజ రెడ్డి చిట్టిపోలు, సిరి చందనసినిమాటోగ్రఫీ : కృష్ణ ప్రసాద్.

## 'హైలెస్సో' పవర్‌ఫుల్ ఫస్ట్‌లుక్



సుడిగాలి సుధీర్‌గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. దసరా సందర్భంగా సుధీర్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇంటెన్స్ అండ్ డివైన్ వైబ్ తో వున్న పోస్టర్ అదిరిపోయింది. ఫస్ట్‌లుక్ కి సోషల్ మీడియాలో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటించగా, ప్రముఖ కన్నడ నటి అక్షరగౌడ కీలక పాత్రలో కనిపించనున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.

యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, చింతా శ్రీనివాస్ రైటర్. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: సుధీర్ ఆనంద్, శివాజీ, నటాషా సింగ్, నక్ష శరణ్, అక్షర గౌడ, మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య.

## 'ఓ చెలియా' నుండి మెలోడీ పాట విడుదల



అందమైన ప్రేమ కథలకు ఆడియెన్స్ నుంచి ఎప్పుడూ సపోర్ట్ లభిస్తూనే ఉంటుంది. ఓ అద్భుతమైన ప్రేమ కథతో ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్న చిత్రం ఓ చెలియా. నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు.

ఇప్పటికే సినిమాకు సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్, సాంగ్స్, టీజర్ ఇలా అన్నీ కూడా సోషల్ మీడియాలో బాగానే ట్రెండ్ అయ్యాయి. ఇక తాజాగా మరో మెలోడీ సాంగ్‌ను టీం రిలీజ్ చేసింది. హీరోనవీన్ చంద్ర చేతులు మీదుగా కొంచెం కొంచెంగా అంటూ సాగే మెలోడీ పాటను టీం విడుదల చేయించింది. ప్రస్తుతం ఈ పాట శ్రోతల్ని ఎంతో ఆకట్టుకుంటోంది. ఎంఎం కుమార్ బాణీ వినడానికి ఎంతో శ్రావ్యంగా ఉంది. సుధీర్ బగాడి సాహిత్యం అయితే అందరికీ అర్థమయ్యేలా ఉంది. వాగ్దేవి, మనోజ్ పాడిన ఈ యుగళ గీతం, వారి గాత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య ఎంత ఘాడమైన ప్రేమ అల్లుకుని ఉందో అర్థం అవుతోంది. ఇక ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, ఓ.. చెలియా నుంచి మంచి మెలోడీ సాంగ్‌ను రిలీజ్ చేశాను. కొంచెం కొంచెంగా అంటూ సాగే ఈ పాట అందరినీ ఆకట్టుకునేలా ఉంది. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

## ఓంకార్ రాజుగారి గది 4 'శ్రీచక్రం" అనౌన్స్‌మెంట్

మిరాయ్ భారీ విజయం తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మరో



సినిమాటిక్ స్పెక్టికల్ రాజుగారి గది 4: "శ్రీచక్రం"తో రెడీ అవుతోంది. రాజుగారి గదిని కల్ట్ హారర్‌కామెడీ ఫ్రాంచైజీగా మార్చిన విజనరీ ఫిల్మ్ మేకర్ ఓంకార్ దర్శకత్వం వహిస్తున్న ఈ నాల్గవ భాగం ఈ సిరీస్‌ను నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. దసరా శుభ సందర్భంగా ఈరోజు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని అనౌన్స్ చేసింది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఎర్రటి చీరలో ఒక మహిళ, ఉగ్రమైన, దైవిక కాళిని గుర్తుచేసే దేవత విగ్రహం ముందు ఎగురుతోంది. ఈ అద్భుతమైన ఇమేజరీ పవిత్రమైన, అతీంద్రియాల మధ్య సాగే చిత్రానికి టోన్ సెట్ చేస్తుంది. "ఎడివైన్ హర్రర్ బిగిన్స్" అనే పవర్ ఫుల్ ట్యాగ్‌లైన్‌తో శ్రీచక్రం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. గ్రాండ్ విజువల్స్, ఎస్ఎస్ థమన్ పవర్ ఫుల్ మ్యూజిక్, ఓంకార్ సిగ్నేచర్ స్టోరీ టెల్లింగ్‌తో, శ్రీచక్రం యూత్, కుటుంబ ప్రేక్షకులను అలరించే మాస్ థియేట్రికల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. పురాణ విశ్వాసాలు, హిడెన్ సీక్రెట్స్, మరచిపోయిన వారసత్వాలపై ఆధారంగా రూపుదిద్దుకున్న డివైన్ హారర్‌కామెడీ శ్రీచక్రం. ప్రత్యేకమైన అనుభూతిని అందించేందుకు ఈ చిత్రం సిద్ధమైంది. ఇది ఆధ్యాత్మిక యాత్రలా సాగుతూ, మిస్టిసిజంతో నిండి, సస్పెన్స్ థ్రిల్స్, మాస్ హ్యూమర్ మూమెంట్స్ తో ఎంటర్‌టైన్ చేసే గొప్ప అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్ కాగా, అజ్జు మహాకాళి డైలాగ్ రైటర్. ఆర్‌జిజి4 –శ్రీచక్రం భయపెట్టే క్షణాలు, నవ్వించే సన్నివేశాలు, భక్తి, భయం కలిసి మరిచిపోలేని హారర్ అనుభవాన్ని ఇవ్వనుం ఎందుకంటే ఒకసారి 'శ్రీచక్రం' తెరుచుకున్నాక దాన్ని మూయడం అసాధ్యం. ఈ చిత్రం దసరా 2026కి థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'సీమంతం' టీజర్ రిలీజ్

'సిమంతం' టీజర్‌ను ప్రముఖ దర్శకుడు తేజ విడుదల చేశారు. ఇది ఓ క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.

గర్భిణీ మహిళలపై హత్యలు. అనే మూడుతో కథ సాగనుందని టీజర్ సూచిస్తోంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం సుధాకర్ పాణి. వహించారు. వజ్రయోగి, శ్రేయ భారతి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నిర్మాత ప్రశాంత్ టాటా, సహ నిర్మాత గాయత్రి సౌమ్య గుడిసేవ. సంగీతాన్ని ఎస్. సుహాస్ సమకూర్చారు. తేజ. మాట్లాడుతూ ,బీజీఎం, విజువల్స్ చాలా ఇంటెన్స్‌గా ఉన్నాయి. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ చాలా బాగా ఉన్నాయి అన్నారు. సినిమా త్వరలో విడుదల కానుంది, మూవీ: 'సిమంతం' మూవీ కాన్సెప్ట్ :సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్. తారాగణం హీరో : వజ్రయోగి ,హీరోయిన్ : శ్రేయభర్తి తదితరులు. టెక్నికల్ టీం: డైరెక్టర్ : సుధాకర్ పాణి, బ్యానర్ : టీఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ ప్రొడ్యూసర్: ప్రశాంత్ టాటా, సహ నిర్మాత: గాయత్రీ సౌమ్య గుడిసెవా, డీఓపీ : శ్రీనివాస్ విన్నకోట ఎడిటర్: అమర్ రెడ్డి ,మ్యూజిక్: ఎస్. సుహాస్‌ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: వీరవల్లి శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ : వీరవల్లి మురళీకృష్ణ.



## ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'సంతాన ప్రాప్తిరస్తు '

యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" మూవీతో స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ సింగర్‌గా మారారు. ఈ చిత్రంలో ఆయన అనుకుందొకటిలే. పాటను పాడటం విశేషం. "సంతాన ప్రాప్తిరస్తు" చిత్రంలో గర్భగుడి వెల్‌నెస్ సెంటర్ నిర్వహించే డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ నవ్వులు పంచనున్నారు. తన దగ్గరకు చికిత్స కోసం వచ్చిన కథానాయకుడికి ధైర్యం చెబుతున్న సందర్భంలో డాక్టర్ భ్రమరం పాత్ర నేపథ్యంగా ౖఅనుకుందొకటిలే.. పాటను ఆకట్టుకునేలా రూపొందించారు. అనుకుందొకటిలే.. పాట ఎలా ఉందో చూస్తే అనుకుందొకటిలే అయ్యిందొకటిలే,




అయిపోలేదులే, గేరే మార్చులే, భ్రమరం ఫార్ములా ఫెయిలే అవదులే, కళ్లే మూసుకో, నన్నే నమ్ముకో అంటూ వినోదాత్మకంగా సాగుతుంది పాట. ఈ పాటను సునీల్ కశ్యప్ కంపోజ్ చేయగా, బాలవర్ధన్ లిరిక్స్ అందించారు. వెన్నెల కిషోర్ ప్రొఫెషనల్ సింగర్‌లా పాడి ఆకట్టుకున్నారు. విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. .

## 'డ్యూడ్' హై ఎనర్జీ ఫన్ ట్రాక్ సింగారి సాంగ్ రిలీజ్



వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'పేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. రీసెంట్‌గా విడుదలైన బూమ్ బూమ్, బాగుందు పో సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మ్యూజిక్ ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి థర్డ్ సింగిల్ సింగారిసాంగ్‌ని రిలీజ్ చేశారు. ఈ పాటను స్వయంగా సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ స్వరపరచి పాడారు. ఎనర్జిటిక్ బీట్స్, క్యాచి లిరిక్స్, యూత్ ఎనర్జీ ఈ సాంగ్ ని ఒక ఫన్ ప్యాకేజ్‌లా మార్చేశాయి. రామజోగయ్య శాస్త్రి రాసిన ఆకట్టుకునే లిరిక్స్ సాంగ్‌కి అదనపు ఉత్సాహం తీసుకొచ్చింది. ఫన్ ఫుల్ గా వినిపించే ఈ ట్రాక్ అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రదీప్ అద్భుతమైన కామిక్ టైమింగ్‌తో సాగే సన్నివేశాలు పాటకు మరింత మజాను తెచ్చాయి. సాయి అభ్యంకర్ తన ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్ మ్యూజిక్ తోనే మంచి ఇంప్రెషన్ క్రియేట్ చేశాడు. ఇప్పటికే అన్ని భాషల యువతరంలో సాంగ్స్ పాపులర్ అవుతున్నాయి.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని నికేత్ బొమ్మి, ఎడిటర్ భరత్ విక్రమన్, ప్రొడక్షన్ డిజైనర్ లతా నాయుడు. డ్యూడ్ అక్టోబర్ 17న దీపావళి సందర్భంగా, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# టీచింగ్ లో ప్రయోగాత్మక మార్పులు..

ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆమె. కానీ గది తరగతి తీరుతెన్నులు మార్చా లనుకున్నారు. అందుకని బోధించడమే కాదు, బోధన పద్ధతులనీ నిర్ణయిస్తున్నారు. టీచింగ్ రంగంలో ప్రయోగాత్మక మార్పులను తీసుకొస్తున్నారు డాక్టర్ గాయత్రీ నరసింహన్. ఎవరీమె...

ఆ మార్పులేంటి అంటే..

ఒకరోజు పాపని తీసుకురావడానికి స్కూలుకి వెళ్లారు గాయత్రి అక్కడ 'మీ బాబుని స్కూల్లో చేర్చుకోలేం. మిగతా పిల్లలు ఇబ్బంది పడతారు. ఆటిజం వాళ్లకోసం ప్రత్యేక స్కూళ్లు ఉంటాయి. వాటిలో చేర్చండి' అంటూ ఓ పిల్లాడి తల్లిదండ్రులతో సిబ్బంది చెప్పడం విన్నారామె. తీరా తన పాప మాత్రం ఆ బాబుతో చక్కగా కలిసిపోవడం, తనకు అర్థమయ్యేలా వివరించడం చూసి ఆలోచనలోపడ్డారామె. తనది చెన్నై. ఆ సంఘటన తరవాత అలాంటి పిల్లలకు సాయపడాలని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి రాజీనామా చేసి, సైకాలజీ, స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులు, దానిలోనే పీహెచ్‌డి, యోగాలో సర్టిఫికేషన్, సెన్సరీ థెరపీ, బిహేవియరల్ మేనేజ్‌మెంట్ కోర్సులు చేశారు. ఆమె లక్ష్యం... అందరికీ సమానంగా విద్య అందాలంటే! తెలివితేటలు, నైపుణ్యాల ఆధారంగా విద్యార్థులను వేరుచేసి బోధించే విధానానికి ఆమె వ్యతిరేకం. అందుకే అందరూ ఒకేచోట నేర్చుకునేలా 'గురుకులం' తరహా విద్యావిధానంపై పుస్తకాన్ని రచించారు.


ఈ విధానంపై అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లూ నిర్వహించారు. ఫిలాసఫీ సెంటర్లు ప్రారంభించి.. టీచర్లు అమ్మానాన్నలు, సంరక్షణకులకు స్పెషల్ పిల్లలతో వ్యవహరించాల్సిన తీరు మీద శిక్షణనీ ఇస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్, ఒమన్ డౌన్ సిండ్రోమ్ అసోసియేషన్, యూఎస్‌ఎలోని 'వియ్ ఎంబ్రాస్' సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. 2021లో ఎడిహెచ్‌డి, ఆటిజం ఉన్న పిల్లలకోసం భారత్, దుబాయ్, అమెరికాల్లో 'పరిక్రమ ఒకేషనల్ ఇన్‌స్టిట్యూట్'ని ప్రారంభించారు. వాళ్లకి 22 రకాల సిల్క్ ఆధారిత కోర్సులు నేర్పిస్తున్నారు. ఈ క్రమంలో ఎంతోమంది పిల్లలు విద్య, ఉద్యోగ జీవితాల్లో రాణించేలా చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అవార్డులెన్నో అందుకున్నారు. తాజాగా చెగ్. ఆర్గ్ నిర్వహించే గ్లోబల్ టీచర్ ప్రైజ్ పోటీలో పాల్గొని, తుది జాబితాలోకి చేరుకున్నారు. విజయం సాధించలేకపోయినా ఆమె కృషి మాత్రం అంతర్జాతీయ స్థాయిలో ఎంతోమంది టీచర్లలో స్ఫూర్తిని


గాయత్రి

# వరి ధాన్యంతో విభిన్న ఆభరణాలు !

ఈ తరం అమ్మాయిలు ఫ్యాన్సీ నగలపై ముచ్చటపడుతున్నారు. అయితే ఇందుకు పసిడి ధరలు పెరిగిపోవడమొక్కటే కారణం కాదు.. మోడ్రన్‌గా కనిపించాలన్న అమ్మాయిల ఆరాటం వీటికి డిమాండ్ పెరిగేలా చేస్తోంది. ఇలా మగువల అభిరుచుల్ని దృష్టిలో పెట్టుకొని విభిన్నమైన ఫ్యాషన్ జ్యుయలరీని మార్కెట్లోకి తీసుకొస్తున్నారు. ఆ కోవకే చెందుతారు కోల్‌కత్తా డిజైనర్ పుతుల్ దాస్ మిత్ర. వరి ధాన్యంతో విభిన్న ఆభరణాలు తయారు చేసిన ఆమె.. దేశంలోనే కాదు.. విదేశాల్లోనూ పాపులారిటీ సంపాదించుకున్నారు. మరోవైపు.. తనకొచ్చిన ఈ కళను తోటి మహిళలకు పరిచయం చేస్తూ వారికీ స్వయం ఉపాధి మార్గాలను చూపిస్తున్నారు. దాదాపు పాతికేళ్లుగా ఈ నగల తయారీలో నిమగ్నమైన ఆమెకు.. అసలు ఈ ఆలోచన ఎలా వచ్చిందో తెలుసుకుందాం ..

**ఆ సంప్రదాయంతోనే..!** పుతుల్‌ది వ్యవసాయాధారిత కుటుంబం. ఏటా వారి పంట చేతికి రాగానే ఆ ధాన్యంతో మాలలు తయారుచేసి దేవతా మూర్తులకు సమర్పించడం వారి కుటుంబ సంప్రదాయం. చిన్నతనం నుంచి ఇది తనకెంతో ఆసక్తి కలిగించేదని చెబుతోంది పుతుల్. మా పొలంలో వివిధ రకాల వరి ధాన్యపు పంటల్ని పండించే వాళ్లం. అందులో గోవింద్ భోగ్ అనే వరి ధాన్య రకం ఒకటి. ఈ రకానికి చెందిన వారి గింజలతో మాలలు తయారుచేసి ఏట లక్ష్మీ పూజ రోజున అమ్మవారికి సమర్పించే వాళ్లం. పూల మాలలతో పోల్చితే ఇవి ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. ప్రతి ఏడాదీ క్రమం తప్పకుండా పాటించే ఈ సంప్రదాయం నా ఆసక్తిని కలిగించేది. నేనూ మా కుటుంబంతో కలిసి ఈ మాలల తయారీలో పాలుపంచుకునేలా అప్పట్నుంచి వరి గింజలతో వివిధ రకాల ఉత్పత్తులను తయారుచేయాలన్న ఆసక్తి పెరిగింది. దీంతో ఈ ధాన్యంతో రాఖీలు తయారుచేయడం మొదలు పెట్టా. నా మనసులో వచ్చిన ఆలోచనలతోనే వినూత్నంగా రాఖీలు తయారుచేసి. మా కుటుంబ సభ్యులు, బంధువులకు పంపించేదాన్ని. అవి వాళ్లకెంతో నచ్చేవి.. అంటూ



తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంది డిజైనర్.

**అదే టర్నింగ్ పాయింట్ !** తన మనసులో మెదిలిన ఆలోచనలకు పదును పెడుతూ వరితో విభిన్న హ్యాండీక్రాఫ్ట్స్ తయారు చేసేది పుతుల్. ఈ క్రమంలోనే నగల తయారీకి శ్రీకారం చుట్టిన ఆమె.. ముందుగా మెడలో వేసుకోవడానికి వీలుగా చిన్న చిన్న చెయిన్స్ రూపొందించేది. వీటిని తన స్నేహితులు, బంధువులకు ప్రత్యేక సందర్భాలలో బహుమతిగా ఇచ్చేది. 'చిన్న చెయిన్స్‌తో మొదలు పెట్టి.. చెవి దిద్దులు, ఇయర్రింగ్స్, నెక్‌పీసెస్ దాకా.. విభిన్న ఆభరణాలు తయారుచేశా. వీటిని 2000లో కోల్‌కతాలో జరిగిన ఓ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ప్రత్యేకంగా, ఆకట్టుకునేలా ఉండటంతో చాలామంది వీటిని కొనుగోలు చేశారు. దాంతో నాలో ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. ఇలాంటి నగలు మరిన్ని తయారు చేయాలనుకున్నా.. 2002లో రాష్ట్రస్థాయి అవార్డు కూడా వచ్చింది. ఆపై దీన్నే కెరీర్‌గా మార్చుకోవాలని నిర్ణయించుకున్నా. ఇలా గత పాతికేళ్లుగా వరి ఆభరణాల తయారీలో నిమగ్నమయ్యా.. అంటోన్న పుతుల్.. దేశంలో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా అక్కడ తన ప్యాడీ జ్యుయలరీని ప్రదర్శించేది. ఫలితంగా ఆమె నగలకు ఆదరణ లభించడంతో ఇక వెనుతిరిగి చూడలేదామె.

**విదేశాలకూ.. మా నగలు!** ఇలా ఎగ్జిబిషన్లలోనే కాదు.. ఆపై ఆన్‌లైన్‌లోనూ తాను తయారుచేసిన వారి ఆభరణాలను విక్రయించడం మొదలు పెట్టింది. దానితో విదేశీయుల దృష్టీ ఈమె నగల పై ప్రస్తుతం దేశంలోనే కాదు.. చైనా, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా వంటి దేశాల కూ తన ప్యాడీ జ్యుయలరీని ఎగుమతి చేస్తోంది. పుట్టింట్లో మా నాన్న, పెళ్లయ్యాక మావారు నన్ను ఈ ఆభరణాల తయారీలో ప్రోత్సహించారు. ప్రస్తుతం వరి ధాన్యాల తో సింపుల్ నగల దగ్గర్నుంచి భారీ ఆభరణాల వరకు.. విభిన్నంగా తయారుచేస్తున్నా.. కొన్నింటికి రాళ్లు, బీడ్స్, నవరత్నాలతో హంగులద్దుతున్నా. అంతేకా సంగీత్, మెహెందీ వంటి పెళ్లి వేడుకల కోసం ప్రత్యేకమైన బ్రైడల్ జ్యుయలరీని వినియోగదాకెల అభిరుచులకు అనుగుణంగా తయారుచేస్తున్నా. వరి ధాన్యానికి అక్రిలిక్ రంగులు వేసి.. జ్యుయలరీనీ రూపొందించారు. ఇలా ఈ నగల తయారీలో సహజసిద్ధమైన మెటీరియల్ వాడుతున్నాం. చిన్నారులు మొదలు వృద్ధుల దాకా.. ఏ వయసు వారైనా వీటిని ధరించే ఫ్యాషనబుల్గా కనిపించేయచ్చు. పైగా ఈ నగల్ని నీటితో శుభ్రం చేసినా, వాతావరణంలో మార్పులొచ్చినా నాణ్యత కోల్పోవు.. ఏళ్ల తరబడి మన్నుతాయి! అంటూ

# హాబీ కార్నర్ ఉందా?



**జీవితం ఎప్పుడు పరుగు తీస్తూనే ఉంటుంది. ఆ వేగాన్ని నియంత్రించే శక్తి హాబీలకు ఉంటుంది. వీటితో బాహ్య ప్రపంచానికి దూరంగా మనదైన ప్రపంచానికి దగ్గరగా వెళ్లొచ్చు. వీటికోసం ఇంట్లో చోటు కూడా ఉండాల్సిందే!**

**పుస్తక పఠనం...** మాట్లాడండి పరీక్షల కోసం సిద్ధం అవుతున్నట్టుగా కాకుండా హాయిగా కూర్చొని చదవాలి. చేరబడేందుకు వీలైన కుర్చీని ఎంచుకోండి ఒక సాఫ్ట్ పిల్లో పెట్టుకోండి సాయంత్రాలు చదివేందుకు రీడింగ్ ల్యాంప్ పుస్తకాలు పెట్టుకోవడానికి వీలుగా ఒక చిన్న టేబుల్ ఉండాలి. ఆ టైంలో స్క్రీన్‌లకు దూరంగా ఉండండి. మీరు, మీ పుస్తకం, మీ సమయం అన్నట్లుగా సాగిపోండి.

**ఆనందంతో అల్లుకుపోండి ...** ఆహ్లాదకరమైన వాతావరణం, సుతిమెత్తని దారాలు, సృజనాత్మక ఆలోచనలు... అల్లికలకు కావాల్సిన వస్తువులను బాస్కెట్‌లో పెట్టుకుని ఒక దగ్గర కూర్చోండి. మీ చేతులతో ఒక దాన్ని సరిగ్గా ఉండేంత సంతృప్తి మరెందులోనూ దొరకదు.

**రంగులు అద్దండి..** మీలోని పెయింటింగ్ నైపుణ్యాన్ని బయట పెట్టడానికి ఒక స్టూడియో లాంటిదేమీ అవసరం లేదు. ఒక కిటికీ పక్కగా టేబుల్ని వేసుకోండి, రంగులూ, బ్రష్లూ తీసుకొని రంగుల ప్రపంచంలో విహరించండి. ప్రొఫెషనల్ పెయింటరే కానక్క వచ్చినట్లు వేస్తూ పోండి. ఇక్కడ కచ్చితత్వంకంటే ఆనందం ముఖ్యం మడత బెట్టండి,, టేబుల్, నోట్‌బుక్ సిజర్స్ కొన్ని తెల్ల కాగితాలు, ఇంకొన్ని రంగు కాగితాలు పదిహేను నిమిషాలు మీ ఆలోచనల్ని కాగితంపైన పెట్టండి. నియమాలంటూ లేవు. □

# భలే బ్లూరైస్

పలావ్, బిర్యానీ, ఫ్రైడ్స్... ఇలా చాలా వెరైటీలు మనం నిత్యం చేసేవే ఈసారి శంఖుపూలతో ఈ బ్లూరైస్ చేసి చూడండి. నెయ్యి సువాసనతో ఘుమఘుమలాడి పోయే దీ తిన్నవారు మళ్లీ మళ్లీ కావాలనడం పక్కా!




**కావాల్సినవి:** బాస్మతి బియ్యం1 కప్పు, శంఖు పువ్వులు10, ఉల్లిపాయలు2, పచ్చిమిర్చి3, తుడా వెల్లుల్లిఅరచెంచా, నెయ్యిచెంచా, నూనె చెంచా, దాల్చిన చెక్క చిన్న ముక్కలు రెండు, లవంగాలు 4, యాలకులు 2, పుదీనాపావుకప్పు, సరిపడా, కొత్తిమీరపావు.

**తయారీ:** బియ్యాన్ని అరగంట సేపు నానబెట్టుకోవాలి. శంఖుపువ్వులను శుభ్రంగా కడుక్కోవాలి. కడాయిలో నీళ్లు పోసి కాస్త మరిగాక ఆ పూలను వేసుకోవాలి. రెండు నిమిషాలు మరగనిచ్చి, అందులోంచి పువ్వులను తీసేయాలి. మరో కడాయిలో నెయ్యి, దాల్చినచెక్క, లవంగాలు, యాల ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, వెల్లుల్లి వేసి కలపాలి. ఊడికిన తరవాత శంఖుపువ్వుల నీళ్లు పోసి నానబెట్టిన బియ్యాన్ని వేసి, ఉప్పు వేసి మొత్తం ఒక్కసారి కలపాలి. పైన కొత్తిమీర, పుదీనా త వేసి మూతపెట్టుకోవాలి. బియ్యం ఊడికిపోతే శంఖుపువ్వుల రైస్ సిద్ధం. □



## కొబ్బరి పీచు పారేస్తున్నారా ?

కొబ్బరి కాయలతోపాటే వచ్చే పీచుని పారేస్తున్నారా? పాత్రలు తోమడానికి స్టీల్ స్క్రబ్బర్ కన్నా కొబ్బరి మీచు సౌకర్యంగా ఉంటుంది. ప్లాస్టిక్ స్క్రబ్బర్‌తో పోలిస్తే పర్యావరణహితం కూడా. ఇత్తడి పాత్రలో



కొబ్బరి పీచును ప్రొట్టులా చేసి వేసి అందులో కొద్దిగా కర్పూరం వేసి మండిస్తే ఇంట్లో దుదర్వా సనలు దూరమవుతాయి. దోమల బెడదకూడా ఉండదు. . నరిసిన జుట్టుకు ఇది డైలా కూడా ఉపయోగపడుతుంది. ఒక పాత్రలో కొబ్బరి పీచు వేసి నల్లగా మరేంతవరకూ వేయించుకోవాలి. తర్వాత దాన్ని మెత్తగా పొడిగా చేసుకుని అందులో కొబ్బరి నూనె ఆవనూనె వేసి ప్లేస్ట్‌గా చేసుకుని రంగు మారుతుంది. కొంతమంది ఆర్థరైటిస్ కారణంగా బాధపడు తుంటారు. అలాంటి వారికి కొబ్బరి ఔషధంలా పనిచేస్తుంది. ఈ పీచుతో టీ తయారు చేసుకొని తాగడం వల్ల దీనిలో ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పులను నయం చేస్తాయి. □

# స్టోరేజ్ 'గర్ల్ డాల్స్'



సాధారణంగా ఇంట్లో చిన్న చిన్న వస్తువులను ఉంచటానికి స్టోరేజ్ బాక్సులను వాడుతుంటాం. ఇది ఒకప్పటి పద్ధతి. ఇప్పుడు అంతా కళాత్మకంగా ఉండేలా చూస్తున్నారు. చాలామంది. అందుకే, స్టోరేజ్ కోసం రకరకాల గృహాలంకరణ వస్తువులను తెచ్చేస్తున్నారు. అలాంటి వాటిలో ఒక్కటే ఈ ట్రెండీ 'గర్ల్ డాల్స్' పెన్నులు, మేకప్ వస్తువులు, పండ్లు, రిమోట్లు... ఉంచే స్టోరేజ్ లాగానే కాదు, పూల కుండీలుగా, బుక్ హోల్డర్లుగానూ వాడుతున్నారు. లివింగ్ రూమ్, వంటగది, రీడింగ్, ఆఫీస్ రూమ్‌లలో అందంగా సర్దేస్తున్నారు. సృజనాత్మకత ఉట్టిపడే ఈ డాల్స్ ఇంటికి నూతన అందాన్ని తెస్తాయి. బహుళ ప్రయోజనాలున్న ఈ క్యూట్ డాల్స్ స్నేహితులకూ, బంధువులకూ బహుమతిగా ఇవ్వడానికి బావుంటాయి. ప్రయత్నించండి.









# సంకల్పబలం

ఒక ఊరిలో ఓ జ్యోతిష్కుడు ఉండేవాడు. ఆయన జాతకం చెప్తే కచ్చితంగా జరుగుతుందని ప్రజల నమ్మకు. ఓరోజు చీకటి పడ్డాక ఒక రైతు ఆయన దగ్గరికి వెళ్లాడు. తన జాతకం చూపించి భవిష్యత్తు ఎలా ఉందో చెప్పమన్నాడు. దాన్ని చూసిన జ్యోతిష్కుడు నిర్ఘాంతపోయాడు. రైతు జీవితం కొన్ని గంటల్లో ముగియనున్నది. రెండు గండాలు చూపిస్తున్న ఆ జాతకం ద్వారా అతనికి. ఆ విషయం అతనికి చెప్పలేక మరుసటిరోజు రమ్మని చెప్పాడు జ్యోతిష్కుడు. దాంతో రైతు తిరిగి వెనక్కి వెళ్తుండగా వర్షం మొదలైంది. తడిచిపోకుండా ఓ పాడుపడిన ఆలయంలోకి వెళ్లాడు. అక్కడ ఓ పెద్ద శివలింగం ఉంది. 'అయ్యో! ఇక్కడ దీపమైనా లేకుండా ఉందే అని విచారించాడు. తాను ఎలాగైనా ఆ గుడిని బాగు చేయాలని నిర్ణయించుకున్నాడు. గుడి నిర్మించాక మహా కుంభాబిషేకం చేయిస్తే ఇంకా బాగుంటుందని మనసులోనే అనుకున్నాడు. అదే సమయంలో ఏదో అలికిడి వినబడి వెనక్కి తిరిగి చూసేసరికి ఓ పాము పడగవిప్పి కాటు వేయడానికి సిద్ధంగా ఉండటం కనిపించింది. భయంతో ఒక్క ఉదుటున పరుగెత్తి గుడి బయటికి వెళ్లాడు. అప్పుడే ఓ పెద్ద మెరుపుతో పిడుగుపడి గుడి మొత్తం నేలమట్టమైంది. రైతు చాలా భయపడి.. 'పాము కనిపించడం మంచిదైంది. లేదంటే గుడి గోపురం నా మీద పడేది' అనుకొని ఇంటికి చేరుకున్నాడు. మర్నాడు జ్యోతిష్కుని దగ్గరికి వెళ్లాడా రైతు. అతణ్ణి చూసి ఆశ్చర్యపోయిన జ్యోతిష్కుడు. 'ఇదెలా సాధ్యం!' అనుకుని, ఏం జరిగిందో చెప్పమని రైతుని ప్రశ్నించాడు. రైతు చెప్పినదంతా విని... ఓహో! నువ్వు గుడిని బాగుచేయాలి అని తీసుకున్న నిర్ణయమే నిన్ను కాపాడుతుంది. మంచి పని చేయాలనే సంకల్పం ఉంటే ప్రకృతి కూడా మనకు సహకరిస్తుంది అని అన్నాడు. □



ఆధ్యాత్మికం

# పిల్లల బొమ్మలు పరిశుభ్రంగా..

**పాపాయి పుట్టిందన గానే...** తనకోసం బోలెడు బొమ్మలు తెచ్చేస్తాం. ఖరీదైన లోషన్లూ, క్రీములు కొని రాస్తాం. జ్యూసు, పాలు, నీళ్లు... తాగడానికి ప్రత్యేకంగా సీసాలు పెడతాం. అంతా బాగుంది కానీ, అన్నీ మంచివేనా? అంటే కాదనే చెబుతున్నాయి పలు అధ్యయనాలు. ఇవన్నీ హానికారక రసాయనాలతో తయారవుతున్నాయనీ, పసివాళ్లకు హానిచేస్తాయనీ వైద్యులూ హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వీటి వినియోగంతో చర్మ, నాడీ సంబంధిత సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శాస్త్రీయ పరిశోధనలు, అందుబాటులో ఉన్న సమాచారం, పెరిగిన అవగాహన... కారణాలు పిల్లల వస్తువులు విషపూరిత మవుతున్నాయన్న విషయం అందరిలోనూ ఆందోళన కలిగిస్తుంది. పాలకోసమో, నీళ్లకోసమో వాడే ప్లాస్టిక్ బేబీ బాటిళ్లలో బిస్ఫినాల్ ఎ(బీపీఈ) ఉంటుంది. ఇది వేడి ద్రవపదార్థాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇక, బుజ్జాయిలకు బాడీకేర్ ఉత్పత్తులంటూ ప్రత్యేకంగా అమ్మినా సరే... అందులోనూ సల్ఫేట్లూ, పారాబెన్లూ పుష్కలంగా ఉంటున్నాయట డైపర్లు, టాల్కం పౌడర్లూ మినహాయింపు కాదు. ఏ వస్తువైనా కొనేటప్పుడే లేబుల్ని సరిచూసుకోవాలి. బేబీ ఆయిల్స్‌కు ప్రత్యామ్నా యంగా సహజ నూనెలు, డైపర్లకు బదులుగా కాటన్ లంగోటీలు... స్థిరిస్తే సరి. ఈ సూత్రాన్ని బొమ్మలు కొనేట ప్పుడూ మరిచిపోవద్దు. వాటిలో లెడ్, థాలెట్స్, బీపీఏ, పీవీసీ... వంటి హానికారక రసాయనాలు ఎక్కువగా ఉంటున్నాయి. ప్లాస్టిక్ బాటిళ్లను వినియోగించకుండా... స్టీల్, గాజు రకాలను ఎంచుకోండి. అలానే, ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా రెండు సార్లు శుభ్రం చేశాకే. □



# పొట్ట తగ్గట్లేదంటే ?

గతంలో ఎంత సన్నగా, నాజూగ్గా ఉన్నా... ఉద్యోగంలో చేరాక, పిల్లలు పుట్టాక పొట్ట మాత్రం బయటకు తన్నుకొచ్చేస్తుంది. లావుగా లేకపోయినా దీని బాధ మాత్రం తప్పదు. నడుము చుట్టూ పేరుకుపోయిన ఈ కొవ్వు తగ్గించుకోవడానికి డైట్‌లో మార్పులు, వ్యాయామాలు అంటూ ఎన్నెన్నో చేస్తాం. అయినా తగ్గదే! ఎందుకబ్బా అని ఎప్పుడైనా ఆలోచించారా? తిండి, వ్యాయామాలే కాదు... ఇంకా దీనిమీద ప్రభావం చూపే అంశాలు చాలానే! ఒత్తిడి ఉందా? దీనివల్ల శరీరంలో కార్టిసాల్ విడుదల పెరుగు తుంది. అంతేనా... శరీరానికి కొవ్వు నిల్వలు అవసరమన్న సూచన ఇస్తుంది. దీనితో పొట్ట పెరుగుతుంది. నిద్ర సరిగా పోతున్నారా? ఇదీ ప్రభావం చూపేదే నిద్రవేళలు తగ్గినప్పుడూ కార్టిసాల్ హార్మోను స్థాయులు పెరుగుతాయి. ఇది ఆకలిని పెంచే హార్మోన్లను పెంచుతుంది. దీంతో తిన్నాకా ఆకలేస్తుంది. అందుకని తీపి పదార్థాలు, చిరుతిళ్లంటూ ఏవో ఒకటి తింటుంటాం. ఇవి సమస్యను పెంచుతాయి. ఉదయమో... సాయంత్రమో తప్పక వ్యాయామాలు చేస్తారు. మంచిదే కానీ రోజు మొత్తంలో కుర్చీకే పరిమితం అవుతారు. ఇదీ. మెటబలిజంపై ప్రభావం చూపేదే. కాబట్టి, తిండి, వ్యాయామాలే కాదు... వీటిమీద దృష్టి పెట్టండి. ఒత్తిడి తగ్గించుకునే మార్గాలను చూసుకోండి నిద్రవేళలూ పాటించాలి. ముఖ్యంగా ఇలైనా ఆఫీసైనా... గుర్తుంచుకుని మరీ కదులుతూ ఉండండి. అప్పుడే మెటబలిజం బాగుంటుంది. ఆపై మీరు పాటించే ఆహార విధానాలు, వ్యాయామాలతో చక్కగా పొట్ట తగ్గుతుంది. □

## ఘనంగా అంకమ్మతల్లి, పోతురాజు దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



యద్దనపూడి, అక్టోబర్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మతల్లి, పోతురాజు దేవాలయంలో ఆదివారం ఘనంగా 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలయ నిర్వాహకులు బద్దుల బాబూరావు, సుబ్బాయమ్మ, బద్దుల సుబ్బారావు, లత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమాలను అలయ నిర్వాహకులు, గ్రామస్తులు పర్యవేక్షించారు.

## గురవయ్య మృతికి 'మర్రి' సంతాపం



యద్దనపూడి, అక్టోబర్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పల్నాటి గురవయ్య శనివారం స్వర్గస్తులైనారు. విషయం తెల్సుకొని వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్. అయనతోపాటు మానం సాంబయ్య, దుర్గారావు, మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కల్లూరి బుజ్జి, పల్నాటి వెంకటేశ్వర్లు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కాన్పులో రెండు దూడలు జననం



తాడేపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని కుంచనపల్లిలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఉన్న ఒంగోలు జాతి ఆవుకు ఆదివారం ఒకే కాన్పులో రెండు దూడలు జన్మించాయి. పశుసంవర్ధక శాఖాధికారులు ఈ విషయాన్ని పరిశీలించి, ఇటువంటి ఘటనలు చాలా అరుదుగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం రెండు దూడలు ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పారు. ఈ అరుదైన దూడలను చూసేందుకు గ్రామస్థులు రైతు నివాసానికి చేరుకున్నారు.

## నేడు స్వచ్ఛతా అవార్డుల ప్రదానం

బాపట్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త: పట్టణంలోని యం ఎస్ ఆర్ కళ్యాణ్ మండపం నందు జిల్లా ఇంచార్జి మంత్రి చేతుల మీదుగా స్వచ్ఛతా అవార్డులు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాడనికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టర్‌కార్యాలయంలో ఆదివారం కలెక్టర్ మాట్లాడుతూ 2025 జనవరి లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అములు పరిచిన స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో వివిధ విభాగాలలో



రాష్ట్ర మరియు జిల్లా స్థాయి లో అవార్డులను రాష్ట్ర ప్రభుత్వ అక్టోబర్ 2న ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లాకు ఒక్క అవార్డు, జిల్లా స్థాయి లో వివిధ విభాగాలలో 49 అవార్డులు రావడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు బాపట్ల పట్టణంలోని యం ఎస్ ఆర్ కళ్యాణ్ మండపం నందు (జమ్ములపాలెం రోడ్డు) జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి చేతుల మీదుగా ఈ అవార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అవార్డులు పొందిన అన్ని శాఖల అధికారులు హాజరై జిల్లా ఇంచార్జి మంత్రి చేతుల మీదుగా అవార్డులు స్వీకరించాలన్నారు. ఈ అవార్డు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, బాపట్ల పార్లమెంటు సభ్యులు ఎంపీ, ఎమ్మెల్సీలు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందురు పాల్గొని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి లో అవార్డులు పంపిణీ కార్యక్రమం జరుజితుందన్నారు.

## సూర్యలంక సముద్ర తీరంలో ప్రమాదానికి గురైన ఇద్దరి యాత్రికుల ప్రాణాలను రక్షించిన జిల్లా పోలీస్ సిబ్బంది

బాపట్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త: యాత్రికుల భద్రత కొరకు పటిష్ట చర్యలు తీసుకున్నాంపోలీస్ శాఖ సూచనలను యాత్రికులు తప్పనిసరిగా పాటించాలనిజిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూబాపట్ల జిల్లాలో సూర్యలంక సముద్ర తీరంలో యాత్రికుల రక్షణ కొరకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. బాపట్ల జిల్లాలో సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లకు ఇతర జిల్లాల నుండి రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. వారాంతాలలో, సెలవు దినాలలో యాత్రికులు సముద్ర తీరాలలో ఆహ్లాదకరంగా



గడపడానికి ఎక్కువ సంఖ్యలో వస్తుంటారన్నారు. దానికి అనుగుణంగా జిల్లా పోలీస్ లు, మెరైన్ పోలీసులతో సముద్ర తీరం వెంబడి యాత్రికుల రక్షణ కోసం పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలీస్ గస్తీని ముమ్మరం చేయడంతో పాటు, సముద్ర తీర ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. అడ్రసింగ్ సిస్టం ద్వారా యాత్రికులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. సముద్రం ఆటుపోట్లకు గురి అవుతున్న సమయంలో యాత్రికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలో మునిగి ప్రమాదాలకు గురికావద్దన్నారు. సముద్రంలో నిర్దిష్ట లోతులో ఎరుపు రంగు జెండాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ సూచించిన నిర్దిష్ట లోతులోనే యాత్రికుల సముద్రస్నానాలు అచరించాలన్నారు. పోలీస్ శాఖ హెచ్చరికలను ప్రతి ఒక్కరు పాటిస్తూ ఆహ్లాదకరంగా గడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు వెళ్లాలన్నారు.

**తీరంలో కొట్టుకుపోతున్న ఇరువురి ప్రాణాలు కాపాడిన పోలీసులు:**

సూర్యలంక సముద్రతీరానికి విహారయాత్రకు వచ్చిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇరువురు యాత్రికులు అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతుండగా అవుట్ పోస్టులో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్లు ఇరువురి యాత్రికుల ప్రాణాలు కాపాడి క్షేమంగా ఒడ్డుకు తీసుకొని వచ్చినారు. వివరాలలోకి వెళితే ఆదివారం సూర్యలం క సముద్ర తీరంలో వేరు వేరు ఘటనలలో సముద్రంలో మునిగిపోతున్న ఇద్దరు యాత్రికులను అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్లు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇరువురు యాత్రికులను రక్షించి ఒడ్డుకు తీసుకు వచ్చి ప్రథమ చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించినారు. పోలీస్ సిబ్బంది గజ ఈతగాళ్లు స్పందించిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులు, తోటి యాత్రికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాకు చెందిన 45 సంవత్సరాల వయస్సు గల బొడ్డు శ్రీను, నల్గొండ జిల్లా కు చెందిన 18 సంవత్సరాల వయస్సు గల కొట్టుల విగ్నేష్ లు తమ స్నేహితులు కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రకు సూర్యలంక సముద్రతీరానికి వచ్చి ఆహ్లాదకరంగా సముద్రంలో మునుగుతున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన అలలు తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతుండగా అక్కడే విధులలో ఉన్న అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజఈతగాళ్లు, మెరైన్ పోలీసులు వేగవంతంగా స్పందించి తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్లి యాత్రికుల ప్రాణాలను కాపాడినారు. తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా యాత్రికులను కాపాడేందుకు సముద్రంలోకి వెళ్లి వారిని రక్షించి ఒడ్డుకు చేర్చి ప్రథమ చికిత్స అందించి సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సూర్యలంక అవుట్ పోస్టులో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లలను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## 'వాహనదారులు పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలి'



పిట్టలవానిపాలెం, , అక్టోబర్5, ప్రభాతవార్త: ప్రతి వాహన దారులు తప్పని సరిగా వాహనానికి సంబందించిన సరైన ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ తెలిపారు. చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్ఐ శివకుమార్ ఆదివారం వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ఆదేశాల ప్రకారం వాహనాలను నడిపే ప్రతి వ్యక్తి తగిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.

## 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి : కలెక్టర్



నరసరావుపేట, అక్టోబరు 5 ప్రభాతవార్త : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఆదివారం జిల్లా ప్రజలను కోరారు. ఈ నెల 6వతేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలకు సంబంధించిన వివరాలను 1100 నెంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. అదే విధంగా తమ అర్జీలను మీ కోసం డాట్ ఏపి డాట్ జిఓవి డాట్ ఇన్ వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు జరుగుతుందన్నారు. గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించి స్లిప్పులను ప్రజలు తమ వెంట తీసుకురావాలని కలెక్టర్ కృతికాశుక్లా సూచించారు.

## డాక్టర్ గోపిరెడ్డిని సత్కరించిన వైకాపా నాయకులు

నరసరావుపేట, అక్టోబరు 5 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన కనకా పుల్లారెడ్డి నియమి తుల య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో నాయకులు



వారిని సత్కరించారు. డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీ కష్టంలో ఉన్న సమయంలో అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోనే అత్యధికంగా రాష్ట్ర పదవులను నాయకులకు లభించడం ఆనందంగా ఉందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాబోయే రోజుల్లో ఖచ్చితంగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి పదవులు అందుకున్న నాయకులు కృషి చేయాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా కోరారు.

## ఇచ్చిన హామీలను అన్నివర్గాలకు అందిస్తున్న సిఎం చంద్రబాబు : శౌరయ్య

నకరికల్లు, అక్టోబరు 5 ప్రభాతవార్త : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నూరుశాతం అమలు చేస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు



శౌరయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేసి వారికి మేలు చేసిన సిఎం చంద్రబాబునాయుడు ఆటో డ్రైవర్లకు అండగా నిలవడం గొప్ప విషయమన్నారు. లక్షల మంది ఆటో డ్రైవర్లకు నేరుగా వారి ఖాతాలలో ప్రభుత్వం రూ.15 వేల చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎటువంటి సాకులు చెప్పకుండా ప్రజలను ఆదుకునే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తుందన్నారు. ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలను సూపర్ సిక్స్ పథకాల రూపంలో అందిస్తూ మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. సమర్ధవంతమైన నాయకత్వానికి ప్రజల మద్దతు ఎల్లప్పుడు ఉండాలని ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలియజేశారు.

## కామెర్లను నిర్లక్ష్యం చేయొద్దు : డాక్టర్ ఐలా శ్రీనివాస్



నరసరావుపేట, అక్టోబరు 5 ప్రభాతవార్త : కామెర్లను నిర్లక్ష్యం చేయవద్దని శకుంతల హాస్పటల్ వైద్యులు డాక్టర్ ఐలా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆసుపత్రిలో కామెర్లకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కామెర్ల తీవ్రతను బట్టి ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ కామెర్లకు సంబంధించి అపోహలు ఉన్నాయన్నారు. నాటుమందులు ఈ జబ్బుకు తీసుకోవడం సరైన విధానం కాదన్నారు. అదే విధంగా చేతిపై కాల్పించుకొని అనారోగ్యాన్ని కొనితెచ్చుకోవద్దని సూచించారు. ఎటువంటి శాస్త్రీయత లేనటువంటి నాటుమందుల వలన లివర్, కిడ్నీ తీవ్రంగా ప్రభావితం అవుతాయని డాక్టర్ ఐలా శ్రీనివాస్ తెలిపారు. ఖచ్చితంగా కామెర్లను గుర్తించి వైద్యులను సంప్రదించాలని, వారి సూచనల మేరకు మాత్రమే చికిత్సను, మందులను తీసుకోవాలన్నారు. శాశ్వితంగా చేతులపై వాతలు ఉండిపోయే విధంగా నాటువైద్యం వైపు వెళ్ళవద్దని ఈ సందర్భంగా డాక్టర్ ఐలా శ్రీనివాస్ కోరారు.

## శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయానికి దాతల విరాళం

నరసరావుపేట, అక్టోబరు 5 ప్రభాతవార్త : పట్టణంలోని కోట సెంటర్ పులుపులవారివీధిలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మినృశింహస్వామి దేవాలయ రాతి నిర్మాణానికి ఆదివారం భక్తులు విరాళం అందజేశారు. నరసరావుపేట పట్టణానికి చెందిన మెడికల్ హోల్‌సేల్ వ్యాపారి అర్వపల్లి రామకోటి సుబ్బారావు - నాగేశ్వరి దంపతులు, వారి కుమారులు ఫణికుమార్, ఉమాశంకర్‌లు రూ.3,01,116లను విరాళంగా అందించారు. అదే విధంగా వజ్రానరసింహులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి సావిత్రమ్మ రూ.51,116లను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పులుపుల రాము, వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, బత్తుల విష్ణు, శివశ్రీను బాబు, మురళీ, శ్రీనివాసరావు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను, శేషవస్త్రాన్ని అందజేశారు.

## ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు



నరసరావుపేట, అక్టోబరు 5 ప్రభాతవార్త : ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను నవంబర్ 8,9 తేదీలలో జిల్లా స్థాయిలో పట్టణంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఆదివారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివరాలను కమిటీ సభ్యులు కొల్లి బ్రహ్మయ్య, షేక్.మస్తాన్‌షరీఫ్, కట్టా కోటేశ్వరరావు, అంజిరెడ్డి, గౌస్ తదితరులు వివరించారు. ఒకప్పటి విద్యార్థులే ప్రస్తుత ఉపాధ్యాయులు అని తెలిపారు. మొత్తం పది విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. శాస్త్రీయ నృత్యం, నాటికలు, దేశభక్తి గేయాలు, బుర్రకథలు, జానపద నృత్యం, కోలాటం, పద్యాలు, కవితలు, ఏకపాత్ర అభినయం వంటి విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. విద్యార్థులకు బోధన చేసే ఉపాధ్యాయులు తమలో ఉన్న ప్రతిభను మరోసారి ప్రదర్శించే వేదికగా సాంస్కృతిక పోటీలు జరుగుతున్నాయన్నారు. అంతరించిపోతున్న కలలను కాపాడుకునేందుకు బాలోత్సవ కమిటీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఈ పోటీలకు సంబంధించి 300 మందికి పైగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్నట్లు వివరించారు. పోటీలలో పాల్గొనేవారు అక్టోబర్ 26వతేదీన చివరి రోజు అని తెలియజేశారు. ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు విద్యాసంస్థల అధినేతలు కొల్లి బ్రహ్మయ్య, ఎం.ఆర్.శేషగిరిరావు, రాయల శ్రీనివాసరావు భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ఛలో విజయవాడను జయప్రదం చేయండి



పొన్నూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త: ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 7వ తేదీన తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్యాప్టో నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో వద్ద అందుకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. పిఆర్సీ కమీషన్‌ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి 30శాతం ప్రకటించాలని, నాలుగు పెండింగ్ డిఎలను మంజూరు చేయాలని మొత్తం 20 డిమాండ్ల సాధనకు నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ధర్నా చౌక్ వద్ద జరిగే నాయకులు జిల్లా ప్యాప్టో ఛైర్మన్ నరసింహారావు, వీరాంజనేయులు, సాయన్న, వెంకటేశ్వరరావు, ఫక్రుద్దీన్, సాయి కృష్ణ, యేసేబు, ఎంఎం ఖుద్దూస్, నయీం, రవి, చలపతి, గౌస్, రామారావు, శ్రీనివాసరావు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' సారథ్యంలో సంక్షేమం పరుగులు: ఎమ్మెల్యే 'జూలకంటి'

వెల్దుర్తి, అక్టోబరు 5 ప్రభాతవార్త: సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని మండాది గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి



హామీ పథకం ద్వారా పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మినీ గోకులం షెడ్‌కు ఎమ్మెల్యే భూమిపూజ చేసి, శాస్త్రోక్తంగా శంకుస్థాపన నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమమే కొలమానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్, పంచాయతీ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, ఏపీఓ రేఖాజ్యోతి, టీడీపీ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల పాపిరెడ్డి, చిన్నపురెడ్డి అంకిరెడ్డి, అన్నపురెడ్డి రామలింగారెడ్డి, మూల వెంకట చెన్నారెడ్డి, సుంకర కొండా, మూలంరెడ్డి రోశిరెడ్డి, గన్నవరపు గాలయ్య, దేశం లక్ష్మారెడ్డి, గన్నవరపు కేశవ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్రష ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా చలమారెడ్డి

మాచర్ల, అక్టోబరు 5 ప్రభాతవార్త: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) మెంబర్‌గా కొమ్మారెడ్డి చలమారెడ్డి నియమితులైనట్లు పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా



చలమారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే మాచర్ల నియోజకవర్గ వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పఠాన్ సత్తార్‌ఖాన్ నియమితులైనట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నియమితులైన సత్తార్‌ఖాన్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని దుశ్శాలువాతో సత్కరించారు.

## పట్టణ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై నేడు సమావేశం



తెనాలి మునిసిపాలిటీ, అక్టోబర్ 5, ప్రభాతవార్త: పట్టణ మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై సోమవారం మధ్యాహ్నం, పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ వి ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ వారికి, మాస్టర్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారు చేసే బాధ్యత అప్పగించారని, ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రజలు, పలు సంస్థలు, కమ్యూనిటీ గ్రూపులు, స్టేట్ హోల్డర్స్, ఈ సమావేశానికి వచ్చి, పట్టణ అభివృద్ధికి తమ అభిప్రాయాలు, సూచనలు అందించాలని ఆయన కోరారు. ఈసమావేశానికి స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ తాడిపోయిన రాధిక, పాల్గొంటారని ఆయన తెలిపారు.

## వీధిదీపాలకు మరమ్మతులు నిర్వహించలేని స్థితిలో మునిసిపాలిటీ!


తెనాలి మునిసిపాలిటీ. అక్టోబర్ 5, ప్రభాతవార్త: జిల్లాలో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా



కలిగి, సాక్షాత్తూ మున్సిపల్ చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులోనే, పాడైన వీధిదీపాల మరమ్మత్తులు నిర్వహించలేని దుస్థితిలో ఉంది, తెనాలి పురపాలకసంఘం. వివరాల్లోకి వెళితే, మున్సిపల్ చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న, పట్టణంలోని నాజర్ పేట, 8వ వార్డులో మహాలక్ష్మి మ్మ చెట్టుకూడలి నుండి తిరుపతమ్మ గుడికి వెళ్ళు వీధిలో గత 6నెలలనుండి వీధిదీపాలు వెలగటంలేదు. ఆ కారణంగా రాత్రివేళల్లో ఆవీధిలో ప్రజలు నడవటానికి భయపడుతున్నారు. ముఖ్యంగా వీధికుక్కలు, అంతే కాకుండా మహాలక్ష్మి మ్మ గుడికి, తిరుపతమ్మ గుడికి వెళ్లే భక్తులు, ట్యూషన్ నుండి వచ్చే విద్యార్థులు అవీధిలో నడవటానికి భయపడుతున్నారు. ప్రజలు మున్సిపల్ అధికారులకి, సచివాలయ సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా పురపాలకసంఘం వారు స్పందించి, పాడైన వెలగని వీధిదీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయవలసిందిగా, ప్రజలు కోరుతున్నారు.

## తెనాలిలో ఉరుములు.. పిడుగులు.. భారీవర్షం

తెనాలిటౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త: పట్టణంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, పిడుగులతో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుండి వాతావరణం పూర్తిగా మారిపోయి, ఆకాశం మొత్తం మబ్బులు కమ్ముకున్నాయి. సాయంత్రం నుంచి ఉరుములు, ఈదురు గాలులతో భారీ వర్షం మొదలై



కుండపోతగా భారీ వర్షం కురిసింది. ఉన్నట్టుండి పిడుగులతో కూడిన భారీ వర్షానికి రోడ్లపై జనం ఎక్కడి కక్కడే చిక్కుకుపోయారు. విధులన్నీ జలమయ మయ్యాయి. పట్టణంలోని ప్రధాన వీధులన్నీ వర్షపునీటిలో మునిగిపోయి, డ్రెయిన్లు పొంగి, రోడ్లు కాలువలు ఏకమయ్యాయి. ఈదురు గాలులకు తోడు భారీ వర్షం వర్షానికి చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించండి



పొన్నూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త: పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఎఐటియుసి అధ్యక్షుడు ఆరేటి రామారావు పిలుపునిచ్చారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించాలంటూ నినాదాలు, ప్లకార్డులు ధరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆరేటి రామారావు మాట్లాడుతూ ఇజ్రాయిల్ సైన్యం గాజాలోని పిల్లలను గురి చూసి చాతిపైన, తలపైన కాలుస్తున్నారని, అక్కడ వైద్యం చేయడానికి వెళ్ళిన అంతర్జాతీయ వైద్యులు చెప్తున్నారన్నారు. ఇంతటి అన్యాయం మన కళ్ళముందే జరుగుతుంటే చూస్తూ ఎలా ఉండగలరని మేము మనుషులమేనని ఎలా చెప్పుకోగలరని అన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనాపై జరిపే దాడులను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయని, స్పెయిన్, ఇటలీ తదితర దేశాలు పాలస్తీనా ప్రజలకు సపోర్టు చేస్తున్నాయని ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజి, షేక్ ఫరీద్, జానీ, పరీద్‌బాషా, షేక్ వజీర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## కార్డ్ ఆధ్వర్యంలో బాలబాట శిక్షణ

నకరికల్లు, అక్టోబరు 5 ప్రభాతవార్త : బడుగు వర్గాల విద్యాభివృద్ధికి కార్డ్స్ సంస్థ కృషి చేస్తుందని డిప్యూటీ డైరెక్టర్ జి.సుబ్బారావు ఆదివారం అన్నారు. మండలంలోని సంజీవరావు కాలనీలో బాలబాట అభివృద్ధి కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి కార్యకర్తలు కె.అశోక్, పూర్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు ఆటలు, పాటలు నేర్పించారు. విద్య యొక్క ప్రాధాన్యతను వారికి తెలియజేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు.



# శ్రీవారి భక్తులపై జిఎస్‌టి భారం తగ్గింపు!

## మారనున్న గదుల అద్దె సుంకం




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కేంద్రప్రభుత్వం తీసుకున్న జిఎస్‌టి స్లాబ్ తగ్గింపు అమలులోకి రావడంతో దాని ప్రభావం ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం వసతి కల్పన విభాగంలో కూడా భక్తులపై అద్దెలు సుంకం భారం తగ్గనుంది. ఇప్పటికే అద్దె గదుల విషయంలో తడిసిమోపెడవుతున్న భారం భక్తులపై పడకుండా తగ్గించాలని టిటిడి నిర్ణయం తీసుకుంది. దీనివల్ల భక్తులకు కేటాయిస్తున్న గదుల అద్దె సుంకం తగ్గనుంది. ఈ విషయాన్ని ఇప్పటికే టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ గత శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వెల్లడించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంకోసం దేశవిదేశాల నుండి తిరుమలకు రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. కొండపై ఉన్న పరిస్థితుల్లో 30వేలమందినుండి 40వేలమంది వరకు భక్తులకు మాత్రమే వసతి సౌకర్యం కల్పించే అవకాశం ఉంది. ఇంకా చాలావరకు కాటేజీలు, విశ్రాంతి గృహాలు ఆధునీకరణ, పునర్నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఇప్పటి పరిస్థితుల్లో తిరుమలలో 7,300 వరకు గదులు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో ప్రముఖులు, ముఖ్యులు బసచేసే విధంగా 750గదులు, సుమారుగాను సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఒ, టిబి కౌంటర్ల పరిధిలో ఆరువేల వరకు గదులు ఉన్నాయి. సిఆర్ఒ, ఎంబిసి విచారణ కార్యాలయాల పరిధిలో 50 రూపాయల అద్దె గదుల నుండి వెయ్యిరూపాయలు, 1,800రూపాయల వరకు అద్దె గదులు కేటాయింపు జరుగుతుంది. వీటన్నిటిపై గత మూడేళ్లుగా భక్తులకు బదులుగా జిఎస్‌టి భారం చెల్లించాల్సి వచ్చింది. తాజాగా కేంద్రం జిఎస్‌టి కొన్ని రకాల వస్తువులు, ప్రజలు వినియోగించుకునే పలు రకాల వాటిపై తగ్గించడంతో ఆ ప్రభావం తిరుమల, తిరుపతిలో టిటిడి వసతి గృహాల గదుల అద్దెలపై చూపుతుంది.

గదుల కోసం వసూలు చేస్తున్న అద్దెలపైన జిఎస్‌టిని తగ్గిస్తున్నట్లు ఇఒ సింఘాల్ కీలక ప్రకటన చేయడంతో సామాన్యభక్తుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అద్దెగదులపై పన్నులను తగ్గిస్తున్నట్లు టిటిడి తెలిపింది. దీనివల్ల భక్తులు చెల్లించే గదుల అద్దెలు తగ్గాయి. ఇదే సమయంలో భక్తుల నుండి ఎక్కువగా వస్తున్న విజ్ఞప్తుల మేరకు సాధ్యమైనంత వరకు నిరీక్షణ లేకుండా కేటాయించేలా చూడనున్నారు. వసతి కల్పనవిభాగం ఇప్పటికే రెండువందల శాతం గదుల ఆక్యుపెన్సీ రేటును కూడా సాధించింది. ఇదేగాక టిటిడి తిరుమలలో మూడునాలుగు విశ్రాంతి గృహాలు, కాటేజీలు ఆధునీకరించే పనులు మొదలుపెట్టింది. సామాన్యభక్తులకు వసతి కల్పించేందుకు వీలుగా కేంద్రీయ విచారణ కార్యాలయం(సిఆర్ఒ)ను ఆధునీకరించే పనులు కూడా చేపట్టనుంది. 50రూపాయలు, 100 రూపాయలు అద్దెగదులు పూర్తిగా సామాన్యభక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# పిహెచ్‌సి వైద్యుల డిమాండ్లు పరిష్కరిస్తాం

## స్వస్థ్ నారీ శిబిరాల్లో 57.11 లక్షల మందికి ఉచిత వైద్య పరీక్షలు: మంత్రి సత్యకుమార్




**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పీహెచ్‌సీ వైద్యుల డిమాండ్లు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందని, దీని గురించి సిఎం చంద్రబాబుతో చర్చిస్తామని వైద్యారోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. వెంటనే విధుల్లో చేరాలని వారిని కోరారు. ఈ మేరకు మంగళగిరి లోని తన క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్,ప్రజారోగ్య శాఖ సంచాలకురాలు డాక్టర్ పద్మావతి,వైద్యవిద్య డైరెక్టర్ డాక్టర్ రఘునందన్‌లతో శనివారం రాత్రి అత్యవసరంగా సమావేశ మయ్యారు. 'ఇన్ సర్వీస్ కోటా డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది. టైంబౌండ్ పదోన్నతులు,ట్రైబల్ ఎలవెన్స్,నోషనల్ ఇంక్రిమెంట్ల గురించి చర్చించి,ప్రభుత్వానికి సిఫార్సు చేసేందుకు ఇప్పటికే కమిటీ వేశామని సత్యకుమార్ యాదవ్ తెలిపారు.తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పిహెచ్‌సి వైద్యులు గత నెల 28 నుంచి ఆందోళన చేస్తున్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 17 నుంచి ఈ నెల 2 వరకు నిర్వహించిన స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' వైద్య శిబిరాల్లో 57.11 లక్షల మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 26 జిల్లాల్లో నిర్వహించిన 25,192 వైద్య శిబిరాల్లో మహిళలు, పిల్లలు, వైద్య సేవలు పొందారని మంత్రి పేర్కొన్నారు. 'ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం' నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశ వ్యాప్తంగా ఏక కాలంలో నిర్వహించిన శిబిరాలతో ప్రజలకు మేలు జరిగిం దన్నారు.రాష్ట్రంలోని 12.01 లక్షల మందికి బీపీ నిర్ధారణ పరీక్షలు, 11.42 లక్షల మందికి మధుమేహ,9.70 లక్షల మందికి హిమోగ్లోబిన్,2.69 లక్షల మందికి టీబీ,37,561 మందికి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. 83,541 మంది పిల్లలకు టీకాలు వేశారని, 10,225 మంది రక్తదానం చేశారని చెప్పారు. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' (పీఎంజేఏవై),ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్(ఏబీడీఎం) కార్డులు 1.73 లక్షల మందికి పంపిణీ చేశారని వెల్లడించారు. అత్యధికంగా 3,603 శిబిరాలతో అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ స్థానంలో,3,237 శిబిరాలతో పశ్చిమ గోదావరి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచాయని వివరించారు.

# శిశు గృహంలో పసికందు మృతి

## విచారణకు ఆదేశించిన మంత్రి సంధ్యారాణి

**విజయవాడ, అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం ఐసీడీఎస్ శిశుగృహంలో పసకందు మృతిపై మంత్రి సంధ్యారాణి తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆమె విచారణకు ఆదేశించారు. సిబ్బంది మధ్య వివాదాలతో బిడ్డకు పాలు పట్టకపోవడమే మృతికి కారణమని ఆరోపణలున్నాయి. మరో వైపు సంబంధిత అధికారులు పసిబిడ్డ మృతికి అనారోగ్యమే కారణమని చెబుతున్నారు. ఘటనపై ఐసీడీఎస్ ఉన్నతాధికారులు విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని మంత్రి సంధ్యారాణి ఆదేశించారు.భాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# గిరిజన విద్యార్థినుల మరణాలపై సమగ్ర దర్యాప్తు చేయండి: ఎస్ఎఫ్ఐ

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినుల మరణాలను అరికట్టాలని, విద్యార్థినుల అనారోగ్యానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్నకుమార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పువ్వుల అంజలి, తోయక కల్పన అనారోగ్యంతో మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యానికి గురైన 120 మంది విద్యార్థినులకు విశాఖపట్నంలో వైద్యం అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా వసతిగృహం లేకపోవడం, ఆరోగ్యంపై దృష్టి సారించేందుకు ఎఎన్ఎంలు లేకపోవడం ప్రధాన కారణమని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచక పోవడం వల్ల సరైన పౌష్టిక ఆహారం అందక పోవడమే విద్యార్థుల అనారోగ్యానికి కారణమని తెలిపారు. ఇది ప్రభుత్వ అసమర్ధతేనని విమర్శించారు. ప్రతియేటా గిరిజన విద్యార్థులు మరణిస్తుంటే ప్రభుత్వానికి పట్టదా? అని ప్రశ్నించారు. ఆశ్రమ పాఠశాలల్లో తక్షణమే అదనపు వసతిగృహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎం లను నియమిస్తామని ఎన్నికలకు ముందు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి హామీ ఇచ్చారని, తక్షణమే ఈ హామీని అమలు చేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# మన సంస్కృతిని పరిరక్షించేది మాతృభాషే..

## 'సదాస్మరామి' పుస్తకావిష్కరణ సభలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్




'సదాస్మరామి' పుస్తకావిష్కరిస్తున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్,మండలి బుద్ధప్రసాద్,

**విజయవాడ, అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** మన సంస్కృతిని కాపాడేది మన మాతృభాష మాత్రమే, అమ్మ భాషను గౌరవించేవారే నిజమైన సాహితీ మిత్రులు అని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. గుంటూరులోని భారతీయ విద్యాభవన్ బొమ్మిడాల కృష్ణమూర్తి ఆడిటోరియంలో జరిగిన 'సదాస్మరామి' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ సదాస్మరామి పుస్తకంలో రచయిత మండలి బుద్ధప్రసాద్ 39 మంది సాహితీ ఉద్దండుల వివరాలను ప్రస్తావించారన్నారు. అడవి బాపిరాజు నుంచి సుసర్ల దక్షిణామూర్తి వరకు, రాపాక ఏకాంబరాచార్యుల వైశిష్ట్యం నుంచి యద్దనపూడి సులోచనారాణి నవలా ప్రస్థానం వరకు సవివరంగా తెలిపారన్నారు. 'తెలుగు భాష చాలా గొప్పది.మనం తెలుగువారిలా పుట్టినందుకు గర్వించాలి. అలాంటి భాష నశిస్తే జాతి నశిస్తుందని గుర్తెరగాలన్నారు. కులమతాలు,ప్రాంతీయ విభేదాలు,పక్కన పెట్టి జాతి వైభవానికి కృషి చేయాలని పుస్తక రచయిత,అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మద్రాసులో ఏ ఉద్యమం జరిగినా తెలుగు నాయకుల పాత్ర స్పష్టంగా ఉందని,వారి గురించి జాతీయ స్థాయిలో చెప్పుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిల్చిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, వీవీఐటీ విశ్వవిద్యాలయం పబ్లికేషన్ డివిజన్ సమన్వయకర్త మోదుగుల రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాతపద్ధతిలోనే అంగప్రదక్షిణ టోకెన్లు

## విడుదల దిశగా టిటిడి పునరాలోచన



**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** వందలసంఖ్యలో భక్తుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తిరుమలతిరుపతిదేవస్థానం అధికారులు అంగప్రదక్షిణ టోకెన్లు విడుదల విషయంపై మళ్ళీ పునరాలోచనలో పడింది. ఇప్పటికే అంగప్రదక్షిణ టోకెన్లు జారీని ఆఫ్‌లైన్‌లో తిరుమలలోని కౌంటర్లకు స్వస్తిపలికి పూర్తిగా ఆన్‌లైన్ చేసిన విషయం విదితమే. ఆన్‌లైన్‌లో రోజువారీగా 750 అంగప్రదక్షిణ టోకెన్లు ఉచితంగా భక్తులకు మూడునెలల ముందుగానే విడుదల చేస్తోంది. ఒక్క శుక్రవారం రోజు మినహాయించి వారంలో అన్ని రోజులు వేకువజామున 1.30గంటలకు అంగప్రదక్షిణ భక్తులకు అవకాశం కల్పించారు. అయితే ఇటీవల కొందరు టిటిడి అధికారులు తీసుకున్న నిర్ణయంతో అంగప్రదక్షిణ టోకెన్లు కూడా ఆన్‌లైన్‌లో ముందువచ్చిన వారికి ముందు అన్నట్లుగాక లక్కీడిప్ విధానం అమలులోకి తీసుకువచ్చారు. ఈ విధానం వల్ల టోకెన్లు మూడునెలల ముందుగానే ఆన్‌లైన్‌లో లక్కీడిప్ విధానం ద్వారా గతనెల 18వతేదీ నుండి విడుదలవుతున్నాయి. భక్తులు తిరిగి ఈ సేవ పొందేందుకు 90రోజులు గడువు ఉండేది. కొత్తవిధానంతో 180రోజులకు పొడిగించారు. అయితే ఈ విధానం వల్ల సామాన్యభక్తులు చాలావరకు ఇబ్బందులు పడుతున్నారని, టోకెన్లు అందుకోలేకపోతున్నామనే అసంతృప్తిని ఫిర్యాదుల రూపంలో టిటిడి డయల్ యువర్ ఇఒకు తెలియజేశారు. లక్కీడిప్‌ద్వారా అంగప్రదక్షిణ టోకెన్లు కేటాయింపు విధానాన్ని పునఃపరిశీలించాలని భక్తులు కోరారు. పాతపద్ధతిని అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. అందిన సూచనలు, అభ్యర్ధనలను పరిగణనలోనికి తీసుకుని పాతవిధానంలోనే తిరిగి అంగప్రదక్షిణ టోకెన్లు జారీచేస్తామని హామీ ఇచ్చారు. భక్తుల నుండి అందుతున్న సూచనలు, అభిప్రాయాల ఆధారంగానే వారికి సౌకర్యవంతంగా నిర్ణయాలు తీసుకుంటామని ఇఒ స్పష్టం చేయడంతో అంగప్రదక్షిణ టోకెన్లు జారీని ఈనెలలో పాతవిధానంలోనే కేటాయించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా గతంలో ఒక్కశనివారం రోజుకు మాత్రం స్థానిక భక్తులకు 300 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసే విధానంపై కూడా ఇఒ పునఃసమీక్షించే అవకాశం లేకపోలేదు. ఆపదమొక్కుల వాడు తిరుమల ఏడుకొండలస్వామికి ఎంతో భక్తితో భక్తులు చెల్లించుకునే మొక్కుల్లో వేకువజామున చేపట్టే అంగప్రదక్షిణ కూడా ఎంతో పవిత్రమైంది. కాగా రానున్న 2026 జనవరినెలకు సంబంధించి అంగప్రదక్షిణ టోకెన్లకోసం పాత విధానంలోనే విడుదల చేయనున్నారనేది స్పష్టమైంది. శుక్రవారం మినహా మిగిలిన అన్ని రోజులు 750 టోకెన్లు ,శనివారం మాత్రం ఆన్‌లైన్‌లో 500 టోకెన్లు జారీచేయడం జరుగుతోంది.



# రేపు దత్తమందిరంలో ఆశ్వయుజపౌర్ణమి చండీహోమం

**తిరుపతి,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** దసరా ముగిసిన తరువాత ఆశ్వయుజ పౌర్ణమి ఘడియల్లో మొగిలిచెర్ల దత్తాత్రేయమందిరంలో ఛండీహోమం జరిపిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ హోమంకు ఎంతో విశిష్టత వుందని, దత్తాత్రేయ మందిరానికి వచ్చి ఈ ఛండీ హోమంలో ప్రత్యక్షంగా పాల్గొనేవారు 7వతేదీ మంగళవారం ఉదయం నెల్లూరుజిల్లా కందుకూరు మీదుగా లింగసముద్రం మండలం మొగిలిచెర్ల గ్రామంలోని మందిరంకు 8గంటలకు ఆలయంకు రావాలని, పరోక్షంగా పాల్గొనదల చిన భక్తులు 9908973699, 9440266380 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# తల్లిని చంపిన కసాయి

**అతి ప్రేమే కొంప ముంచిందా..**
**సరిలేని మానసిక స్థితి..**



లక్ష్మీదేవి(ఫైల్)

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 5, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీరామ్ నగర్‌లో తల్లిని కన్న కొడుకే దారుణంగా హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మీదేవి (దివ్యాంగురాలు) దంపతులకు ఒక్క గానొక్క కుమారుడు ఉన్నాడు. లక్ష్మీదేవి స్థానిక ఈశ్వర్‌రెడ్డినగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. కుమారుడు యశ్వంత్‌రెడ్డిని గారాబంగా పెంచుకున్నారు. ఉద్యోగ వేటలో హైదరాబాదులో 4సంవత్సరాలు పాటు ఉన్నాడు. తల్లి పంపించే డబ్బులతో అక్కడే ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే అక్కడ స్నేహితుల సహవాసంతో సినీ హీరోగా మారాలనే ఉద్దేశంతో ఆ ప్రయత్నాలు కూడా చేయడం జరిగింది. పండగలు, పెళ్లిళ్ల ఇతర కార్యక్రమాలకు ఇంటికి రావాలని తల్లిదండ్రులు కోరినా వచ్చేవాడు కాదని తెలుస్తోంది. దసరాకు ఇంటికి రావాలని తల్లిదండ్రులు కోరారు. అయితే కుమారుడు అందుకు నిరాకరించి రాలేదు. అయితే ఈనెల ఇవ్వాల్సిన డబ్బులు తల్లిదండ్రులు పంపించకపోవడంతో ఆదివారం తెల్లవారుజామునే ఇంటికి చేరుకుని డబ్బులు పంపించలేదని తల్లిదండ్రులతో గొడవ పెట్టుకున్నాడు. తల్లి మందలించడంతో అది మనసులో ఉంచుకొని తండ్రి బాత్‌రూంలో ఉండడంతో గడియపెట్టి కూరగాయలు కోసుకునే కత్తితో ఆమె గొంతుకోసి దారుణంగా హత్య చేసి బాత్‌రూంలో ఉన్న తండ్రికి అమ్మను హత్య చేశాను చూసుకో వెళ్లి నింపాదిగా చెప్పడం విశేషం. భార్య మృతదేహాన్ని చూసి భర్త బోరున విలపించాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం తెలపడంతో వన్ టౌన్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని యశ్వంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఏది ఏమైనా యశ్వంత్‌రెడ్డిమానసికస్థితి సరిగాలేదని ఉద్యోగం రాకపోవడంతో మనోవేదనకు గురైనట్లు తండ్రి తెలిపి కన్నీరు మున్నీరుగా విలపించారు.

# తిరుమల సమాచారం

## సాయంత్రమే తిరుమలలో వయోవృద్ధుల దర్శనాలు

### పుకార్లునమ్మొద్దని టిటిడి విజ్ఞప్తి



**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వయోవృద్ధులు, దివ్యాంగులు ,పలురకాల అనారోగ్యాలబారితో ఉన్న భక్తులకు ప్రతిరోజూ సాయంత్రం 3గంటలకు టిటిడి స్వామివారి దర్శనం కల్పిస్తున్న విషయం విదితమే. ఈ దర్శనాలపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పుకార్లను నమ్మొద్దని, రోజుకు వెయ్యిమందికి ముందుగానే జారీచేసిన టోకెన్లప్రకారం ఆలయం వెలుపల దక్షిణమాఢవీధిలో ఉన్న షెడ్డులో కూర్చోబెడుతారు. వీరందరికీ సకల సేవలు అందుతాయి. ఆలయంలోపల ఎక్కడా ఎలాంటి తోపులాట లేకుండా ఈ భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. వీరికి 50రూపాయలు లడ్డూ ఒకటి ఉచితంగా జారీ చేస్తున్నారు. అయితే కొందరు ఈ దర్శనాలపై పుకార్లు ప్రచారం చేస్తుండటంతో ఆదివారం టిటిడి తాజాగా ప్రకటన చేసింది. సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న తప్పుడు పుకార్లను నమ్మ వద్దని, భక్తులు సరైన సమాచారానికి "డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.తిరుమల. ఒఆర్‌జి,టిటిదేవస్థానమ్స్. ఎపి.ఇన్"ను సంప్రదించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.



## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసంలో ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం ఆనందదాయకమని పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో కర్నూలు, హిందూపురం ఎంపిలు బి.నాగరాజు, బికె పార్థసారధి, సినీనటుడు అశోక్ గల్లా, నటి గౌరీప్రియ, దర్శకుడు రఘులు వేర్వేరుగా శ్రీవారిని దర్శించుకున్నారు.టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం: మంత్రి సవిత



**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** కూటమిప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలుచేస్తున్న సంక్షేమపథకాలు ప్రజలు చూస్తున్నారని, తెలుసుకున్నారని రాష్ట్రమంత్రి సవిత అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇదీ మంచిప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందుతున్నామని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల్లో సంతోషం వ్యక్తమవుతోందని మంత్రి తెలిపారు. అభివృద్ధి ఎజెండాగా సిఎం చంద్రబాబు పాలనసాగుతోందన్నారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన మంత్రి సవిత ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుపతిలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 16నెలల కాలంలో అభివృద్ధిని చూసి వైసిపి నేతలు ఓర్వలేకపోతున్నారని, మూడేళ్ళు కాదు కదా 30 ఏళ్ళ తరువాత కూడా జగన్ అధికారంలోకి రాలేడని సవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

## కపిలతీర్థంజలాశయం నీటిని సంరక్షిస్తాం

### తిరుపతిని మరింత సుందరంగా తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ



**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్ సిటీ, యాత్రాస్థలం తిరుపతినగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది, అవసరమైన చోట్ల నూతనంగా అధునాతన రోడ్లు, డ్రైన్‌లు నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్రమంత్రి పి.నారాయణ తెలిపారు. కపిలతీర్థం జలాశయం నీరు వృధాగా రోడ్లపై.నగరంలోకి రాకుండా సంరక్షించే చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధిచేసేందుకు ప్రణాళికలు అమలవుతున్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎటువంటి అనుమానాలు వద్దన్నారు. అమరావతి నిర్మాణం పనులు కూడా వేగంగా సాగుతున్నాయన్నారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా స్వామివారు తోడుగా ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఆదివారం ఉదయం అనుచరులతో కలసి మంత్రి నారాయణ తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు సిఎం చంద్రబాబుచే స్వచ్ఛతా అవార్డులు ప్రదానం

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛతా అవార్డులు ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచినసంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు ఈఅవార్డులను ప్రదానం చేయనున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రేపు సాయంత్రం 5 గంటలకునిర్వహించనున్న స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా వీటిని అందించనున్నారు. మొత్తం 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానంచేయనున్నారు. జిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించనున్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు,ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లిజిల్లాచౌడువాడ, ప్రకాశంజిల్లాఆర్ఎల్ పురం, కోనసీమలోని లోల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడపజిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె అవార్డులు అందుకోనున్నాయి.

## ఆటో డ్రైవర్లను మోసగించిన ప్రభుత్వం

### 13 లక్షల మందికి హామీ ఇచ్చి, 2.90 లక్షల మందికే పరిమితం: షర్మిల ఆరోపణ

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆటో డ్రైవర్ల సేవలో పథకంపేరిట చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఘరానా మోసం చేసిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుత అమలుకు పొంతన లేదని, ఇది డ్రైవర్లను ఘోరంగా మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. ఖాకీ చొక్కాలు వేసుకుని,ఆటోల్లో తిరిగినట్లు ఫొటోలకు పోజులిచ్చి, వారి కుటుంబాలను ఉద్ధరించినట్లు కాకమ్మ కబుర్లు చెప్పి, డ్రైవర్ అన్నలకు మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ఆటో డ్రైవర్లను మోసగించడంలో గత వైసీపీ ప్రభుత్వానికి, నేడు కూటమి ప్రభుత్వానికి తేడాలేదన్నారు. రాష్ట్రంలో బ్యాడ్జి కలిగిన ప్రతి డ్రైవర్ కి ఏటా 15 వేలు ఇస్తాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఓనర్ కం డ్రైవర్ కింద 2.60 లక్షల మందికి మాత్రమే వాహన మిత్ర ఇచ్చిందని నాడు మీరు ఎద్దేవా చేశారు. 13లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే 10శాతం మందికి కూడా పథకం దక్కలేదని మండిపడ్డారు. అర్హతలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరిని ఆదుకుంటామని హామీలు ఇచ్చారు. అన్ని మాటలు చెప్పి 15 వేల పథకాన్ని కేవలం 2.90 లక్షల మందికే ఎలా ఇచ్చారు చంద్రబాబు గారూ? అని షర్మిల తన ప్రకటనలో పేర్కొన్నారు.

6-10pg6exHMNWJQE 10_6-10pg6exHMNWJQE.qxd 10/6/2025 12:59 AM Page 1





## దుర్గమ్మ ఆలయంలో కొనసాగుతున్న భవానీల రద్దీ

### జై భవానీ నామస్మరణతో మార్మోగిన బెజవాడ

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 5, ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసి మూడవ రోజు కూడా భవానీ మాలధారుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం కూడా పెద్ద ఎత్తున భవానీ మాలదారులు రావడంతో వారికి విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇఒ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ లు ఆలయ ప్రాంగణమంతా పర్యటిస్తూ ఏర్పాట్లపై పరిశీలన చేస్తూ అధికారులకు సూచనలు చేస్తూ సులభంగా, త్వరితంగా రద్దీ తగ్గే ఏర్పాట్లు చేశారు.

**దుర్గమ్మ వారికి కంప్యూటర్ విరాళం:** దుర్గమ్మవారిని ఆదివారం తెలంగాణ టిడిపి అధికార ప్రతినిధి డా ఎ.ఎస్ రావు తమ కుటుంబసభ్యులతో కలిసి 1 కంప్యూటర్, 2 ప్రింటర్లను (రు.1లక్ష విలువైన) విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరంవారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



కంప్యూటర్ అందించిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# పిజి మెడికల్ ఇన్‌సర్వీస్ కోటాలో 20సీట్లు

## రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల డిమాండ్ మేరకు పీజీ ఇన్‌సర్వీస్ కోటాలో 20శాతం సీట్లను ఈ ఏడాదికి క్లినికల్లోని అన్ని విభాగాల్లో కలిపి కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. వైద్యుల టైంబౌండ్ పదోన్నతులు, ట్రైబల్ అలవెన్స్, ఇతర సర్వీస్ వ్యవహారాల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రధాన కార్యాలయంలో ఆందోళనలో ఉన్న పీహెచ్సీ వైద్యుల సంఘం ముఖ్య నేతలతో ఆదివారం వీరపాండియన్ చర్చించారు. "15 సీట్లను క్లినికల్ కేటగిరిలోని అన్ని విభాగాల్లో కలిపి కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మీరు పునఃపరిశీలన చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మధ్య చర్చలు జరిగాయి. ఈ మేరకు 15 కు బదులు 20 సీట్లను పీజీ ఇన్ సర్వీస్ కోటాలో కేటాయించేందుకు అంగీకారం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు వెలువడుతాయి. వెంటనే విధుల్లో చేరాలని కోరుతున్నా అని వీరపాండియన్ సంఘం నేతలకు తెలిపారు. అయితే 20 సీట్లను కేటాయించడాన్ని 2030 వరకు కొనసాగించాలని వైద్యులు పదేపదే డిమాండ్ చేయగా ప్రభుత్వం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని వీరపాండియన్ స్పష్టంచేశారు. సంఘం నేతలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని తాము ఆమోదించడంలేదని, యధావిధిగా ఆందోళనలు కొనసాగిస్తామని చెప్పి, అక్కడి నుంచి నిష్క్రమించారు. వైద్యుల తీరుపట్ల కమిషనర్ వీరపాండియన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు ఈ సందర్భంగా తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు. అన్ని కోణాల నుంచి పరిశీలించిన అనంతరమే ప్రభుత్వం 20 సీట్ల కేటాయింపుపై నిర్ణయాన్ని తీసుకుంది. తదుపరి సంవత్సరాల్లో ఈ కోటాను ఎలా అమలుచేయాలన్న దానిపై సమగ్రంగా అధ్యయనం చేసి, విధానపరమైన నిర్ణయాన్ని వచ్చేనెలలోగా తీసుకుంటుందని తెలియచేసినా వైద్యులు పట్టించుకోవడంలేదు. ఈ ఏడాది నవంబరు నుంచి 2027 నవంబరు మధ్య కలిపి 1,089 మంది పీజీలు తిరిగి విధుల్లోనికి వస్తారు. వీరు జిల్లా, ప్రాంతీయ, సామాజిక, బోధనాసుపత్రుల్లో నియామకాలు చేపట్టినప్పుడు స్పెషాల్టీ వైద్యులుగా చేరతారు. అందుకు తగ్గ ఖాళీలు ఉండని పరిస్తితి ఈ పరిస్థితుల్లో ఇన్సర్వీస్ కోటా ఎలా ఉండాలన్న దానిపై చర్చించేందుకు తగిన వ్యవధి అవసరం వైద్యులు అర్థంచేసుకోవాలి.

**103 పోస్టు కంటే ఎక్కువగా..** పీజీ ఇన్ సర్వీస్ కోటా అమలు ఎలా ఉండాలన్నదానిపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ 2025-26 సంవత్సరానికి సంబంధించి బోధానాసు పత్రుల్లో 100 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 3 మాత్రమే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. దీని ప్రకారం 103 పోస్టులకు సంబంధించి మాత్రమే ఇన్ సర్వీస్ కోటా ఈ ఏడాదికి అమలు చేయాలి. కానీ, వైద్యుల సంఘం విజ్ఞప్తి మేరకు ఉదారంగా వ్యవహరించినందున 15శాతం ప్రకారం 196 మందికి ఇన్ సర్వీస్ కోటాలో సీట్లు లభించేవి ఇప్పుడు 20శాతం కు పెంచినందున 258 మంది ప్రయోజనం పొందుతారు. మరోవైపు 2028 నాటికి 330 పోస్టు సర్ఫస్ అవుతాయి. రోగులకు వైద్య సేవలు అందించడం ముఖ్యమైనందున పోస్టుల భర్తీని జీరో వెకెన్సీ కింద ఎప్పటికప్పుడు చేబడుతున్నాం భవిష్యత్తులో ఖాళీ అయ్యే వైద్యుల పోస్టుల సంఖ్యకు అనుగుణంగా ఇన్‌సర్వీస్ కోటా ఉండాలని కొద్దికాలం కిందట నిపుణుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ మేరకు 7 క్లినికల్ స్పెషాల్టీల్లో 15 కోటా కింద సీట్లు భర్తీ చేయాలని తొలుత ప్రభుత్వం నిర్ణయించింది. అయితే చర్చల సందర్భంగా పీహెచ్సీ వైద్యుల సంఘం విజ్ఞప్తి మేరకు అన్ని స్పెషాల్టీ కోర్సుల్లో 15 సీట్ల భర్తీ చేస్తామని చెప్పాం వారి కోర్కె మేరకు మళ్లీ 15 ను 20 చేస్తామని హామీ ఇచ్చినా వైద్యుల తీరు మారడంలేదు. ఇన్‌సర్వీస్ కోటా అమలుతో ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు సేవలు చేయాలనుకునే డైరెక్ట్ పీజీ వైద్యులకు అవకాశాలు తగ్గుతున్నాయి. వైద్యుల నియామక నోటిఫికేషన్లో ఎక్కడా కూడా ఇన్సర్వీసు కోటా పీజీ సీట్ల గురించి పేర్కొనడంలేదు.

టైం బౌండ్ పదోన్న తులు, ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇంక్రిమెంట్లు గురించి చర్చించి, ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీ వేశామని వీరపాండియన్ వివరించారు.

## మరో రెండు రోజులు వర్షాలు

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని మోస్తరు నుంచి భారీ వర్షాలు వెన్నంటుతున్నాయి.మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది..పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ఉత్తరాంధ్ర మొదలుకుని రాయలసీమ వరకూ భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ప్రత్యేకించి ఉత్తరాంధ్రలో వర్షాల తీవ్రత అధికంగా ఉంటోంది. కుంభవృష్టిగా వర్షాలు పడుతున్నాయి. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. శ్రీకాకుళం, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. మిగతా జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిస్తాయని పేర్కొంది.

భారీ వర్షాల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ అయింది. జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్రలో కుంభవృష్టిగా వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే నాగావళి, వంశధార నదులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పంట పొలాలు నీట మునిగాయి. ఈ భారీ వర్షాల వల్ల వంశధార, నాగావళి నదులకు వరద ప్రవాహం పెరిగింది. అటు ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలకు వంశధార నదికి వరద ఉధృతితో పోటెత్తుతోంది. గొట్టా బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయింది. నాగావళి కూడా వరద పెరిగే అవకాశం ఉన్నందున ఆయా నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# పాక్ బ్యాటర్లను వణికించిన భారత్ బౌలర్లు

### 88 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఓటమి
### వన్డే వరల్డ్‌కప్‌లో దాయాదిపై భారత్ మహిళా జట్టు విజయం
### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా క్రాంతిగౌడ్




**కొలంబో, అక్టోబరు 5:** మహిళల క్రికెట్‌ప్రపంచ కప్‌లో ఆరోమ్యాచ్‌లో భారత్ మహిళలజట్టు పాక్ జట్టును చిత్తుగా ఓడించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన భారత్ మహిళలు నిర్ణీత 50 ఓవర్లలో 247 పరుగులుచేసారు.తదనంతరం బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు 159 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో 88 పరుగుల తేడాతో భారత్ మహిళాజట్టు విజయం సాధించినట్లయింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా భారత్‌జట్టులో క్రాంతిగౌడ్ ఎంపికయింది. 20 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన గౌడ్‌ను ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికచేసారు. దీనితో మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ జట్టు రెండో విజయం సాధించింది. తొలిపోరులో శ్రీలంకకు షాకిచ్చిన టీమిండియా ఈసారి పాకిస్తాన్‌ను కూడా మట్టికరిపించింది. బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో పోరాడగలిగే స్కోరుచేసిన మహిళాకెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సేన ఆ తర్వాత బ్యాటింగ్‌లో పాక్‌ను చిత్తుచేసింది. క్రాంతి గౌడ్ 20 పరుగులకు మూడు వికెట్లుతస్తే స్నేహ్‌రాణా 38 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసింది. దీప్తిశర్మ 45 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. చివరి వికెట్‌కూడా దీప్తిచేతిలోనే టౌన్ కావడంతో 88 పరుగులతో భారత్‌విజయభేరి మోగించింది. ఈ ఫార్మాట్‌లో చిరకాలప్రత్యర్థిపై 12 విజయాలతో భారత్ జట్టు పైచేయి సాధించింది. తొలి వరల్డ్‌కప్ వేటలో హర్లీన్ డియోల్ 46, రిచాఘోష్ 35 పరుగులు నాటౌట్‌గా నిలిచారు. ఛేదనలో తొలినుంచి తడబడిన పాక్‌జట్టు ఏదశలోను కూడా భారత్‌ను అధిగమించలేకపోయింది. మ్యాచ్‌పై పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనామాట్లాడుతూ 200 పరుగులవద్ద కట్టడిచేయాలనుకున్నామని టాప్ ఐదు స్థానాల్లో స్పెషలిస్టు బ్యాటర్లతో వెళ్లాలని నిర్ణయించుకున్నా కొంత వెనకబడ్డామని ప్రకటించింది. మొత్తంగా చూస్తే 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. సిద్రా అమీన్ 81 పరుగులతో చివరివరకూ పోరాడినా ఫలితం లేకపోయింది. మిగిలిన బ్యాటర్లుకూడా తక్కువ స్కోరుకే పరిమితం అయ్యారు.

విజయవాడ ఊర్మిళనగర్‌లో దారుణం..

## పిన్నిని నరికి చంపిన అక్క కుమారుడు

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఊర్మిళనగర్‌లో దారుణం చోటు చేసుకుంది. లేనిపోనివి చెప్పి తన భార్య పుట్టింటికి వెళ్లిపోవడానికి పిన్నే కారణమన్న పగతో ఓ వ్యక్తి ఆమెను అత్యంత పాశవికంగా హత్య చేసాడు. పిన్నిని ఇంటికి తీసుకెళ్లి కాళ్లు, చేతులు, తల నరికేసిన నిందితుడు ఆమె శరీర భాగాలను గోనె సంచుల్లో కట్టి వేర్వేరు ప్రాంతాల్లోని మురికి కాల్వల్లో పడేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.నిందితుడు తనకు తాను పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించలేదు.

## మేఘా కృష్ణారెడ్డికి మాతృవియోగం

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** మేఘా సంస్థ అధినేత కృష్ణారెడ్డికి మాతృవియోగం కలిగింది.ఆయన తల్లి తల్లి విజయలక్ష్మి(76) కన్నుమూసారు.మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా ఎండీగా సుపరిచితులైన పీవీ కృష్ణారెడ్డి తల్లి విజయలక్ష్మి తన కుమారుని ఎదుగుదలలో కీలకంగా వ్యవహరించారు. కృష్ణాజిల్లా పామర్రు పరిధిలోని డోకిపర్రుకు చెందిన విజయలక్ష్మి ఆధ్యాత్మిక,సామాజిక. విద్యా,వైద్య సేవా కార్యక్రమాల్లో కీలకంగా పాల్గొనే వారు.మేఘా ఆధ్వర్యంలో డోకిపర్రులో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించే విషయంలో ఆమె కృష్ణారెడ్డికి ప్రేరణగా నిలిచారు.ఈ ఆలయంలో ప్రతి ఏటా జరిగే కల్యాణోత్సవాలకు సీఎం చంద్రబాబు,మాజీ కేంద్ర మంత్రి చిరంజీవితో సహా ఎందరో ప్రముఖులు హాజరయ్యారు.విజయలక్ష్మి కొంత కాలం నుంచి అనారోగ్యంగా ఉంటున్నట్లు సమాచారం. విజయలక్ష్మి మరణ వార్త తెలియడంతో డోకిపర్రులో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.ఆమె భౌతిక కాయాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శించి నివాళులర్పించారు. విజయలక్ష్మి అంత్యక్రియలు డోకిపర్రులోనే నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విజయలక్ష్మి మృతి పట్ల సీఎం చంద్రబాబుతో సహా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.



విజయలక్ష్మి (ఫైల్)

## ఎసిబి కస్టడీకి విద్యుత్ శాఖ మాజీ ఎడిఇ అంబేద్కర్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** వందల కోట్ల రూపాయల అక్రమా స్తుల కేసులో అరెస్టయిన విద్యుత్ శాఖ మాజీ ఏడీఈ అంబేద్కర్‌ను ఎసిబి అధికారులు సోమవారం కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు.

## అడ్డూ అదుపులేని విద్యుత్ చౌర్యం

### తెలంగాణ కరెంటు అధికారుల ఉదాశీనత
### ఎనిమిది నెలల్లోనే 46 వేల కేసులు!
### హైదరాబాద్ సర్కిల్‌లో సంఖ్య 4,194

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల ఉదాశీనత, నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ చౌర్యం పీక్ స్టేజికి చేరుతోంది. దీనిపై అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యుత్ చౌర్యం మరింత పెరుగుతోంది. కొందరు విద్యుత్ ఉద్యోగులతో కుమ్మక్కవుతూ కరెంటును దొంగచాటుగా విని యోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ చౌర్యానికి సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల ఎనిమిది నెలల్లో 46,480 కేసులు నమోదుకావడం విశేషం. రాష్ట్రంలోని యాదాద్రి, సూర్యాపేట, మెదక్, నల్గొండ, మేడ్చల్, సంగారెడ్డి లో విద్యుత్ దొంగతనం ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ మేరకు అధికారులు ప్రతి సర్కిల్‌లో 2,500 కి పైగా కేసులు నమోదు చేస్తు వచ్చారు. అత్యధికంగా నల్గొండలో 3,505 కేసులు ఉన్నారు. ఇలా ఒక్క మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలలోనే 46,480 కేసులను నమోదయ్యాయి. ఇలా గత 2022 నుంచి తెలంగాణలో విద్యుత్ దొంగతనం పై కేసుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. 2022 ఏడాదిలో దొంగ కరెంటు వినియోగం 64,245 కేసులు నమోదు కాగా, అది 2023లో 69,064 కేసులు నమోదయ్యాయి. 2024 లో నవంబర్ వరకు 28,536 కేసులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కరెంటు దొంగతనాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఉన్నతాధికారుల వ్యూహాత్మకంగా ముదుకు వెళుతున్నారు. గృహ, గృహేతర, వాణిజ్య, మతపరమైన ప్రదేశాలతో పాటు, పౌల్ట్రీ ఫారాలు, పరిశ్రమలు, కుటీర పరిశ్రమలతో సహా అన్ని రకాల విద్యుత్ వినియోగదారులపై ఉన్నతాధికారులు దృష్టిసారిస్తున్నా, వాటికి కొందరు అధికారులు అడ్డుతగులుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్పీడీసీఎల్) యాంటీ పవర్ పిల్‌ఫరేజ్ టీముల ద్వారా ఎనిమిది నెలల్లో ట్రాక్ చేయడంతో విద్యుత్ చౌర్యం బయటపడింది. ఈ కేసుల్లో అత్యధికంగా 4,194 కేసులు హైదరాబాద్ సర్కిల్‌లోనే నమోదయ్యాయి. 2024 లో నవంబర్ వరకు 28,536 కేసులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోని పాతబస్తీ, బంజారాహిల్స్, సైబర్ సిటీ, సికింద్రాబాద్ తదితర చోట్ల కూడా ప్రధానంగా మార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్ చౌర్యం సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. నివాస ప్రాంగణాల్లో కూడా కరెంటు దొంగతనంగా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. సగటున మీటర్ ట్యాపరింగ్ తర్వాత నెల వారీ విద్యుత్ బిల్లుల ద్వారా వచ్చే ఆదాయంలోన సుమారు 150 నుండి 250 శాతం వరకూ తగ్గుదల చోటు చేసుకుంటున్నట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు.

## జమైకాలో పశువుల మేత కొరత నివారణ

### ఇక్రిశాట్‌తో ఒప్పందం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** జమైకాలో పశువుల మేతకు తీవ్ర కొరత ఏర్పడిన దృష్ట్యా ఆదేశంలో దాణాను పెంచేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించనున్నారు. ఇందుకు హైదరాబాద్‌లోని ప్రపంచంలోనే అగ్రగామి డ్రై ల్యాండ్ వ్యవ సాయ సంస్థ ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్నిట్యూట్ ఫర్ ది సెమీ-అరిడ్ ట్రాపిక్స్ (ఇక్రిశాట్)తో అక్కడి ప్రైవేటు కంపెనీలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. కారికామ్ ప్రైవేట్ సెక్టార్ ఆర్గనైజేషన్ (సిపిఎస్ఒ),సెప్రోడ్ భాగస్వామ్యం ద్వారా జమైకాలో పశువుల మేత కొరతను అధికమిం చేందుకు అవసరమైన ప్రాజెక్టు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకు నేందుకు ఇక్రిశాట్ కు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

## సంస్కరణలతోనే ఐటిఐలో తెలుగు విద్యార్థుల ప్రతిభ: మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ విదేశీ కంపెనీ భాగస్వామ్యంతో రాష్ట్రం లోని విద్యార్థుల నైపుణ్యాల్ని పెంచుతామని విద్య,ఐటీ శాఖల మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విద్యా రంగంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగానే ఐటీఐ పరీక్షల్లో (వివిధ ట్రేడ్‌లు)రాష్ట్రానికి చెందిన 17 మంది విద్యార్థులు 'ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు' సాధించారని తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో వారిని అభినందించారు. ఢిల్లీలో నిర్వహించిన 'కౌశల్ దీక్షాంత్ సమారోహ్' వేడుకల్లో ప్రధాని మోడీచేతుల మీదుగా టాపర్ సర్టిఫికెట్లు అందుకున్న పి.మధులత (ఆర్‌అండ్ ఏసీ టెక్నీషియన్),డి.వందన(పెయింటర్ జనరల్), ఎస్.యామినీ వరలక్ష్మి(వుడ్ వర్క్ టెక్నాలజీ)లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**శ్రీశైలం ఆలయానికి సూర్య కన్‌స్ట్రక్షన్స్ మినీ బస్సు విరాళం:** విజయవాడకు చెందిన సూర్య కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ రూ.23 లక్షల విలువైన మినీ బస్సును శ్రీశైలం దేవస్థానానికి విరాళంగా అందచేసింది. ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ చేతుల మీదుగా బస్సు తాళం చెవిని దేవస్థానం అధికారులకు అందచేశారు. భక్తుల సౌకర్యార్థంఈబస్సును వినియోగించ నున్నారు. కార్యక్రమంలో సూర్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ ఎం.శ్రీనివాసరావు,20 సూత్రాల అమలు కమిటీ మాజీ చైర్మన్ వై.సాయిబాబు,శ్రీశైలం దేవస్థానం ఏఈఓ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## డీ అడిక్షన్ కేంద్రాల బలోపేతానికి రూ.33.80 కోట్లు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,అక్టోబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో డీ అడిక్షన్(మత్తు ప్రభావ విమోచన) కేంద్రాల బలోపేతానికి రూ.33.80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. జిల్లా, బోధనాసుపత్రుల్లో గల 21 కేంద్రాల్లో వైద్యపరికరాలు, మందులు, మౌళిక సదుపాయాల కల్పన, సాంకేతిక వ్యవస్థను మెరుగుపరచడం, సిబ్బందికి ప్రోత్సాహకాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ నుంచి ఎక్సైజ్ శాఖకు ప్రతిపా దనలు వెళ్లాయి. 21 కేంద్రాల ద్వారా వ్యసనాల బారిన పడినవారిని ఆ మాదక ద్రవ్యాలు తీసుకోవడంతో పాటు ఇతర వ్యసనాల నుంచి బయటకు తెచ్చి సన్మార్గంలో నడిచే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఇటీవల తెలిపారు. యువత వ్యసనాలకుదూరంగా ఉండాలని, చెడు సహవాసాలు చేయవద్దని, ఆరోగ్య సంరక్షణ, విలువలు ముఖ్యమని పేర్కొన్నారు. ఈ విమోచన కేంద్రాల ద్వారా వ్యసనాలకు గురైనవారికి నిపుణుల ద్వారా చికిత్స, ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశం వ్యసనాలకు గురైనవారికి కొత్త జీవితం ప్రసాదించడమేనని తెలిపారు. 2023-24లో 18147మందిఇన్‌పేషెంట్లు ఉండగా 2024 నుంచి సెప్టెంబర్ 2025నాటికి 22909 మంది ఇన్‌పేషెంట్లుగా సేవలు పొందారని గుర్తు చేశారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు పోరాడి సాధిస్తాం

### పోరాటాలకు బిసిలు సిద్ధం కావాలి:
### ఎంపి ఆర్.కృష్ణయ్య పిలుపు
### బిసి బిల్లు ఆమోదించడంలో కేంద్రం వెనుకంజ:
### తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్‌లు దక్కించుకు నేందుకు ఎంత వరకైనా తెగించి పోరాడి సాధిస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్య క్షుడు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. అవసరమైతే న్యాయ పోరాటం, ప్రజా పోరాటం చేస్తామని, ఇందుకు యావత్ బిసి ప్రజానీకం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కోలా జనార్ధన్ అధ్యక్షతన ఆదివారం బిసి సంఘాల-బిసి అఖిల పక్ష ప్రజా ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశం లక్డికాపూల్‌లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ సందర్బంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్‌లు ఇచ్చినప్పుడు 50 శాతం సీలింగ్ గుర్తుకు రాలేదా ? అని ప్రశ్నించారు. అగ్రకులాల జనభా 6 శాతం ఉంటే పది శాతం రిజర్వేషన్‌లు కల్పించారని, 56 శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తుంటే అగ్రవర్ణాల వారు కోర్టుకు వెళ్ళడం దారుణమన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్‌లు సాధించాలనే కోరికి ప్రతి ఒక్కరి నరనరాల్లో కసి ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టి అమోదం కోసం కేంద్రానికి పంపిందని చెప్పారు. గతంలో తమిళ నాడులో జయలలిత బిసి బిల్లు ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం లో ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టి 5 నెలలు గడుస్తున్న కేంద్రం నుంచి ఏలాంటి స్పందన రాలేదన్నారు. ఈ రోజుల్లో బిసిలు ఆనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటే తప్ప ఎమ్మెల్యేలు కూడా కాలేక పోతున్నారని, భవిష్యత్తు తరాలకు ఇలాంటి పరిస్థి తులు రాకుడదని చెప్పారు. ఈ వేదిక భవిష్యత్ తరాలకు బాటలు వేసే వేదికగా కావాలని, ఆ విధంగా కార్యాచరణను రూపొందించాలని మంత్రి కోరారు.

ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజ్యసభసభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మల్కా కొమరయ్య, రాజ్యసభ మాజీసభ్యుడు వి.హను మంతరావు, రాపోలు ఆనంద్‌భాస్కర్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం యాదయ్య యాదవ్, పుట్టా మధు, పలు బిసి సంఘాల నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, వాకిటి శ్రీహరి, గుజ్జ కృష్ణ, బండారు దత్తాత్రేయ, వి.హెచ్, మధుసూదనాచారి, రవిచంద్ర.

# విజయ్ టివికెతో బిజెపి అవగాహన!

## సంయమనం పాటించాలంటూ సలహా



**చెన్నై, అక్టోబరు 4:** కరూర్ తొక్కిసలాట తర్వాత చిక్కుల్లో పడిన సినీ నటుడు, టివికె అధినేత విజయ్‌ను మచ్చిక చేసుకుని వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు పెట్టుకుని లబ్ధి పొందాలని బిజెపి తహతహలాడుతోంది. ఇందులో భాగంగా కరూర్ ఘటనపై డిఎంకె ప్రభుత్వం టివికెని ఇబ్బంది పెట్టాలని చూస్తే తాము అండగా ఉంటామని బిజెపి సీనియర్ నాయకుడు ఒకరు విజయ్‌కి కబురు పంపించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కరూర్ ఘటనలో డిఎంకెని కూడా బాధ్యురాలిని చేయాలని తాము భావిస్తున్నామని, విజయ్ సంయమనం పాటించాలని ఆ నాయకుడు సూచించినట్లు వారు చెప్పారు. తన భవిష్యత్తు రాజకీయ ర్యాలీలపై సందిగ్ధంలో పడిన విజయ్‌ని తమ దారిలోకి తెచ్చుకుని ప్రజలలో ఆయనకు ఉన్న మాస్ ఇమేజ్ ద్వారా ఎన్నికల లబ్ధి పొందాలన్నది బిజెపి ఆలోచనగా కనిపిస్తోంది. కరూర్‌లో ఇటీవల జరిగిన ఘోర దుర్ఘటనపై శనివారం తీవ్ర విచారం వ్యక్తం చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఈ ఘటనకు ఎవరు బాధ్యులో నిగ్గుతేల్చి, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కరూర్ తొక్కిసలాట ఘటనపై మద్రాసు హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను, చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని ఎక్స్ పోస్టులో స్టాలిన్ తెలిపారు. ఇదిలాఉంటే కరూర్‌లో విజయ్ ర్యాలీ దుర్ఘటనపై బిజెపి నేతలు కొంతమేర తటస్థవైఖరితో ఉండటాన్ని పరిశీలకులు గమనించారు. ఈ సంఘటనను అస్త్రంగా మలుచుకుని తమిళనాడులో టివికెతో అవగాహనకు వచ్చి డిఎంకెను ఓడించాలన్న లక్ష్యంతో బిజెపి అగ్రనేతలున్నట్లు తెలుస్తోంది. ఇందుకు తగినట్లుగానే బిజెపి మాజీ చీఫ్ అన్నామలై వ్యాఖ్యలు కూడా ఇటీవల అదే తరహాలో ఉన్నాయని నాయకులు చెపుతున్నారు. అయితే టివికెనుంచి ఇదే విషయమై ఎలాంటి స్పష్టత రాలేదు. ముందు విచారణ పూర్తి అయి నిర్దోషులుగా వచ్చిన తర్వాతనే ఎలాంటి వ్యాఖ్యలయినా చేయాలని పార్టీ సీనియర్ కేడర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తమిళనాడు బిజెపి ఇంఛార్జ్‌గా నియమితులైన జయ్ పాండా ఈనెల 6న రాష్ట్ర పర్యటనకు రానున్నారు.

ఈ సందర్భంగా తమిళనాడులోని బిజెపి సీనియర్ నేతలు, పదాధికారులతో సమావేశం కానున్నారు. అటు, ఢిల్లీలో ఉన్న తమిళనాడు బిజెపి మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై.. కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన వివరాలు, దాని రాజకీయ ప్రభావంపై పార్టీ నాయకులకు నివేదిక ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేపై వ్యతిరేకత స్పష్టంగా ఉంటుందని భావిస్తోన్న బీజేపీ విపక్ష ఓట్ల చీలిపోకూడదనే వ్యూహంతో టివికెపై దృష్టి సారిస్తున్నారు.




## నలుగురి హత్యలపై న్యాయవిచారణ జరపాలి

### లేదంటే నేను జైలులోనే కొనసాగేందుకు సిద్ధమే!

### పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్

**లేహ్, అక్టోబరు 5:** లడఖ్‌కు రాష్ట్రహోదాకోసం డిమాండ్ చేస్తూ ఇటీవల లేహ్ ప్రాంతంలో జనం నిరసనలకు దిగగా అల్లర్లు చెలరేగాయి. ఆ అల్లర్లలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 90 మందికి పైగా గాయపడ్డారు. దాంతో లఢఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఆయన జైలు నుంచి ఓ సందేశంపంపారు. లఢఖ్ ఘర్షణల్లో నలుగురు ప్రాణాలు కోల్పోవడంపై స్వతంత్ర్య దర్యాప్తు జరిపించాలని, లేదంటే తాను జైల్లోనే ఉండిపోయేందుకు సిద్ధంగా ఉన్నానని వాంగ్‌చుక్ తన సందేశంలో హెచ్చరించారు. కాగా, వాంగ్‌చుక్ ప్రస్తుతం జోధ్‌పూర్ సెంట్రల్ జైలులో ఉన్నారు. సోదరుడు కాత్సే తాన్ దోర్జే లేతో పాటు న్యాయవాది ముస్తఫా హాజీలు ఆయనను కలిసిన సందర్భంగా ఈ సందేశాన్ని పంపారు. తాను శారీరకంగా, మానసికంగా బాగానే ఉన్నానని, తన కోసం ప్రార్థిస్తున్న వారికి ధన్యవాదాలు అని తన సందేశంలో వాంగ్‌చుక్ పేర్కొన్నారు. ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాననిఅన్నారు. నలుగురి హత్యలపై న్యాయ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. లేదంటే తాను జైలులోనేఉండేందుకు సిద్ధంగా ఉన్నాననిచెప్పారు. లఢఖ్‌కు రాష్ట్రహోదా కోసం ప్రజలు, లేహ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్‌చేస్తున్న డిమాండ్‌లకు మద్దతిస్తున్నానని పేర్కొన్నారు. ఈసందర్భంగా శాంతి, ఐక్యతను కాపాడుకోవాలన్నారు. అహింసా మార్గంలోనే మన పోరాటాన్ని శాంతియుతంగా కొనసాగించాలని ప్రజలకు సూచించారు. కాగా సోనమ్ వాంగ్‌చుక్ పిలుపుతోనే లేహ్‌లో ఆందోళనలు జరిగాయని ఆరోపించిన కేంద్రం జాతీయ భద్రతాచట్టం కింద ఆయనను అరెస్ట్ చేయించింది. ఈ చట్టం కింద అరెస్టయిన వ్యక్తిని విచారణ చేయకుండా 12 నెలలపాటు నిర్బంధించేందుకు చట్టం అనుమతిస్తుంది. ఈ క్రమంలోనే తన భర్తను విడుదల చేయాలంటూ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జే ఆంగ్మో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది.




## దగ్గుమందు తాగి 11 మంది చిన్నారుల మృతి

### చీటీ రాసిన డాక్టరు అరెస్టు

**భోపాల్, అక్టోబరు 5:** మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో 11 మంది చిన్నారుల మృతికి కారణమైన దగ్గుమందు రాసిన డాక్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ తాగిన పక్షంరోజుల్లోనే చిన్నారులు కిడ్నీ ఫెయిల్ అయి మృతిచెందారు. ఈనేపథ్యంలో కాఫ్ సిరప్‌సూచించిన డాక్టర్ ప్రవీణ్‌సోనీని పరాసియా ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ డాక్టర్ అయిన ప్రవీణ్ చింద్వారాలో ప్రైవేట్ క్లినిక్ నడుపుతున్నారు. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి చికిత్స కోసం తన వద్దకు వచ్చిన చిన్నారులకు ఆయన కోల్డ్రిఫ్ సిరప్‌ను సూచించారు. దీంతో 11మంది చిన్నారులు అస్వస్థతకు గురై మరణించారు. ఈ నేపథ్యంలో కోల్డ్రిఫ్‌సిరప్‌అమ్మకాలను మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిషేధించింది. డాక్టర్‌పై కేసునమోదుచేసిన పోలీసులు అదుపులోకి తీసుకుంది.ఆసిరప్‌ను ఉత్పత్తి చేస్తున్న శ్రీసన్ ఫార్మా స్యూటికల్స్‌పై ప్రభుత్వం కేసు నమోదుచేసింది. ఈ డ్రగ్ కిడ్నీలకు హాని కలిగించే విషపూరిత పదార్థాలతో కలుషితమైనట్లుగా అనుమానిస్తున్నారు.

## పాక్‌తో భారత్‌కు ఇబ్బందికలిగే ఒప్పందమేమీ రష్యాకులేదు!

### క్రెమ్లిన్ ప్రతినిధి వెల్లడి



**మాస్కో, అక్టోబరు 5:** ఫైటర్ జెట్ ఇంజిన్ల సరఫరా, తయారీకోసం పాకిస్తాన్‌తో రష్యా ఒప్పందం జరిగిందన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని నిజానికి పాకిస్థాన్‌తో అలాంటి ఒప్పందమేదీ చేసుకోలేదని భారత్‌కు ఇబ్బందికరంగా అనిపించేంత పెద్ద ఒప్పందాలను తాము ఆదేశంతో చేసుకోలేదని రష్యా స్పష్టం చేసింది. భారత్‌కు ఇబ్బందికరంగా మారే చర్యలు తాము చేపట్టబోమని స్పష్టం చేసింది.

పాకిస్థాన్‌తో అలాంటి ఒప్పందం జరిగినట్లు ఎలాంటి ఆధారం లేదు. రానున్న కొద్ది రోజుల్లో రష్యా, భారత్ మధ్య పెద్ద ఒప్పందాలు జరుగుతాయని విశ్లేషించే పరిశీలకులకు ఈ వార్తల్లో లాజిక్ కనిపించదు. భారత్ ఇబ్బందిగా ఫీల్ అయ్యేంత పెద్ద ఒప్పందం పాకిస్తాన్‌తో రష్యా చేసుకోలేదు. పాక్‌తో ఆ స్థాయి సహకారం లేదు. భారత్, రష్యాల మధ్య చాలా ఉన్నత స్థాయిలో పరిచయాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంలో ఇరు దేశాల సహకారాన్ని చెడగొట్టేలా ఎవరో ప్రయత్నాలు చేస్తున్నారని క్రెమ్లిన్ వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ యుద్ధ విమానాల కోసం రష్యా ఇంజిన్లను సరఫరా చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. పాక్‌లో ఉన్న చైనా తయారీ ఫైటర్ జెట్లలో వాడే ఇంజిన్లను రష్యా సరఫరా చేస్తోందని పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఈ వార్తలు దేశంలో పొలిటికల్ హీట్‌ను పెంచాయి. ప్రభుత్వ వైఖరిపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాయి.

బిజెపిపై కాంగ్రెస్ తీవ్రవిమర్శలుచేసింది. ప్రధాని నరేంద్ర మోడీ రష్యాను అత్యంత సన్నిహితమైన వ్యాపార భాగస్వామిగా చెబుతారని కానీ ఆ దేశం మన శత్రువుకు మద్దతునిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపణలు గుప్పించారు. మోడీది వ్యక్తిగతమైన దౌత్యం అని ఎద్దేవాచేశారు. రష్యా, పాక్‌మధ్య ఒప్పందం ఇతర దేశాలతో సంబంధాల విషయంలో ప్రధాని వైఫల్యాన్ని సూచిస్తుందని మండిపడ్డారు. ఆయన జాతీయ ప్రయోజనాలకంటే తనకు పేరు వచ్చే విషయాలకే ప్రాధాన్యతనిస్తారని ఘాటుగా వ్యాఖ్యానించారు. రష్యా ఎందుకు పాక్‌కు సహకారాన్ని అందిస్తుందో ప్రభుత్వం చెప్పి తీరాలన్నారు.

## కోళ్లు, గొర్రెల వివరాలు అడగవద్దని చెప్పా

### కుల గణనపై కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్

**బెంగళూరు, అక్టోబరు 5:** కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉండడంతో.. అధికారులు సర్వేను మరింత వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కులగణనకు వెళ్లే అధికారులకు ముందే తాను పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలను వారికి ఎన్ని కోళ్లు, గొర్రెలు, మేకలున్నాయి? ఎంత బంగారం ఉందనే వ్యక్తిగత ప్రశ్నలు, వివరాలు అడగవద్దని సూచించానన్నారు. సర్వే చేస్తున్న సమయంలో ప్రజలు పంచుకోలేని వ్యక్తిగత ప్రశ్నలు అడగవద్దని చెప్పినట్లు తెలిపారు. కానీ సర్వే నిర్వహించే అధికారులు స్వతంత్ర కమిషన్‌కు చెందిన వారు కాబట్టి.. ఆ సమయానికి వారు ఏమి చేస్తున్నారో తెలియదన్నారు.

రూ. 420 కోట్ల అంచనా వ్యయంతో నిర్వహిస్తున్న ఈ సర్వేలో 60 ప్రశ్నల ప్రశ్నాపత్రం ఉందని.. అందులో అడిగే అన్ని ప్రశ్నలకు కచ్చితంగా సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం లేదని శివకుమార్ అన్నారు. సమాధానం చెప్పడం ఇష్టం లేకపోతే అధికారులు వారిని బలవంతం చేయకూడదని కోర్టు సైతం పేర్కొన్నట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అభ్యంతరాలను, ఖర్చును ప్రస్తావిస్తూ, ఎవరు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా కులగణనను పూర్తి చేస్తామన్నారు.

2015లో కర్ణాటక వెనకబడిన వర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్రంలో మరోసారి కులగణనను చేపట్టింది. సెప్టెంబరు 22న ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 7న ముగియనుంది.

## భారీ వర్షాలకు విరిగిపడిన కొండచరియలు

### 17 మంది మృతి, మరికొందరికి గాయాలు




**డార్జిలింగ్, అక్టోబరు 5:** పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో మృతుల సంఖ్య 17కు చేరింది. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. మరికొందరికి తీవ్ర గాయాలయినట్లు స్థానికులు తెలిపారు. ఘటనా ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు బాలసోన్ నదిపై దూదియా వద్ద సిలుగుడిమరిక్ ప్రాంతాలను కలిపే ఇనుప వంతెన కుప్పకూలింది. దాంతో రాకపోకలు నిలిచిపోయాయి. కలింపాంగ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా పరిస్థితి దారుణంగా మారింది. 717 జాతీయ రహదారిపై కొండచరియలు విరిగి పడడంతో సిక్కిం–సిలిగురి మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. తీస్తా, మాల్ పర్వత ప్రాంత నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. భూటాన్‌లో భారీ వర్షాలతో బెంగాల్‌కు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది. ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు డార్జిలింగ్‌లోని పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు తూర్పు నేపాల్‌లోని కోషి ప్రావిన్స్‌లో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. 14 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. ఇలామ్ జిల్లాలో ఐదుగురు మరణించగా పటేగాన్, మన్సే బుంగ్, డ్యూమా, ధుసుని, రత్మాటే, ఘోసాంగ్ ప్రాంతాలలో మరో తొమ్మిది మంది మరణించారని అధికారులు తెలిపారు. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుండటంతో హెలికాప్టర్‌లను రంగంలోకి దింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు

## మణిపూర్‌లో ప్రభుత్వ పునరుద్ధరణకు బీరేన్‌సింగ్ కసరత్తు

**ఇంఫాల్,అక్టోబరు 5:** మణిపూర్ మాజీ సిఎం బీరేన్ సింగ్ నేతృత్వంలో బిజెపి ఎమ్మెల్యేలు ఢిల్లీలో మకాంవేశారు. ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆరాష్ట్రంలో ప్రభుత్వం పునరుద్ధరణ కోసం ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తెచ్చేందుకు వారు ప్రయత్నిస్తున్నారు. బిజెపి ఎమ్మెల్యేలు హెచ్ డింగో, రాబిన్‌ద్రో, ఎస్ రంజన్, మాజీ మంత్రి గోవిందాస్ కొంథోజామ్, హిల్ ఏరియాస్ కమిటీ చైర్మన్ డింగాంగ్లంగ్ గంగ్మేయ్ ఈబృందంలో ఉన్నారు. హోంమంత్రి అమిత్ షా, జెపినడ్డా, ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ప్రధాని బిజీ షెడ్యూల్ దృష్ట్యా ఆయనను వారు కలుస్తారా లేదా అన్నది సందేహంగా ఉన్నది. కాగా, బిజెపి కేంద్ర నాయకత్వాన్ని కలవడం, మణిపూర్‌లో కొత్తప్రభుత్వాన్ని త్వరగా ఏర్పాటు చేయాలని ఒత్తిడి చేయడం లక్ష్యంగా తాము ఢిల్లీకి చేరినట్లు బీరేన్‌సింగ్ తెలిపారు. రెండేళ్లుగా జాతి హింసతో ఆ రాష్ట్రం రగిలిన నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో సీఎం పదవికి ఆయన రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 13 నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మరోవైపు ఆగస్ట్‌లో పార్లమెంటు ఆమోదంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలల పాటు కేంద్రం పొడిగించింది. అయితే ఆ రాష్ట్రం కేంద్ర పాలనలో ఉన్నప్పటికీ అసెంబ్లీని రద్దు చేయలేదు. అసెంబ్లీని సస్పెన్షన్‌లో ఉంచారు.

## హమాస్ నిరాయుధీకరణలో వెనక్కితగ్గేదిలేదు

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు



**జెరూసలెం, అక్టోబరు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు హమాస్ పాక్షికంగా అంగీకరించిన మరుసటి రోజే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. హమాస్‌ను నిరాయుధీకరణ చేసే విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ఈ లక్ష్యాన్ని మంచి మాటలతో అయినా లేదా సైనిక చర్యతో అయినా సాధించి తీరతామని ఆదివారం స్పష్టం చేశారు. ఈ పరిణామం గాజా శాంతి చర్చల భవిష్యత్తుపై కొత్త సందేహాలను రేకెత్తిస్తోంది. డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో తెరపైకి వచ్చిన శాంతి ప్రణాళికలో భాగంగా యుద్ధాన్ని ముగించడం, బందీల విడుదల, గాజా పునర్నిర్మాణం వంటి కొన్ని అంశాలకు హమాస్ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో నెతన్యాహు విడుదల చేసిన ఒక వీడియో సందేశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ ప్రణాళిక ప్రకారం దౌత్యపరంగా లేదా మా సైనిక మార్గంలో హమాస్‌ను నిరాయుధీకరణ చేస్తాం. గాజాను నిస్సైనికీకరణ చేసి తీరతాం. ఇది సులభంగా జరగవచ్చు లేదా కఠినంగానైనా మేం చేసి చూపిస్తామని నెతన్యాహు హెచ్చరించారు. గాజాలో ఇజ్రాయెల్ సైన్యం నియంత్రణలో ఉన్న ప్రాంతాల నుంచి పూర్తిగా వైదొలగే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. మరోవైపు, బందీల విడుదల విషయంలో నెతన్యాహు ఆశాభావం వ్యక్తం చేశారు. మనం ఒక గొప్ప విజయం అంచున ఉన్నాం. రాబోయే కొద్ది రోజుల్లో, సుక్కోత్ పండుగ సమయంలోపే మన బందీలందరూ (మరణించిన వారితో సహా) తిరిగి వస్తారనే శుభవార్తను మీకు అందించగలనని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ అంశంపై సోమవారం ఈజిప్టులో ఇజ్రాయెల్, హమాస్ ప్రతినిధుల మధ్య కీలక చర్చలు జరగనున్నాయి. శాంతి చర్చలు ఒకవైపు జరుగుతున్నప్పటికీ గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా ఇజ్రాయెల్ జరిపిన తాజా వైమానిక దాడుల్లో ఆరుగురు మరణించినట్లు గాజా అధికారులువెల్లడించారు. ఇదిలా ఉండగా, ప్రాథమికంగా వెనక్కి వెళ్లేందుకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, హమాస్ ధ్రువీకరించిన వెంటనే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

## సంక్షిప్తంగా..

### కరూర్ తొక్కిసలాట పక్కా ప్రణాళికతో చేసిందే: ఖుష్బూ

**చెన్నై, అక్టోబరు 5:** టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ ర్యాలీలో తొక్కిసలాట ఘటనపై నటి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఖుష్బూసుందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా ప్రణాళికతో, కావాలని చేసినట్లు కన్పిస్తోందని ఆరోపిస్తూ.. తమిళనాడు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తొక్కిసలాట ఘటనలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందని ఖుష్బూ పేర్కొన్నారు. ఇది ఎవరో కావాలని సృష్టించినట్లు ఉందన్నారు. విజయ్ ర్యాలీకి ప్రభుత్వం సరైన స్థలం ఇవ్వలేదని విమర్శించారు. 41 మంది ప్రాణాలు కోల్పోయారని.. మౌనంగా ఉన్న సిఎం స్టాలిన్ దీనిపై మాట్లాడాలన్నారు. ర్యాలీలో పోలీసులు లాఠీచార్జి ఎందుకు చేశారని ఆమె ప్రశ్నించారు. దీనిని సంబంధించిన చాలా విడియోలు బయటకు వచ్చాయన్నారు. కరూర్ విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి టివికెకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు.

### భారత్ నుంచి అంటార్కిటికాకు రవాణా విమానం!




**పనాజీ, అక్టోబరు 5:** భారత్‌నుంచి నేరుగా అంటార్కిటికాకు తొలిసారి రవాణా విమానం వెళ్లింది. దీనిలో భారీ సైన్స్‌పరికరాలను పంపించారు. ఇందుకోసం రష్యా తయారీ ఐఎల్–76 అనే భారీ విమానం వినియోగించారు. దీనిని డ్రోనింగ్ మౌడ్ ల్యాండ్ అండ్ ఎయిర్ నెట్‌వర్క్ నిర్వహిస్తోంది. ఈ విమానంలో మొత్తం 18 టన్నుల దుస్తులు, ఔషధాలు, నిత్యావసరాలను పంపించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ విమానం గోవాలోని మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి వెళ్లింది. ఇది దక్షిణాఫ్రికాకు వెళ్లి.. అక్కడి కేప్‌టౌన్ నగరం మీదుగా తన గమ్యాన్ని చేరుకోనుంది. మన దేశం అంటార్కిటికాలో భారతీ, మిత్ర అనే రెండు రీసెర్చి బేస్‌లను నిర్వహి స్తోంది. 1981 నుంచి భారత్ అంటార్కిటికాలో ప్రయోగాలు చేస్తోంది. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ మార్పులు, అనుమతుల కోసం సుదీర్ఘకాలం ఎదురుచూడాల్సి రావడం, సముద్ర మార్గంలో తరలింపు ఆధారపడదగ్గది కాకపోవడం వంటివి నేషనల్ సెంటర్ ఫర్ పోలార్ అండ్ ఓషన్ రీసెర్చికి ఆందోళనకరంగా మారాయి.

### అలనాటి బాలివుడ్‌నటి సంధ్యాశాంతారామ్ కన్నుమూత



**ముంబయి, అక్టోబరు 5:** ప్రముఖ హిందీ సినీ నటి, దిగ్గజ దర్శకుడు వి. శాంతారామ్ సతీమణి సంధ్యా శాంతారామ్ (94) కన్నుమూశారు. వయోభారంతో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆమె తన స్వగృహంలోనే తుదిశ్వాస విడిచారని సమాచారం. ఆమె మరణం పట్ల చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. సంధ్యా శాంతారామ్ సినీ రంగంలో సుదీర్ఘకాలం పాటు తనదైన ముద్ర వేశారు. ఆమె హిందీతో పాటు మరాఠీ సినిమాల్లో కూడా విజయవంతంగా నటించారు. అమర్ భూపాలి, ఝనక్ ఝనక్ పాయల్ బాజే, నవరంగ్, పింజారా వంటి చిత్రాలు ఆమెకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. ఈ చిత్రాలలో ఆమె పోషించిన పాత్రలు, ముఖ్యంగా ఆమె నృత్య ప్రదర్శనలు ఆమెను కలల నటిగా నిలిపాయి. నృత్యకళలో ఆమె చూపిన ప్రత్యేక ప్రతిభ ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. సంధ్యా శాంతారామ్ మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేశారు.

### ఖలిస్థానీ వేర్పాటువాదసంస్థలకు కెనడానుంచే నిధులు!

**టొరంటో, అక్టోబరు 5 :** ఖలిస్థానీ వేర్పాటువాద సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందుతున్నాయన్న వాస్తవాన్ని కెనడా ప్రభుత్వం తొలిసారి అధికారికంగా అంగీకరించింది. దేశంలోని మనీలాండరింగ్, ఉగ్రవాద ఫండింగ్‌పై విడుదల చేసిన ఒక కీలక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపింది. సేవా సంస్థల ముసుగులో జరుగుతున్న ఈనిధుల మళ్లింపుపై కెనడా ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. కెనడా ఆర్థిక శాఖ ఇటీవల విడుదల చేసిన అసెస్‌మెంట్ ఆఫ్ మనీలాండరింగ్, టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్స్ ఇన్ కెనడా 2025నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ సిక్ యూత్ ఫెడరేషన్ వంటి ఖలిస్థానీ వేర్పాటువాద గ్రూపులతో పాటు హమాస్, హెజ్‌బొల్లా వంటి సంస్థలు కూడా కెనడాలోని వ్యక్తులు, సంస్థల నుంచి ఆర్థిక సహాయం పొందుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది.

## కేరళ అదృశ్య వ్యక్తికి రూ.25 కోట్ల బంపర్ లాటరీ



**తిరువనంతపురం, అక్టోబరు 5:** కేరళకు చెందిన ఓ వ్యక్తి జాక్ పాట్ కొట్టాడు. కేరళ తిరువోణం బంపర్ లాటరీలో గుర్తుతెలియని వ్యక్తి రూ.25 కోట్లు గెలుచుకున్నాడు. అయితే లాటరీ ఫలితాలు ప్రకటించి ఒక రోజైనా లాటరీ మొదటి బహుమతి విజేత ఎవరో ఇంకా మిస్టరీగానే ఉంది. విజేతకు లాటరీ టికెట్ (టిహెచ్ 577825) ఎర్నాకుళంలోని నెట్టూర్‌కు చెందిన లాటరీ ఏజెంట్ లతీఫ్ విక్రయించారని వెల్లడైంది. అయితే లాటరీ ప్రైజ్‌ను అందుకునేందుకు విజేత ఇంకా ముందుకు రాకపోవడం గమనార్హం. మరోవైపు, లాటరీలో రూ.25 కోట్లు గెలుచుకున్న వ్యక్తి నెట్టూర్ ప్రాంత వాసేనని తెలుస్తోంది. అజ్ఞాత వ్యక్తికి లాటరీ టికెట్‌ను డ్రాకు కేవలం ఒక రోజు ముందు అమ్మానని లతీఫ్ చెప్పాడు. అయితే దానిని ఎవరు కొన్నారో తనకు కచ్చితంగా తెలియదన్నాడు. తొలుత కొబ్బరి నూనె వ్యాపారి అయిన లతీశ్, ఇప్పుడు లాటరీ ఏజెన్సీని నడుపుతున్నాడు. రూ.25 కోట్ల విజేతకు టికెట్ అమ్మడం ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ సంవత్సరం తిరువోణం బంపర్ (బీఆర్92) టికెట్లను అమ్మడం పట్ల లతీశ్ చాలా సంతోషంగా ఉన్నాడు. లాటరీలో మొదటి బహుమతి టికెట్‌ను లతీఫ్ అమ్మడం గత మూడు నెలల్లో ఇది రెండో సారి. ఈ క్రమంలో తాను సాధించిన ఘనత గురించి లతీశ్ ఆనందం వ్యక్తం చేశాడు. నేను అమ్మిన టికెట్ బహుమతి గెలుచుకున్నందుకు నేను 100 శాతం సంతోషంగా ఉన్నాను. నేను దేవునికి కృతజ్ఞతలు చెప్పుకోవాలని లతీశ్ అన్నాడు. రూ. 25 కోట్ల బంపర్ బహుమతిని అమ్మే ఏజెంట్‌కు దాదాపు 10 శాతం అంటే రూ. 2.5 కోట్ల కమీషన్ లభిస్తుంది. ట్యాక్స్ రూ. 6.6 కోట్లుపోనూ రూ.15.40 కోట్లు ఉంటుంది. మొత్తం ఆదాయం రూ.15 కోట్లు దాటినందున పన్నుపై 37శాతం సర్ ఛార్జ్ (సుమారు రూ2.5 కోట్లు)ను విధిస్తారు. ఇవన్నీ పోనూ మిగతా డబ్బులు లాటరీ విజేతకు దక్కుతాయి. బంపర్ లాటరీ టికెట్లు రిలీజ్‌మరోవైపు, పూజ బంపర్ లాటరీ టికెట్లను కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్ విడుదల చేశారు. తిరువనంతపురంలోని గోర్కీ భవన్‌లో జరిగిన తిరువోణం బంపర్ డ్రా వేడుకకు ముందు ఈ టికెట్లను రిలీజ్ చేశారు. ఈ పూజ బంపర్ లాటరీ డ్రాలో మొదటి బహుమతి విజేతకు రూ.12 కోట్లు అందుతాయి. ఈ బంపర్ లాటరీ టికెట్ ధర రూ.300గా నిర్ణయించారు. 3,32,130 మంది బహుమతులు అందజేయనున్నారు. పూజ బంపర్ లాటరీ డ్రా నవంబర్ 22న మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

06-10pg12 VJA_06-10pg10.qxd 10/5/2025 11:13 PM Page 1



## బాక్సింగ్ ఫెడరేషన్ కప్‌లో సెమీస్‌కు భారత్ మహిళా బాక్సర్లు



**న్యూఢిల్లీ:** బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కప్-2025లో భారత్ మహిళా బాక్సర్లు అద్భుత ప్రతిభ కనపరిచి సెమీస్‌కు చేరుకున్నారు. వీరిలో మంజు రాణి, అంకుషిత, అరుంధతి, ప్రియ, పర్వీన్ ఉన్నారు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతక విజేత మంజు రాణి (రైల్వేస్) 5:0 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అలాగే ప్రపంచ యూత్ ఛాంపియన్ అంకుషిత బోరో (అస్సాం), మాజీ యూత్ వరల్డ్ ఛాంపియన్ అరుంధతి చౌదరి (సర్వీసెస్), అండర్22 రజత పతక విజేత ప్రియా (హర్యానా), ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత పర్వీన్ హుడా (ఎస్ఎఐ) కూడా ఆధిపత్య విజయాలతో సెమీఫైనల్‌ను నిర్ధారించారు. ఇక పురుషుల విభాగంలో, ప్రపంచ కప్ బ్రెజిల్ కాంస్య పతక విజేత మనీష్ రాథోడ్ (ఎఐపి), అండర్ 22 ఆసియా కాంస్య పతక విజేత రాకీ (ఎఐపి), ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత అమిత్ పంఘల్ (సర్వీసెస్) తమ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత మహ్మద్ హుసాముద్దీన్ (సర్వీసెస్) తన ఖ్యాతిని నిలబెట్టుకున్నాడు. బిఎఫ్ఐ కప్ ఎలైట్ పురుషుల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో తన ప్రారంభ బౌట్‌లో సర్వీసెస్‌కు చెందిన హర్ష్‌పై 5:0 తేడాతో ఆధిపత్యం చెలాయించాడు.


## అమెరికా చేతిలో భారత్ చిత్తు

### గుకేష్, అర్జున్, దివ్య, సాగర్ టీం ఓటమి




**న్యూఢిల్లీ:** చెక్‌మేట్ టోర్నమెంట్‌లో అమెరికా చెస్ జట్టు చేతిలో భారత్ చెస్ జట్టు ఓటమి చెందింది. యుఎస్ఎ వర్సెస్ ఇండియా అనే విలక్షణమైన మ్యాచ్‌లో భారత చెస్ జట్టు 0-5 తేడాతో బలమైన యుఎస్ఎ జట్టుచేతిలో చిత్తయింది. డల్లాస్, టెక్సాస్‌లోని ఆర్లింగ్టన్, ఈ స్పోర్ట్స్ స్టేడియంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఈ ఈవెంట్ లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్, ఎరిగైసి అర్జున్, ఇటీవల మహిళల ప్రపంచ కప్ ఛాంపియన్ దివ్య దేశ్‌ముఖ్, హికారు నకమురా, ఫాబియానో కరువానా వంటి అగ్ర ఆటగాళ్లతో కూడిన భారత్, అమెరికా దేశాల టాప్ చెస్ స్టార్లు తలపడ్డారు. ఫాబియానో కరువానాతో తలపడిన అర్జున్ భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ పావులు కదపడంలో వెనుకబడిపోయాడు. ఆ తర్వాత వాజ్ అడెవుమి చేతిలో ఓడిపోయాడు. ఇటీవల పట్టాభిషేకం చేసిన యిప్‌తో జరిగిన మ్యాచ్‌లో దివ్య ఒత్తిడిలో తడబడింది. ఫలితంగా ఈ మ్యాచ్‌లో యిప్ 3-0 ఆధిక్యాన్ని యుఎస్ఎకి అందించాడు. ఆ తర్వాత రోజ్‌మన్‌తో జరిగిన పది నిమిషాల ఆటను షా డ్రాగా ముగించాడు. ఇక గుకేష్ వరుసగా పది, ఐదు నిమిషాల మ్యాచ్‌లలో నకమురాతో డ్రా చేసుకున్నాడు. దీంతో భారత్ 0-5 తేడాతో ఓడిపోయింది.

ఆట




### ఫెనెస్టా ఓపెన్‌లో ఛాంపియన్స్‌గా

# మనీష్, వైష్ణవి

**న్యూఢిల్లీ:** ఫెనెస్టా ఓపెన్ నేషనల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2025, పురుషుల, మహిళల సింగిల్స్ విభాగంలో భారత్ ప్లేయర్లు మనీష్ సురేష్ కుమార్, వైష్ణవి అడ్కర్ ఛాంపియన్లుగా నిలిచారు. న్యూఢిల్లీలో జరిగిన తమిళనాడుకు చెందిన మనీష్, మహారాష్ట్రకు చెందిన వైష్ణవి వరుసగా పురుషుల మరియు మహిళల సింగిల్స్ టైటిళ్లను కైవసం చేసుకుని తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో, మనీష్ 6-4, 6-2 తేడాతో కీర్తివాసన్ సురేష్‌ను ఓడించి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. మొదటి సెట్‌ను హోరాహోరీగా ఎదుర్కొన్న తర్వాత, మనీష్ తన జోరును కొనసాగించి రెండవ సెట్‌ను ముగించి కిరీటాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక మహిళల సింగిల్స్ ఫైనల్ పోరులో వైష్ణవి అడ్కర్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించి, ఆకాంక్ష నిట్టూర్‌ను 6-1, 6-2 తేడాతో ఓడించింది. వైష్ణవి దూకుడుగా ప్రారంభించి ప్రారంభంలోనే బ్రేక్ చేసి, తన ఖచ్చితమైన షాట్ మేకింగ్ మరియు దృఢమైన సర్వ్‌ను ఉపయోగించి వరుస సెట్లలో టైటిల్‌ను కైవసం చేసుకుంది. కాగా అండర్18 విభాగంలో, హర్షిణి ఎన్ 6-1, 2-6, 6-4 తేడాతో స్నిగ్ధ కాంతపై మూడు గంటల పాటు ఉత్కంఠభరితంగా జరిగిన పోరులో పోరాడి బాలికల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇక హృతిక్ కటకం గాయం కారణంగా రిటైర్ కావడంతో తవిష్ పహ్వా బాలుర సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది, స్కోరు 7-6(2), 1-0తో తవిష్‌కు అనుకూలంగా ఉంది. పురుషుల డబుల్స్ ఫైనల్‌లో నితిన్ కుమార్ సిన్హా-మాన్ కేశర్వాణి, మనీష్ సురేష్‌కుమార్-అభినవ్ సంజీవ్ ఎస్‌లను 6-4, 3 -6 (10-5) తేడాతో ఓడించి విజయం సాధించారు. మహిళల డబుల్స్‌లో ఆకాంక్ష నిట్టురే-సోహా సాదిక్ జట్టు, జత పూజా ఇంగలే-యుబ్రాని బెనర్జీలను 6-2, 6-2 తేడాతో ఓడించింది.

# ముగ్గురు ఔట్

### ఛాంపియన్స్ ట్రోఫీ విజేతలకు షాక్

## జడేజా, షమీ, వరుణ్‌లకు ప్లేస్ నిల్

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ విజయానికి కారణమైన టీమిండియాకు నాయకత్వం వహించిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించారు. ఇదే సమయంలో ఈ ట్రోఫీ విజయానికి కీలకమైన మరో ముగ్గురు ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించారు. వారిలో రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నారు. ఈ








నెల 19 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా పర్యటనలో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీమిండియా సభ్యులను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) పురుషుల సెలక్షన్ కమిటీ ప్రకటించింది. ఏడు నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును విజయపథంలో నడిపించిన కెప్టెన్ రోహిత్ స్థానంలో శుభ్‌మాన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించడం వివాదాస్పదమైంది. అయితే ఆస్ట్రేలియా టెస్ట్‌లో ప్లేయర్‌గా రోహిత్‌కు అవకాశం కల్పించారు. దీంతో రోహిత్ భవిష్యత్తు ఇప్పటికే ప్రశ్నార్థకంగా ఉంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీని ఎంపిక చేయలేదు. ఛాంపియన్స్ ట్రోఫీలో, షమీ సెమీఫైనల్‌లో 3 వికెట్లు పడగొట్టి, జట్టు ఫైనల్‌కు చేరుకోవడానికి సహాయం చేశాడు. అతను టోర్నమెంట్‌లో భారత జట్టు తరపున అత్యంత విజయవంతమైన బౌలర్. తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. కానీ, ఇప్పుడు అతనికి జట్టులో చోటు లేదు. షమీ మాత్రమే కాదు, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ కూడా తొమ్మిది వికెట్లు పడగొట్టి, ఛాంపియన్స్ ట్రోఫీలో షమీ వికెట్‌ను సమం చేశాడు. భారత జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. సెమీఫైనల్, ఫైనల్‌లో వరుణ్ ఆర్థికంగా బౌలింగ్ చేశాడు. చెరో 2 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శన ఉన్నప్పటికీ, ఆస్ట్రేలియా పర్యటనకు అతనిని తప్పించడం ఆశ్చర్యకరం. మరో ముఖ్యమైన నిర్ణయం రవీంద్ర జడేజాను తప్పించడం. జడేజా టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగం. కానీ ఆ టోర్నమెంట్ అతనికి అంతగా ఆకట్టుకోలేదు. కేవలం 5 వికెట్లు మాత్రమే తీసుకుని 50 పరుగులు మాత్రమే చేశాడు. అయినప్పటికీ, ఇటీవల ఇంగ్లాండ్‌తోను, ఇప్పుడు వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్‌లలో తన బ్యాటింగ్‌తో తనను తాను నిరూపించుకున్నాడు. అయితే, ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయకుండా పక్కనపెట్టారు.



## ఇరానీ కప్ విజేత విదర్భ

### రెస్ట్ ఆఫ్ ఇండియాకు షాక్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ ఛాంపియన్ విదర్భ తమ జోరును చూపిస్తూ ఇరానీ కప్ నూ దక్కించుకుంది. బ్యాటర్లతో పాటు స్పిన్నర్ దూబే చెలరేగడంతో రెస్ట్ ఆఫ్ ఇండియాకు షాకిస్తూ మూడోసారి ట్రోఫీని అందుకుంది. 2018, 2019లో ఇరానీ కప్ విజేత అయిన విదర్భ ఈసారి కూడా ఛాంపియన్‌గా నిలిచింది. దూబే నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిని కూల్చడంతో 93 పరుగుల తేడాతో గెలుపొందింది. శతకంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన అథర్వ తైడే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. విదర్భ నిర్దేశించిన 361 పరుగుల ఛేదనలో రెస్ట్ ఆఫ్ ఇండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. 35/2తో ఐదో రోజు ఇన్నింగ్స్ కొనసాగించిన ఆ జట్టు ఐదో ఓవర్లోనే కెప్టెన్ రజత్ పాటిదార్ వికెట్ కోల్పోయింది. రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్‌లు సైతం త్వరగా వెనుదిరగడంతో 80 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది రెస్ట్ ఆఫ్ ఇండియా. అనంతరం యశ్ ధుల్(92), సరాన్ష్ జైన్(29)లు ఆరో వికెట్‌కు 53 పరుగులు జోడించింది ఆదుకున్నారు. కానీ, జైన్ ఎల్బీగా ఔట్ కావడంతో 156/6తో లంచ్‌కు వెళ్లింది రెస్ట్ ఆఫ్ ఆండియా. ఆ తర్వాత మానవ్ సుతార్ (56), ధుల్ ద్వయం 103 పరుగుల భాగస్వామ్యంలో విదర్భను భయపెట్టారు. కానీ సెంచరీకి చేరువైన ధుల్‌ను, అన్షుల్ కంబోజ్‌ను యశ్ ఠాకూర్ ఔట్ చేయడంతో ఆ జట్టు ఆశలు ఆవిరయ్యాయి. టీ బ్రేక్ లోపే రెస్ట్ ఆఫ్ ఇండియాను 267కు ఆలౌట్ చేసిన విదర్భ హ్యాట్రిక్ ట్రోఫీతో చరిత్ర సృష్టించింది. నాగ్‌పూర్‌లోని వీసీఏ స్టేడియంలో విదర్భ బౌలర్ల ధాటికి రెస్ట్ ఆఫ్ ఇండియా కుప్పకూలింది. తొలి వికెట్‌కు 52 పరుగుల శుభారంభం లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయింది. కెప్టెన్ రజత్ పాటిదార్(66), అభిమన్యు ఈశ్వరన్(52)లు రాణించగా, యశ్ ఠాకూర్ విజృంభణతో ఆ జట్టు214కే ఆలౌట్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో అథర్వ తైడే(143) మారథాన్ ఆటతో ఆదుకోగా, యశ్ రాథోడ్(91) మెరవగా విదర్భ 312 రన్స్ చేసింది. రెస్ట్ ఆఫ్ ఇండియా బౌలర్లలో ఆకాశ్ దీప్ (351), సరన్ష్ జైన్(294)లు రాణించారు.

## నిర్ణయాత్మక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 316 భారీ స్కోర్



### 172 / 3తో క్రీజులో భారత్

### కెప్టెన్ శ్రేయస్, రియాన్

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో ఆసీస్ భారీ స్కోర్ చేసింది. ఆదివారం టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.1 ఓవర్లలో 316 పరుగుల స్కోర్ చేసింది. కూపర్ కన్నోలీ 64, లియామ్ స్కాట్ 73, కెప్టెన్ జాక్ ఎడ్వర్డ్స్ 89తో అర్ధ సెంచరీలు చేసి సత్తా చాటి ఆసిస్ భారీ స్కోర్ చేసేందుకు దోహదపడ్డారు. 44 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన దశలో కన్నోలీ, లిచ్లన్ షా (32) సాయంతో ఆసీస్ ఇన్నింగ్స్‌కు జీవం పోశాడు. ఆ తర్వాత లియామ్ స్కాట్, ఎడ్వర్డ్స్ సంచలన ఇన్నింగ్స్‌లతో భారీ స్కోకర్ అందించారు. భారత్ బౌలర్లలో అర్షదీప్ షింగ్, హర్షిత్ రాణా చెరో 3 వికెట్లు తీయగా, పార్ట్ టైమ్ బౌలర్ ఆయుష్ బదోని 2, గుర్జప్నీత్ షింగ్, నిషాంత్ సంధు తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 317 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ శతకంతో విరుచుకుపడటంతో 24 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేసింది. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ తన శైలికి విరుద్ధంగా నిదానంగా ఆడి 25 బంతుల్లో 22 పరుగులు చేసి ఔటయ్యాడు. తిలక్‌వర్మ 3 పరుగులతో నిరాశపరిచాడు. కెప్టెన్ శ్రేయష్ అయ్యర్ (17), రియాన్ పరాగ్ (22) క్రీజ్‌లో ఉన్నారు. భారత్ గెలవాలంటే 26ఓవర్లలో మరో145 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో ఇంకా 7 వికెట్లు ఉన్నాయి.

వాణిజ్యం

## చిన్న బ్యాంకుల్లోనూ సీనియర్ సిటిజన్స్‌కు అధిక వడ్డీ!



**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** అధిక వడ్డీ కోరుకునే వారికి పలు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇపుడు అధిక వడ్డీలు ఆఫర్ చేస్తున్నాయి. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 3 సంవత్సరాల మెచ్యూరిటీ టెన్యూర్ గల్ డిపాజిట్లకు గరిష్టంగా 8.15 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్ రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి అసలు, వడ్డీ కలిపి రూ. 6,21,830 వరకు వస్తాయి. స్లైస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 18 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు టెన్యూర్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ అందిస్తోంది. ఇందులో సీనియర్ సిటిజన్ రూ.5 లక్షలు జమ చేస్తే 3 ఏళ్ల నాటికి చేతికి అసలు వడ్డీ కలిపి రూ. 6,15,850 వరకు వస్తుంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం 2 ఏళ్ల నుంచి 3 సంవత్సరాల వరకు మెచ్యూరిటీ ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఏకంగా 8 శాతం వడ్డీ ఇస్తోంది. శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రస్తుతం 3 ఏళ్ల టర్మ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.50 శాతం మేర వడ్డీ అందిస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేసినట్లయితే మెచ్యూరిటీ తర్వాత చేతికి మొత్తం రూ. 6,12,000 పైన అందుతాయి. చాలా మంది స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెనకడుగు వేస్తారు. అయితే, వీటిల్లోనూ డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత బీమా కవరేజీ ఉంటుంది.

## నెలలో రూ.23,885 కోట్ల ఎఫ్‌పిఐల విత్‌డ్రా!




**ముంబయి, అక్టోబరు 5:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి సెప్టెంబరు నెలలో రూ.23,885 కోట్ల రూపాయలు విత్‌డ్రాచేసుకునానరు. దీనితోఈ ఏడాది ఇప్పటివరకూ మార్కెట్లనుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.1.58 లక్షలకోట్లుగా ఉన్నాయని డిపాజిటరీ డేటా వివరాలతో స్పష్టం అవుతోంది. వరుసగామూడోనెలలో కూడా విదేశీ ఇన్వెస్టర్లు విత్‌డ్రాకే మొగ్గచూపినట్లు తెలుస్తోంది. ఆగస్టులో 34,990 కోట్లు, జులైలో 17,700 కోట్లు కూడా విత్ అయ్యాయి. మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చి సంస్థ ప్రిన్సిపల్ మేనేజర్ హిమాంశు శ్రీవాస్తవా మాట్లాడుతూ ఈ అమ్మకాలు అనేక అంశాలతోముడిపడి ఉన్నాయని, అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత పాలసీ మార్పులు వంటివి కూడా తోడవుతున్నాయన్నారు. అలాగే భారత దిగుమతులపై అమెరికా 50శాతం సుంకాలు, హెచ్‌వన్‌బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంపు వంటివి ఎగుమతి ఆధారిత రంగాల సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని చెప్పారు. వీటితోపాటు భారత్‌రూపాయి గణనీయంగా పతనం అయింది. డాలరుతో రూపాయి మారకం విలువలు రికార్డుస్థాయికి క్షీణించాయి. జిఎస్టీ హేతుబద్ధీకరణతో కొంతమేర మార్కెట్లకు ఊతం ఉంటుందని కొందరు ట్రేడర్లు చెపుతున్నారు. ఇప్పటికీ కూడా భారత్ ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధిచెందుతునన దేశంగా పరిగణించవచ్చని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. భారత్ డెట్ మార్కెట్లలో ఎఫ్‌పిఐలు 1085 కోట్లు పెట్టుబడులు పెట్టారు. డెట్ మార్కెట్లలో ఎఫ్‌పిఐల పరిమితి 1213 కోట్లవరకూ ఉంది. ఆపరిమితికి లోబడే విదేశీ పెట్టుబడులు వచ్చినట్లు విశ్లేషకుల అంచనా.

## క్యాష్ ఆన్ డెలివరీలపై అదనపు ఛార్జీలు



### దోపడీని ఉపేక్షించమని కేంద్రం సీరియస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఆన్‌లైన్ కొనుగోళ్లలో వినియోగదారుల్ని ఆకర్షించే ముఖ్య సదుపాయాల్లో క్యాష్ ఆన్ డెలివరీ కూడా ఒకటి. అయితే ఇక్కడ ప్రముఖ ఇ కామర్స్ సంస్థలు ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నాయన్న ఫిర్యాదులపై కేంద్రం దృష్టిసారించింది. ఎట్టిపరిస్థితుల్లోనుపేక్షించేదిలేదని, కఠిన చర్యలు తప్పవని కేంద్ర వినియోగ వ్యవహారాలశాఖ హెచ్చరించింది. ఈకామర్స్‌సంస్థలు సైలెంట్‌గా ఎక్కువ వసూలు చేస్తున్నాయన్న సంగతి అందరికీ తెలియకపోయినా ఇలా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్న ఇ కామర్స్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఇది కస్టమర్లను దోపిడీకి గురి చేయడమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై దర్యాప్తునకు ఆదేశించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. ఇటీవల పలు ఇ కామర్స్ సంస్థలు సీవోడీ (క్యాష్ ఆన్ డెలివరీ) ఆప్షన్ ఎంచుకున్నందుకు ప్రత్యేకంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లుగా వినియోగదారుల వ్యవహారాల విభాగానికి కంప్లైంట్స్ వచ్చాయి. ఇ కామర్స్ సంస్థలు ఆఫర్ హ్యాండ్లింగ్ ఫీజు, పేమెంట్ హ్యాండ్లింగ్ ఫీజు, ప్రొటెక్ట్ ప్రామిస్ ఫీజు అని కొత్త కొత్త ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. ఈ పోస్టుపై కేంద్ర మంత్రి వెంటనే స్పందించారు. ఇలా అదనపు ఛార్జీలు వసూలు చేయడం అనేది వినియోగదారుల్ని తప్పుదోవ పట్టించి దోపిడీ చేసే చీకటి విధానమే అని అన్నారు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఇ కామర్స్ సెక్టార్‌లో పారదర్శకత, న్యాయమైన విధానాలు కొనసాగించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేసింది కేంద్రం. ఆన్‌లైన్ షాపింగ్ అనేది.. వినియోగదారులకు మరింత విశ్వసనీయంగా ఉండేలా ఇ కామర్స్ సంస్థల మోసపూరిత విధానాల్ని నియంత్రించేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది.


## ఈక్విటీలపై కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు

### ఈ వారంలో సెన్సెక్స్, నిఫ్టీల ట్రేడింగ్‌లో కీలక పరిణామాలు



**ముంబయి, అక్టోబరు 5:** భారత్ ఈక్విటీ మార్కెటుకు ఈ వారంలో అంతర్జాతీయ పరిణామాలు స్థూల ఆర్థిక గణాంకాలతోపాటు ఐటి దిగ్గజాలు టిసిఎస్ వంటి వాటి కార్పొరేట్ ఫలితాల ప్రభావం అధికంగా ఉంటుంది. విదేశీ ఫండ్స్ రాకపైనా ట్రేడర్లు దృష్టిసారిస్తారు. సెప్టెంబరులో ఎఫ్‌పిఐలు ఎక్కువ విత్‌డ్రా కావడంతో ట్రేడర్లు అప్రమత్తం అయ్యారు. ఈ వారం రెండోత్రైమాసికం ఫలితాల సీజన్‌గా ఉంటుంది. టిసిఎస్ ఈనెల 9న ఫలితాలు వెల్లడిస్తుంది. హెచ్‌ఎస్‌బిసి సర్వీస్, కాంపోజిట్ పిఎంఐ గణాంకాలు కూడా అదేరోజువ ఇడుదలవుతాయి. అలాగే ఇప్పటివరకూ బ్యాంకింగ్‌రంగంలోని రుణాలు, డిపాజిట్ల వృద్ధికూడా ప్రభావితంచేస్తాయంన్నది అంచనా. ఇక ఈ వారంలోనే భారీ ఐపిఒలు వస్తున్నాయి. టాటాక్యాపిటల్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వంటి మెగా ఐపిఒలు వస్తున్నాయి. అలాగే ఫెడ్‌రిజర్వు మినిట్స్, నిరుద్యోగ గణాంకాలు, వినియోగరంగ సెంటిమెంట్‌లు కూడా ఈ వారం మార్కెట్లకు కీలకం అవుతాయని విశ్లేషకుల అంచనా. డాలరుతో రూపాయి మారకం విలువలు, పదేళ్ల బాండ్ల రాబడులు, బంగారం వెండి ఆభరణాల ధరవరలు కూడా ఈక్విటీసూచీల్లో ఆరంగ కంపెనీలపై ప్రభావంచూపిస్తాయి. అలాగే ఐటి దిగ్గజాల్లో కొనసాగుతున్న లేఆఫ్‌లు, విదేశీ ఉద్యోగులకు అమెరికా టెక్ కంపెనీల ఉద్వాసన వంటివి టెక్కోరంగం షేర్లపై ప్రభావం ఉంటుంది. గతవారంలో బిఎస్ఇ సెన్సెక్స్ 780.71 పాయింట్లుపెరిగితే నిఫ్టీ 239.55 పాయింట్లవరకూ పెరిగింది. శెలవులకారణంగా గతవారం కొద్దిరోజులే ట్రేడింగ్‌జరిగినా ఈ వారం రెండోత్రైమాసిక ఫలితాలు మార్కెట్లకు కీలకం కానున్నాయి.

## బిట్‌కాయిన్ రికార్డు ధర!



**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ఈ రోజు మరోసారి సరికొత్త రికార్డుస్థాయికి చేరింది. ఆదివారం ఆసియా మార్కెట్లలో బిట్‌కాయిన్ ధర 125,689 డాలర్లకు చేరుకుంది. ఇది ఆగస్టు 14న సృష్టించిన మునుపటి గరిష్టం 124,514డాలర్లను అధిగమించింది. ఈ ఏడాది ఇప్పటివరకు బిట్‌కాయిన్ ధర 30శాతం కంటే ఎక్కువ పెరిగింది. బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్స్‌లో కొత్త పెట్టుబడులు ఈ ర్యాలీకి ఊతం ఇచ్చాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో బుధవారం నుంచి ప్రభుత్వ షట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతున్నారు. మార్కెట్ నిపుణులు దీనిని డీబేస్‌మెంట్ ట్రేడ్ అని పిలుస్తున్నారు. ఇక్కడ డాలర్ విలువ తగ్గుతుందనే భావనతో బిట్‌కాయిన్ వంటి ఆస్తులకు డిమాండ్ పెరుగుతోంది. స్టాక్స్, బంగారం, ఇతర సేకరణ వస్తువులు కూడా గరిష్ట స్థాయిలకు చేరుతున్నాయి. డాలర్ విలువ తగ్గుతుందన్న నేపథ్యంలో బిట్‌కాయిన్ లాభపడుతోందని క్రిప్టో ప్రైమ్ బ్రోకరేజ్ సంస్థ ఫాల్కన్‌ఎక్స్ మార్కెట్స్ కో హెడ్ జోషువా లిమ్ అన్నారు. అక్టోబర్ బిట్‌కాయిన్‌కు శుభవార్త తెచ్చే నెల అని చెప్పవచ్చు. ఎందుకంటే గత 10 సంవత్సరాల్లో 9 సార్లు ఈ నెలలోనే బిట్‌కాయిన్ ధర పెరిగింది. ఈ కారణంగా ఈ నెలను ఉప్టోబర్ అని పిలుస్తారు. ఇప్పుడు కూడా ఈ ట్రెండ్ కొనసాగుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ శుక్రవారం రికార్డు స్థాయిలకు చేరడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పెద్ద ఒప్పందాలు, బిట్‌కాయిన్‌పై పెరుగుతున్న నమ్మకం ఈ ర్యాలీకి ఊతమిచ్చాయి. అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో క్రిప్టో కరెన్సీలకు అనుకూలమైన చట్టాలు అమలులోకి వచ్చాయి. ఈ వాతావరణం బిట్‌కాయిన్ ధర పెరుగుదలకు దోహదపడింది. మైఖేల్ సేలర్ నేతృత్వంలోని స్ట్రాటజీ పబ్లిక్ కంపెనీలు బిట్‌కాయిన్‌ను పెద్ద ఎత్తున కొనుగోలు చేసేలా చేశాయి. ఈ వ్యూహం ఇతర చిన్న క్రిప్టోలైన ఈథర్ వంటి ఆస్తులకు కూడా విస్తరించింది.

## జూలియన్ ఆగ్రో బంపర్ ఆఫర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** లార్జ్ క్యాప్ కేటగిరిలోని కన్‌స్ట్రక్షన్ సెక్టార్ సంస్థ జూలియన్ ఆగ్రో ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ బంపర్ ఆఫర్ ఇచ్చింది. తమ షేర్ హోల్డర్లకు ఉచితంగా షేర్లు ఇస్తామని తెలిపింది. కంపెనీ బోర్డు డైరెక్టర్స్ 1:1 రేషియోలో బోనస్ షేర్లు ఇచ్చేందుకు అంగీకరించారు. 100 షేర్లు కొన్న వారికి మరో 100 షేర్లు ఉచితంగా లభిస్తాయి. ఇక ఈ బోనస్ షేర్ల రికార్డు డేట్ ఈనెల 6గా నిర్ణయించారు. ఈ కంపెనీ షేర్లు అక్టోబర్ 6న ఎక్స్‌బోనస్ ట్రేడ్ చేయనున్నాయి. జూలియన్ ఆగ్రో ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ కంపెనీ స్టాక్ రూ. 10 లోపు ధర ఉన్న ఒక పెన్నీ స్టాక్. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం ఇటీవలే కంపెనీ బోర్డు డైరెక్టర్స్ భేటీ అయ్యి 1:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయడానికి ఆమోదం తెలిపారు. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరును తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్న వారికి అదనంగా రూ. 5 ఫేస్ వ్యాల్యూ ఉండే 1 ఈక్విటీ షేరుని బోనస్ రూపంలో ఇస్తాని తెలిపింది. ఇక ఈ బోనస్ షేర్లు ఇచ్చేందుకు రికార్డు డేట్ ఈనెల 6గా బోర్డు డైరెక్టర్స్ నిర్ణయించారు. ఆ తేదీలోపు షేర్లు కొన్నవారికి ఉచిత షేర్లు పొందేందుకు అర్హత లభిస్తుంది. మరోవైపు కంపెనీకి బోర్డు డైరెక్టర్స్ మరోసారి ఈనెల 21వ తేదీ సమావేశం కానుంది. 2026 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నెలతో ముగిసే రెండవ త్రైమాసికానికి ఆడిట్ చేయని కంపెనీ ఆర్థిక ఫలితాలను ఆమోదించనున్నారు. రెండో మధ్యంతర డివిడెండ్ సైతం ఆమోదం తెలుపనున్నట్లు కంపెనీ వెల్లడించింది. గత వారంలో స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్లో జూలియన్ ఆగ్రో ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ స్టాక్ ధర 2.48 శాతం నష్టంతో రూ. 6.86 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ. 17.22, కనిష్ఠ ధర రూ. 6.55 వద్ద ఉన్నాయి. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 41 కోట్ల వద్ద ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14